www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 41 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి శ్రావణ పూర్ణిమ


19-25 ఆగస్ట్ 2024

వెల : ₹20/-



## ఆంజనేయస్వామి ఆదర్శంగా..

ఆరు దశాబ్దాల పరిషత్‌కు కంచిస్వామి ఆశీస్సులు




## వీహెచ్‌పీ @ 60

# హిందూ సమరశంఖం

ప్రత్యేక సంచిక

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


హిందూబంధువులందరికీ
రక్షాబంధన్
మరియు శ్రీ కృష్ణాష్టమి
శుభాకాంక్షలు
అర్వింద్ ధర్మపురి
పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్

విశ్వహిందూ పరిషత్‌ను స్థాపించి 60 ఏళ్లు నిండిన సందర్భంగా
వెలువరిస్తున్న జాగృతి ప్రత్యేక సంచికకు కంచిస్వామి ఆశీస్సులు

# ఆంజనేయస్వామి ఆదర్శంగా...



శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు జయేంద్ర సరస్వతివారిని తీసుకొని 1967,68,69లో ఆంధ్రదేశ పర్యటన చేశారు. ఆ సందర్భంగా అనేకచోట్ల విశ్వహిందూ పరిషత్ ఆవశ్యకతను గురించి స్వామివారు చెప్పారు. మొదటి నుంచి సమాజసేవ, హిందూధర్మ రక్షణ, హిందువుల సమైక్యత, ధర్మాచార్యులను కలపడం, అప్పుడప్పుడు చేయవలసిన జాగృతి వంటి కార్యక్రమాలన్నీ విశ్వహిందూ పరిషత్ దీక్షాదక్షతలతో చేస్తున్నది. ఆంజనేయస్వామిని ఆదర్శంగా తీసుకొని ధైర్యము, వినయము, వినమ్రతల మేళవింపుతో పరిషత్ ఆ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అయోధ్యలో ఆలయ నిర్మాణానికి ప్రజలలో చైతన్యం కలిగించడంలోను, ధర్మాచార్యులను ఒకే వేదికపైకి తీసుకురావడంలోను విశ్వహిందూ పరిషత్ ముఖ్య పాత్ర వహించింది. భవిష్యత్‌లోనూ అలాంటి కార్యక్రమాలు ఏవేమి అవసరమో గుర్తించి, అవన్నీ నిర్వహించేందుకు కూడా పరిషత్ పని చేస్తున్నది. ఈ ధర్మాన్ని రక్షించడం కోసం, మంచి సేవాసంఘాన్ని తయారుచేసే ప్రచార ఉద్యమాన్ని నిర్మించాలన్న మంచి సంకల్పంతో, స్పృహతో విశ్వహిందూపరిషత్ సాగుతున్నది.

ఎప్పుడో ఐదు, పది తరాల క్రితం విదేశాలకు వలసపోయి, అక్కడే స్థిరపడ్డ హిందువుల కోసం కూడా విశ్వహిందూపరిషత్ మంచి భక్తి కార్యక్రమం చేస్తున్నది. వసుధైక కుటుంబకం అనే సమున్నత ఆశయం కోసం శ్రద్ధాసక్తులతో వారు పనిచేస్తున్నారు. ఆ సంస్థ కార్యకర్తలందరూ కూడా భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతారని ఆశిస్తున్నాను.

ఈ సంవత్సరమే ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నది. విశ్వహిందూ పరిషత్ అరవై ఏళ్లు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా జాగృతి వారపత్రిక ప్రత్యేక సంచికను వెలువరించడం సంతోషదాయకం. విశ్వహిందూపరిషత్ ద్వారా ధర్మచార్యుల మధ్య సంపర్కం ఇంకా పెరగాలి. మనకు ఆలయాలు ఎంతో ముఖ్యం. ధర్మప్రబోధం కోసం ఆశ్రమాలు కూడా అంతే ముఖ్యం. ఆలయము, ఆశ్రమము ఇంకా మంచి స్థితికి వెళితే ప్రజలకు మరింత శుభం జరుగుతుంది. ఈ దిశగా విశ్వహిందూ పరిషత్ చేపట్టిన కార్యక్రమాలన్నీ నిర్విఘ్నంగా, నిరాటంకంగా జరగాలని భగవంతుణ్ణి ప్రార్థిద్దాం.

జాగృతి వారపత్రికకు శుభాభినందనలు!

శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతిస్వామి
కంచి కామకోటి పీఠాధిపతులు

మణిమంటపం,(ఊరిక్కయి, తమిళనాడు)
ఆగస్ట్ 9, శుక్రవారం, ఉదయం 7.30
(స్వామివారు మౌఖికంగా ఇచ్చిన సందేశానికి అక్షరరూపం)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

**జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్**
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | 9959991304 |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**విడి ప్రతి రూ.20**

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి


| | | |
|---|---|---|
| చిన్న దేశం పెద్ద సంక్షోభం (అంతర్జాతీయం) | - | 32 |
| దీక్షా కంకణం-రక్షాబంధనం (ప్రత్యేక వ్యాసం) | - | 43 |
| బాలజాగృతి | - | 44 |
| ఒలింపిక్స్ పతకాల వేటలో పరాజయం (క్రీడ) | - | 46 |
| 'ఆయ్'... టైమ్ పాస్ మూవీ అండీ! (సినిమా) | - | 50 |



**జ**న్మాష్టమి హిందువుల పరమోన్నత పర్వదినం. శ్రీకృష్ణభగవానుడు జన్మించిన రోజు. ఆయన గీతాచార్యుడు. 'యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత/ అభ్యుత్థానమ ధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్' (భారత వంశీయుడవైన ఓ అర్జునా! ధర్మం నశించి, అధర్మం పెచ్చుమీరినప్పుడల్లా నన్ను నేనే సృష్టించుకుంటూ ఉంటాను) అంటాడు పరమాత్మ. ఇది అమృతతుల్యమైన తాత్త్వికత. అజరామరమైన మార్గదర్శనం. సృష్ట్యాది నుంచి మానవాళి నడతను వ్యాఖ్యానించే, చింతనా ధోరణిని విశ్లేషించే, ఒక జాతికి తనదైన ధర్మాన్ని రక్షించుకోవలసిన బాధ్యతను బోధించే మహోన్నత గ్రంథం భగవద్గీత అయితే, ఆ గ్రంథ సార్వకాలికతకు ఈ శ్లోకం ఒక మచ్చుతునక. భగవంతుడు అనే దృష్టి, ఆయన చుట్టూ అల్లుకుని ఉండే ఆధ్యాత్మిక చింతన ఎందుకో, అవి సమాజాన్ని రక్షించే శక్తిని ఎలా సంతరించుకున్నాయో కూడా ఇందులో గమనించగలం. అలాంటి జన్మాష్టమికి ఆవిర్భవించింది విశ్వహిందూ పరిషత్. సరిగ్గా భగవానుడు చెప్పిన ధర్మగ్లాని సంభవించిన సమయంలోనే కూడా. పరధర్మం ఎంత భయావహమో ఆ గీత పుట్టిన గడ్డ సైతం విస్మృతికి లోనైన దుర్దశలో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) జన్మించింది. గొప్ప కర్తవ్యాన్ని పూర్తి చేసింది. అందుకే నిశ్చయంగా అదొక చారిత్రక సందర్భం.

వీహెచ్‌పీ ఆవిర్భావం జన్మాష్టమికి జరగడం సమున్నత స్ఫూర్తి కోసం, లోతైన ధార్మిక స్పృహ కోసమే. మహోన్నత సంస్కృతి, ధర్మాల వారసత్వం కలిగిన ఈ జాతి చరిత్ర గమనంలో ఒక మహా మాయ కింద కప్పబడిన చీకటి బిందువు దగ్గర పరిషత్ ఆవిర్భవించింది. హిందూ దేశ సర్వ వ్యవస్థలను శతాబ్దాల పాటు ధ్వంసించి విదేశీ పాలన అంతమైనా, వాటిని పునఃప్రతిష్ఠించే అవకాశం స్వతంత్ర భారతదేశంలో అధిక సంఖ్యాకులకు దక్కలేదు. చరిత్ర గతిలో కూలిన వేలాది ఆలయాల జీర్ణోద్ధరణ మాట లేదు. అందుకు ప్రభుత్వానికి తీరిక లేకపోతే పోయె! ప్రజలనూ ఆ పనికి దూరంగా ఉంచే పని జరిగింది. సోమనాథ్ ఆలయ జీర్ణోద్ధరణ తరువాత ప్రతిష్ఠకు వెళ్లడానికి రాష్ట్రపతికే అడ్డంకులు ఎదురైతే సామాన్య హిందువు పరిస్థితి ఏమిటి? హిందువులకు పవిత్రం గోవు, శాస్త్రం ప్రకారం ప్రత్యేక సృష్టి గోవు. అలాంటి గోవుకు రక్షణే లేదు. కాలపరీక్షకు నిలిచిన హిందువుల విశ్వాసాలకు అవమానాలు ఎక్కువయ్యాయి. అయినా హిందూ దేవాలయాల ఆస్తులు మాత్రం ప్రభుత్వాలకు పనికి వచ్చాయి.

హిందువులను ద్వితీయశ్రేణి పౌరులుగా మార్చే ప్రక్రియ నానాటికీ

**శాలివాహన 1946 శ్రీ క్రోధి శ్రావణ పూర్ణిమ**

## లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

**వీహెచ్‌పీ @ 60**

**హిందూ సమరశంఖం**

ప్రత్యేక సంచిక

6లో

# జాగృతి

## సంపాదకీయం

బలపడింది. దానికి సెక్యులరిజం అని ముద్దు పేరు. సెక్యులరిజం అంటే మైనారిటీలకు కంచాలలోను, మెజారిటీలకు ఆకులలోను వడ్డించే విధానంగా మారిపోయింది. భారత రామాయణాలకు అవమానాలు. వేద పఠనం మీద ఆంక్షలు. మత మార్పిడులకు మిషనరీలూ, ముస్లింలూ మధ్య తీవ్ర పోటీ. ఇలాంటి సమయంలో చైతన్యం కలిగిన కొందరు హిందువులు మనకూ హక్కులు ఉన్నాయని దేశానికి చాటాలని అనుకున్నారు. ధర్మానికి జరుగుతున్న అవమానాల పట్ల ప్రేక్షకపాత్ర వహించలేమన్నారు. వారి ఆకాంక్ష మేరకు పరమ పూజనీయ మాధవ సదాశివ గోల్వాల్కర్ వీహెచ్‌పీ

# వీహెచ్‌పీ జన్మాష్టమి

స్థాపనకు నడుం కట్టారు. ఇలాంటి ఒక వేదిక లేదా సంస్థ అవసరం ఎంతటిదో ఆ ఆధునిక భారత సర్వోన్నత ద్రష్ట గురూజీ గురి తప్పని రీతిలో గుర్తించారు. చరిత్రలో రుజువైన సత్యమది. స్వామి చిన్మయానంద సరస్వతి, శివశంకర్ ఆప్టే (దాదాసాహెబ్ ఆప్టే), కేఎం మున్షీ, కేశవరామ్ కాశీరామ్ శాస్త్రి, స్వాతంత్ర్య సమరయోధుడు తారాసింగ్, నామ్‌ధారి సిక్కు నేత సద్గురు జగ్జిత్‌సింగ్, దక్షిణాది ప్రముఖుడు చేట్పట్టు పట్టాభిరామన్ రామస్వామి అయ్యర్ వంటి వారితో ఈ సంస్థ ఆరంభమైంది. ఆగస్ట్ 29, 1964న బొంబాయిలోని సాందీపని సాధనాలయ (చిన్మయానంద ఆశ్రమం)లో శ్రీకారం చుట్టుకుంది. వీహెచ్‌పీ ఆశయం ఏమిటో నాడే గురూజీ వెల్లడించారు. భారతదేశంలో పుట్టిన అన్ని విశ్వాసాల అనుయాయులు ఏకం కావలసిన అవసరం ఉందన్నారు. 1966లో అంతర్జాతీయ శాఖ ఏర్పడింది.

మత మార్పిడుల మీద వీహెచ్‌పీ యుద్ధం చేస్తుంది. బలవంతపు మార్పిడులు లేదా కుట్రతో జరిగే మార్పిడులు ఏవైనా కొన్ని దేశాల ఉనికిని ప్రపంచ పటం నుంచి తుడిచేశాయి. ఆ క్రమంలో ఘోర హింస ఉంది. మూలవాసుల నిర్మూలన ఉంది. సాంస్కృతిక సామ్రాజ్యవాదం ఉంది. ఏకశిలా వ్యవస్థ నిర్మాణ ఆశయం ఉంది. జాతులను బానిసలుగా మార్చే పశుత్వం ఉంది. స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల బుజ్జగింపు ధోరణి పాకిస్తాన్‌కు జన్మనిచ్చింది. ఈశాన్య భారతంలో వేర్పాటువాద నినాదం వెనుక చర్చ్ ప్రోద్బలం నిజం. ఈ పరిణామాలతో జరిగిన, జరుగుతున్న రక్తపాతం దాచేస్తే దాగని సత్యం. మైనారిటీలు మెజారిటీలనే కాదు, సాటి మైనారిటీలను కూడా మతం మారుస్తున్నారు. పంజాబ్‌లో దిగువ స్థాయి సిక్కులను క్రైస్తవంలోకి మతాంతరీకరణ చేసే ప్రక్రియ యథేచ్ఛగా సాగిపోతోంది. బెంగాల్, పంజాబ్, ఈశాన్య భారతాలలో మత మార్పిడులు, వేర్పాటువాదం వ్యూహాత్మకమే. విద్య పేరుతో, వైద్యం పేరుతో సాగే మతాంతరీకరణలు, విష ప్రచారం తారస్థాయికి చేరాయి. ఇవి కొనసాగకుండా, పునరావృతం కాకుండా ప్రతిఘటించడమే వీహెచ్‌పీ ఆశయం. హిందువులు పవిత్రంగా భావించే ప్రతి వ్యవస్థపైనా ముస్లింలు, క్రైస్తవులు దాడి చేస్తూనే ఉన్నారు. గోవధను ముస్లింలు నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీనిని ఆపాలంటుంది వీహెచ్‌పీ. ఈ కోరిక రాజ్యాంగబద్ధం కూడా. నిజానికి వీహెచ్‌పీ చేసిన చేస్తున్న ప్రతి ఉద్యమం రాజ్యాంగ బద్ధమే. నమ్మేది న్యాయపోరాటాలనే.

ధర్మరక్షణలో జాతీయవాదం పాత్రనీ, ప్రాధాన్యాన్నీ గమనిస్తూ వెళుతున్న సంస్థ వీహెచ్‌పీ. సంస్థ విజయ రహస్యం అదే. నిజమైన భారతీయతకు అది కొత్త ఆరంభంగా నిలిచింది. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమం నిజమైన పునరుజ్జీవనోద్యమం. దానితో హిందువు లలో కొత్త చైతన్యం వచ్చిందన్న మాట సర్వత్రా వినిపిస్తున్నది. ఆ ఉద్యమం వెనుక వీహెచ్‌పీ, సంఘ పరివార్ ఉన్నాయి. రామ మందిర నిర్మాణం అంటే భారతదేశ పునర్నిర్మాణం అన్న వ్యాఖ్య వచ్చిందంటే నిజంగా వీహెచ్‌పీ, సంఘపరివార్ సంస్థల నూరేళ్ల అకుంఠిత దీక్ష, అది సృష్టించిన వాతావరణం కారణం. వీహెచ్‌పీకి అరవై ఏళ్లు నిండాయి. ఇదొక గొప్ప సందర్భం. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతిస్వామివారు ఆశీర్వదించినట్టు హిందూ ధర్మరక్షణలో పరిషత్ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుందాం. మనవంతు కర్తవ్యమూ నిర్వర్తిద్దాం. ధర్మరక్షణలో ఇంతవరకూ ప్రాణాలు అర్పించిన వారికి శ్రద్ధాంజలి ఘటిద్దాం.






40లో

కథ

**దాసాని పూలమడుగు**

– రోహిణి వంజరి




కార్టూనం

పొరుగున ఉన్న బాంగ్లాదేశ్ పరిణామాలు సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మతాలవారికీ సిద్ధాంతాల వారికీ 'హిందూ ధర్మం, హిందువులే' లక్ష్యమని మళ్లీ రుజువైంది. ఈ నేపథ్యంలో హిందూ ప్రయోజనాల రక్షణే ధ్యేయంగా పని చేస్తున్న విశ్వహిందూ పరిషత్ భుజ స్కంధాలపై భారం మరింత పెరిగింది. కేవలం ఇస్లాం, క్రైస్తవమే కాదు, కమ్యూనిజం కూడా హిందువులకు వ్యతిరేకంగా దశాబ్దాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నది. వీరందరి లక్ష్యం ఒక్కటే – హిందూ అస్తిత్వాన్ని

# హిందూ సమరశం

**19**60ల్లో ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి భారత పర్యటనకు వచ్చిన భారత సంతతి ఎంపీ డా॥ శంభునాథ్ కపిల్‌దేవ్ నాటి ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్ గురూజీ (గోల్వాల్కర్)ని కలిసి తమ దేశంలో మట్టిలో కలిసిపోతున్న హిందూధర్మం, జీవనశైలి, విలువల గురించి, వాటిని కాపాడవలసిన ఆవశ్యకతను గురించి ఆందోళన వ్యక్తం చేసినప్పుడే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను ఐక్యం చేసేందుకు, హిందూ ధర్మాన్ని, విలువలను కాపాడేందుకు ఈ అంతర్జాతీయ సంస్థ స్థాపనకు బీజాలు పడ్డాయి. ఆగస్టు 29,1964 కృష్ణాష్టమి రోజున ముంబైలో పలువురు ధర్మాచార్యులు, సంఘ పెద్దల ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషద్ ఆవిర్భవించింది. 'హిందవ సోదర సర్వే, న హిందూ పతితో భవేత్' (హిందువులందరూ సోదరులే, ఏ హిందువూ పతితుడు కాదు) అన్న నినాదాలతో ఆరుదశాబ్దాలుగా దేశ, విదేశాలలో ఉన్న హిందువులలో తమ ధర్మం పట్ల అవగాహనను, హిందూ అస్తిత్వంపట్ల చైతన్యం కలిగించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తున్నది. అంతేకాదు విశ్వ హిందూ సమాజం గర్వపడేలా పరిషత్ చేస్తున్న కృషి నిరుపమానమైనది. అమెరికా సహా ప్రపంచంలోని 29 దేశాలలో విశ్వహిందూ పరిషత్ తన ఉనికిని కలిగి ఉండడమే కాదు, క్రియాశీలకంగా పని చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులను ఏకం చేసేందుకు ప్రపంచ సదస్సులను నిర్వహిస్తోంది. సనాతన ధర్మంపట్ల అవగాహన, హిందువుల ప్రయోజనాలు, సంస్కృతి, వారసత్వాల పరిరక్షణ కోసమే కాదు, దేశ సంస్కృతి, సమగ్రత, ఏకీభావాన్ని కాపాడేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్న విశ్వహిందూ పరిషత్ ఈ ఏడాది 60వ




నేలరాయడం. అందుకు, కుల విభజన, లవ్‌జిహాద్‌, మతాంతరీకరణ సహా పలు ఆయుధాలను హిందూ సమాజానికి వ్యతిరేకంగా ప్రయోగించి, ఆ సమాజాన్ని విచ్ఛిన్నం చేసే యత్నం చేస్తున్నారు. నిన్నటి వరకూ కశ్మీర్‌లో హిందువులపై అత్యాచారాలు నిజం కాదన్నారు. నేడు బాంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు సంబంధించి సోషల్‌ మీడియాలో వెల్లువెత్తుతున్న వీడియోలు, ఫోటోలు కల్పనలే అంటున్నారు. ఇలా వాదించడం కేవలం నిర్లజ్జతే కాదు, కుట్రలో భాగం. హిందువులపై ఎటువంటి దాడి జరిగినా, దానిపై ముసుగువేసి ఏమీ జరుగలేద నేందుకే వారు ప్రయత్నం చేయడానికి వెనుక ఉన్న కారణాలు ఇస్లాం, క్రైస్తవం పట్ల సానుభూతి, వామపక్ష భావజాలం.

# ...ఖం వీహెచ్‌పీ

సంవత్సరంలోకి అడుగిడుతోంది.

**అస్పృశ్యతకు వ్యతిరేకంగా..**

హిందూ ధర్మంలోని కుల వ్యవస్థ శాశ్వతమైనది కాదు. గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్టుగా ప్రాచీన సమాజంలో కులమనేది, గుణ, కర్మ విభాజితంగానే ఉండేది. కానీ, మధ్యకాలంలో జరిగిన దాడుల నేపథ్యంలో సమాజంలో ఏర్పడిన సామాజిక సంక్షోభంతో ఇది జన్మతః వచ్చేదనే భావన ఏర్పడి, అదే కొనసాగుతోంది. దాని నుంచి పుట్టినదే అస్పృశ్యత అనే దురాచారం. ఈ విషయాన్ని గుర్తించింది కనుకనే, 1970లో జరిగిన పరిషత్‌ సమావేశంలో అస్పృశ్యత నిర్మూలనకు ఎస్‌ఎస్‌ ఆప్టే (దాదాసాహెబ్‌ ఆప్టే) పిలుపిచ్చారు. ఇది సామాజిక దురాచారమని, దానిని నిర్మూలించాలని కోరారు. మన దేశంలోని ధర్మాచార్యులు, సన్యాసులు వివక్షతో కూడిన కుల వ్యవస్థను నిరాకరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దీనిని తుచ తప్పకుండా వీహెచ్‌పీ ఆచరిస్తున్నది. తాము అన్న మాటలు గాలిమూటలు కాదని నిరూపించేందుకు, దళితుడైన రామేశ్వర్‌ చౌపల్‌ చేతనే అయోధ్యలో రామమందిర శిలాన్యాస సందర్భంలో పునాది రాయి వేయించారు.

వీహెచ్‌పీ చొరవతోనే ఆలయాలలో అన్ని కులాల వారినీ పూజాదికాలు నిర్వహించేందుకు పూజారులుగా, ట్రస్టీలుగా నియమించడంలో కీలక పాత్ర పోషించారు. దేశవ్యాప్తంగా, ఇందుకోసం 5000 మంది దళితులకు పూజాదికాల నిర్వహణ వంటి విధులలో శిక్షణనిచ్చి, ఆలయాలలో నియమించడంలో విశ్వ హిందూ పరిషత్‌ క్రియాశీలకంగా పనిచేసింది. వీరిలో 2500మంది తమిళ నాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో పూజారులుగా నియమితులయ్యారు. కృత్రిమంగా హిందూ సమాజంలో సృష్టించిన ఈ వివక్షను రూపుమాపేందుకు పరిషత్‌ తాను చేస్తున్న కృషిని మాటలతో కాదు చేతలతో చూపుతోంది.

**ఈశాన్య రాష్ట్రాలలో...**

నేడు ఈశాన్య రాష్ట్రాలలో హిందుత్వం మనకు కనిపిస్తోందంటే, దానిని కాపాడడం కోసం ఆర్‌ఎస్‌ఎస్‌, వీహెచ్‌పీ కార్యకర్తలు చేసిన త్యాగాలే కారణం అన్నది నిర్వివాదం. బ్రిటిషువారు తమ విభజించి పాలించు విధానంలో భాగంగా, కొండ ప్రాంతాలలో ఉంటున్న వారిని గిరిజనులుగా, హిందూ సమాజం చేత నిర్లక్ష్యానికి గురైనవారిగా చిత్రీకరిస్తూ వారినీ మతాంతరీకరించేందుకు ఫాదరీలను పంపి, కొంతమేరకు విజయవంతం అయ్యారు కూడా. కానీ, వారిలో నిద్రాణంగా ఉన్న హిందూ భావనలను తిరిగి జాగృతం చేసి, హిందూ జీవన విధానాన్ని అవలంబించేందుకు సంఘ్‌, పరిషత్‌ చేసిన కృషి చారిత్రకమైనదంటే అతిశయోక్తి కాదు. నేడు మణిపూర్‌లో మండుతున్న మంటలను చల్లార్చడంలో, బాధితులకు అండగా నిలువడంలో వీహెచ్‌పీ, అనుబంధ సంస్థలు ముందున్నాయి.

**హిందూ చైతన్యం కోసం...**

హిందువులను జాగృతం చేసేందుకు గంగా యాత్ర, ఏకాత్మతా యాత్రలను నిర్వహించగా, తమిళనాడులో మీనాక్షీపురంలో విచక్షణారహితంగా జరిగిన మతాంతరీకరణలను అడ్డుకునేందుకు ఉద్యమాన్ని పరిషత్‌ చేపట్టింది. శ్రీ రామ జన్మభూమి, శ్రీ అమర్‌నాథ్‌ యాత్ర, శ్రీ రామసేతు, హిందూ మఠ్‌ –మందిర్‌, ఇస్లామిక్‌ తీవ్రవాదం, ముస్లిం చొరబాట్లు సహా భిన్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించడం ద్వారా విహెచ్‌పి హిందూ సమాజంలో దాని మూల విలువలను, పవిత్ర సంప్రదాయాలను సంరక్షించడంలో తిరుగులేని శక్తిగా రుజువు చేసుకుంటోంది.

**నేటి అవసరం వీహెచ్‌పీ**

గోహత్యలు, మతాంతరీకరణలు, లవ్‌జిహాద్‌, భూమి జిహాద్‌, హలాల్‌ ఆహార పదార్థాలు, ప్రభుత్వ గుప్పిట్లో ఆలయాలు, ఆలయాల పరిరక్షణ – ఒక్కటేమిటి పలు సమస్యలు నేడు భారత్‌ను పట్టి పీడిస్తున్నాయి. ఇటీవలి కాలంలో తమిళనాడులోని తిరుచందురై గ్రామాన్ని వక్ఫ్‌ ఆస్తిగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. నిజానికి ఆ గ్రామంలో ఉన్న సుబ్రహ్మణ్యుని ఆలయం ఇస్లాం మతం పుట్టకముందే




నిర్మించింది. కానీ, ఈ విషయాన్ని మీడియాలో సంచలనాత్మకంగా చూపేవారు కానీ, సమాజంలో చర్చించి, ఉద్యమించేవారు కానీ లేరు. ఇటువంటి నేపథ్యంలో వీహెచ్‌పీ వంటి సంస్థలు లేకుంటే, మధ్యప్రదేశ్‌లోని హైకోర్టు న్యాయమూర్తి ఆగ్రహించి అన్నట్టుగా ఒక్కొక్కటిగా కాక మొత్తం దేశాన్నే ఇస్లామిస్టులు వక్ఫ్ ఆస్తిగా ప్రకటించుకునే అవకాశం ఉంది.

మతాంతరీకరణల విషయంలో అయితే, అనేక రాష్ట్రాలకు సంబంధించిన హైకోర్టులు కూడా ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ఝార్ఖండ్ వంటి రాష్ట్రంలో పొరుగు దేశాల నుంచి అక్రమంగా చొరబడిన ఇస్లామిస్టులు, అక్కడి అమాయక గిరిజన బాలికలను వివాహం చేసుకొని, ఏకకాలంలోనే లవ్ జిహాద్, భూమి జిహాద్‌కు పాల్పడుతున్న వైనాన్ని చూసి ఝార్ఖండ్ హైకోర్టు కూడా విస్తుపోయింది. అలాగే ఉత్తరప్రదేశ్ హైకోర్టు కూడా క్రైస్తవ మిషనరీలు నిరుపేద గ్రామీణులను రకరకాల ఆశలు పెట్టి మతాంతరీకరించడాన్ని ఖండించి, ఆ పని చేస్తున్న వారి ని దోషులుగా శిక్షించిన వైనాన్ని మనం చూశాం. ఇటువంటి చోట్ల పరిషద్ మరింత కార్యోన్ముఖం అవుతోంది.

నిన్న కాక మొన్న ఉత్తర్ ప్రదేశ్‌లో కన్వర్ యాత్ర సందర్భంగా హోటళ్లు, బడులు నడిపేవారు తమ పేర్లను బహిరంగంగా ప్రదర్శించాలంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశించినప్పుడు, దేశంలో అత్యంత హంగామా జరిగింది, అత్యున్నత న్యాయస్థానం కూడా దానిని వ్యతిరేకించింది. ఇటువంటి సందర్భాలలో, వీహెచ్‌పీ ఎక్కడ ఉందని వెతుక్కునే పరిస్థితులు వచ్చాయి. ఈ క్రమంలోనే ముందుకు వచ్చి, హిందువులకు తమ విశ్వాసాన్ని కాపాడుకునే హక్కు ఉందంటూ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి డా॥ సురేంద్ర జైన్ స్పష్టం చేయడం గమనార్హం.

దక్షిణాదిలో కూడా క్రైస్తవ మతాంతరీకరణ, ఇస్లామీకరణ చాపకింద నీరు లాగా వేగంగా విస్తరిస్తోంది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో క్రైస్తవ మిషనరీలు ఇప్పటికే పెద్ద సంఖ్యలో జనాభాను క్రైస్తవంలోకి మతాంతరీకరించారు. ఈ ఫాదరీలకు రాజకీయ అండదండలు ఉండడం ఒక విషాదం. వారిని తిరిగి ఘర్ వాపసీ చేయించేందుకు పరిషత్ మరింత క్రియాశీలకంగా పని చేస్తోంది.

## మతాంతరీకరణలకు వ్యతిరేకంగా బిల్లు

ఇస్లామిస్టులు తమ జనాభాను పెంచుకునేందుకే ఈ పని చేస్తున్నారన్నది నిర్వివాదం. పైగా, వారి మతంలో ఈ భూమి అంతా అల్లాదే, కనుక వేగంగా అందరినీ ముస్లింలను చేయాలన్న తపనలో వారుంటారు. ఈ క్రమంలో అందరినీ అమాయకంగా నమ్మి, చేతులు సాచి ఆహ్వానించే సంప్రదాయం ఉన్న హిందువులను బుట్టలో పడేయడం తేలిక. అందులోనూ, ఇంకా అభివృద్ధి అందని మారు మూల గ్రామాలు, ఆ ప్రాంతాలలో అమాయక ప్రజానీకపు ఆర్థిక దుస్థితిని ఆసరాగా చేసుకొని వారి మతం మార్చేసి, హిందూ జనాభాను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే హిందువుల జనాభా 7.81 శాతం క్షీణించగా, ఇస్లామిస్టుల శాతం దాదాపు రెండింతలు కావడం ఆందోళన కలిగించే విషయం. ప్రభుత్వాలు ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకుని దేశవ్యాప్తంగా మతాంతరీకరణ వ్యతిరేక బిల్లును తేవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయంలో వీహెచ్‌పీ వైఖరి అత్యంత స్పష్టంగా ఉన్నది.

ఉత్తర ప్రదేశ్‌లో మతాంతరీకరణలకు వ్యతిరేకంగా జారీ చేసిన బిల్లును వీహెచ్‌పీ సమర్థించింది. మాయ మాటలు చెప్పి, లవ్ జిహాద్ అనే ఆయుధంతో బలవంతపు మతాంతరీకరణలను చేయడాన్ని ఈ బిల్లు నిరోధిస్తోంది. నిజానికి, కేరళ హైకోర్టు పెట్టిన పేరైన 'లవ్ జిహాద్' అన్నది చాలా విస్తృతమైన అంశం. హిందువుల ఆడపిల్లలతో తాము హిందువులమని ఇస్లామిస్టు యువకులు పరిచయం చేసుకొని, వారిని వివాహం చేసుకున్న తర్వాత వారిని మతం మారమంటూ బలవంతం చేయడం లేదా హత్య చేయడం అత్యంత దారుణ చర్యలు. ఈ వైఖరిని కేవలం కోర్టులు, పోలీసులు మాత్రమే నిలువరించ లేరు. సమాజానికి కీలక యూనిట్లు అయిన కుటుంబాలు తమ హిందూ అస్తిత్వం పట్ల చైతన్యంతో ఉండి, తమ పిల్లలకు చిన్నతనం నుంచే ఆ విలువలను అలవరించినప్పుడు మాత్రమే ఈ సమస్యను నివారించడం సాధ్యమౌతుంది. మనం నిత్యం వార్తా పత్రికలలో సూట్‌కేసులో దొరికిన శవం, ఫ్రిజ్‌లో దాచిన యువతి అవయవాలు వంటి వార్తలను చూడవలసిన అవసరం ఉండదు. ఈ క్రమంలో హైందవ ధర్మాన్ని కాపాడేందుకు సమాజాన్ని ఏకీకృతం చేసేందుకు పరిషత్ వంటి సంస్థలు చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా దీనిని నిలువరించవచ్చు. హిందువులలో చైతన్యం వస్తున్న విషయాన్ని కాదనలేం. వారు తమ హైందవ గుర్తింపును స్థిరపరచుకుంటున్నారంటే, పరిషత్ పలు సంస్థలు, కార్యక్రమాల ద్వారా వారిలో తెచ్చిన అవగాహన, సాహసమే కారణమని చెప్పాలి.

## ఆలయాల వద్ద ముస్లిం దుకాణాలు

హిందూ ఆలయాల వద్ద ముస్లింలు పూలు, పూజా సామాగ్రి అమ్ముతుంటే, అనేకమందిమి వాటిని మరో ఆలోచన లేకుండా ఒక పావలా, అర్థ రూపాయ తక్కువకు ఇస్తున్నారని కొని భగవంతుడికి సమర్పిస్తాము. పూజకు అర్పించే పదార్థాలు పవిత్రమైనవి. వాటి పవిత్రతను హిందూ ఆలయాల పట్ల విశ్వాసం కలిగిన వారు మాత్రమే కాపాడగలరని వీహెచ్‌పీ సంయుక్త ప్రధాన కార్యదర్శి డా॥ జైన్ అభిప్రాయపడ్డారు. పైగా, మసీదు బయట నమాజుకు సంబంధించిన వస్తువులను ముస్లిమేతరులను అమ్మనిస్తారా? అంటూ ప్రశ్నించి, అది సాధ్యం కాదని తనే సమాధానం చెప్పారు. కాబాలో ఉపయోగించే వస్తువులను ముస్లిమేతరుడు అమ్మగలడా అంటే, వారిని కాబాలోకే ప్రవేశించనివ్వరు కదా? అంటూ ప్రశ్నించిన జైన్, దేశ వ్యాప్తంగా ఉన్న ఈ వైఖరికి సంబంధించి, ఇంకా పూర్తి గణాంకాలు స్వీకరించ లేదని వివరించారు. కేవలం పరిషత్ మాత్రమే కాదు,



సంత్ చింతన్ బైఠక్

ఈ విషయంలో హిందువులు కూడా జాగృతం కావలసిన అవసరం ఉన్నది.

**ప్రభుత్వం నియంత్రణ నుంచి ఆలయాలకు విముక్తి**

దేశంపైకి వచ్చిన ఇస్లామిస్టులు హిందువుల ఆలయాలపై దాడి చేసి, వాటి సంపదను దోచుకోగా, హిందూ ఆలయాలను బ్రిటిషువారి కాలంలో ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ పరిస్థితి మారి ఉండవలసింది. కానీ, దురదృష్టవశాత్తు ఆ వైఖరి మారలేదు, దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో పాడి ఆవుల్లా సంపదను ఆర్జించే హిందూ ఆలయాలు ఇంకా ప్రభుత్వ గుప్పిట్లోనే ఉన్నాయి. అంతేనా, ఇక్కడ వచ్చే సంపదను ముస్లింల హజ్ యాత్రలు, క్రైస్తవ మిషనరీలకు ప్రభుత్వాలు ఖర్చుపెట్టడం పట్ల డా॥జైన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు 2019లో ఆలయాల నిర్వహణ సమాజ బాధ్యత కానీ ప్రభుత్వ విధి కాదన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు మాటలు విని కూడా, తమ గుప్పిట నుంచి వాటిని విడుదల చేయడం లేదని, అందుకే, తాము హిందూ ఆలయాలను ప్రభుత్వ నియంత్రణ నుంచి తప్పించాలనే ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నామని ఆయన చెప్పారు. కేవలం పెద్ద ఆలయాలే కాదు, చిన్న ఆలయాల జీర్ణోద్ధరణ విషయంలో కూడా విశ్వహిందూ పరిషత్ చురుకైన పాత్ర పోషిస్తోంది. దేశవ్యాప్తంగా, ఈ ఆలయాలను నిర్వహించేందుకు పురోహితులకు శిక్షణనిస్తోంది. మన ప్రాచీన ఆలయాలు సమాజానికి కేంద్రంగా ఉంటూ విద్యాలయాలుగా, కళలకు కేంద్రాలు సహా పలు పాత్రలను పోషించాయి.

**గోవధ వ్యతిరేక బిల్లుకు డిమాండ్**

హిందువులకు గోవు అత్యంత పవిత్రమైంది. ఇటీవలి కాలంలో గోవధ పెచ్చరిల్లి, ఆందోళనకర స్థాయికి వెడుతున్నది. విశ్వహిందూ పరిషత్ ఏర్పడినప్పటి నుంచీ గోవధ నిషేధం అన్నది కీలక డిమాండ్‌గా ఉంటూ వస్తోంది. వీహెచ్‌పీ యువ విభాగం బజరంగదళ్ గోవధను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నది. అందుకే, పలు సందర్భాలలో వామపక్ష మీడియా వారిని సంఘ వ్యతిరేక శక్తులుగా, రౌడీలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తోంది. ఇందుకు పాల్పడేది అధికంగా ముస్లింలే కావడంతో ఇది ఒక సున్నితమైన అంశంగా మారింది. ఎప్పుడు గోసంరక్షకులు ముస్లింలను అడ్డుకున్నా మీడియా కూడా దీనిని వివాదాస్పదం చేస్తుంటుంది. అయినప్పటికీ, అటు వీహెచ్‌పీ కానీ ఇటు బజరంగ్ దళ్ కానీ వెనక్కి తగ్గడంలేదు. హైదరాబాదు సహా పలు గోవధ కేంద్రాలకు వ్యతిరేకంగా వీహెచ్‌పీ, దళ్ గతంలో ఉద్యమించాయి. ఇటీవల జరిగిన జగన్నాథ రథయాత్ర సందర్భంగా పూరీలో



ప్రపంచం నలుమూలలకే కాదు, భారత దేశం లోని మారుమూల ప్రాంతాల నుంచి నగరాలు, పట్టణాలలో క్షేత్రస్థాయి వరకూ విశ్వహిందూ పరిషత్ విస్తరించి, హిందువులను ఐక్యం చేసే పనిలో నిమగ్నమై ఉంది. ఈ పనిని అడ్డుకునేందుకు దానిపై మత సంస్థ అని, హిందూ అతివాద సంస్థ అంటూ వామపక్ష మేధావులు, మీడియా ముద్రలు వేశారు. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన కార్య కలాపాలను పరిషద్ కొనసాగిస్తోంది.

వీహెచ్‌పీ ఈ సమస్యలపైనే 'సంత్ చింతన్ బైఠక్' ఏర్పాటు చేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన సంత్ సన్యాసులు గోవధకు, మతాంతరీకరణకు వ్యతిరేకంగా ప్రభుత్వం బిల్లు తీసుకురావాలంటూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఎందుకంటే, ఒడిషా రాష్ట్రంలో క్రైస్తవ మతాంతరీకరణలకు వ్యతిరేకంగా వీహెచ్‌పీ ఎంతోకాలంగా పోరాటం చేస్తున్నది. ఈ క్రమంలోనే ఒడిషా సమాజంపై అటు క్రైస్తవ, ఇటు ఇస్లామిక్ ప్రభావాలను తగ్గించాలని అది కోరుకుంటున్నది.

**ఓటు బ్యాంకు రాజకీయాలతో చేటు**

రాజకీయ పార్టీలు కూడా అధికారం కోసం ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం అన్నది సమాజానికి చేటు తెస్తున్నది. హిందువుల తర్వాత అతిపెద్ద సమూహంగా ఉన్న ముస్లింలకు మైనార్టీల బిరుదు తగిలించి, వారు ఏం చేసినా మెతగ్గా వ్యవహరిస్తుండడం వల్ల వారు నిర్భయంగా మరింత మతోన్మాదులుగా మారి తమ ఆధిపత్యాన్ని చెలాయించుకుంటున్నారు. ముఖ్యంగా, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలే ఇందుకు ఉదాహరణ. బాంగ్లాదేశ్ నుంచి ఈ రాష్ట్రానికి అక్రమంగా వచ్చి స్థిరపడిన ముస్లింలు అక్కడి రాష్ట్ర ప్రభుత్వ అండతో ఏం చేస్తున్నారో మనందరం ఇటీవలే సందేశ్‌ఖలీలో చూసి ఉన్నాం. అయినప్పటికీ, అక్కడి ప్రభుత్వం నిస్సిగ్గుగా ముస్లింలనే సమర్థించడాన్ని వీహెచ్‌పీ తీవ్రంగా ఖండించింది. ప్రస్తుతం బాంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ఇస్లామిస్టుల అక్రమ చొరబాట్లు పెరిగే అవకాశమున్నందున సరిహద్దులను కాపాడాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విహెచ్‌పి విజ్ఞప్తి చేసింది. దానితో పాటుగా, అక్కడ హిందువులపై జరుగుతున్న మారణహోమాన్ని నిలిపివేసేందుకు చర్యలు తీసుకోమని కూడా పరిషత్ అధ్యక్షులు అలోక్ కోరారు.

ప్రపంచం నలుమూలలకే కాదు, భారతదేశం లోని మారుమూల ప్రాంతాల నుంచి నగరాలు, పట్టణాలలో క్షేత్రస్థాయి వరకూ విశ్వహిందూ పరిషత్ విస్తరించి, హిందువులను ఐక్యం చేసే పనిలో నిమగ్నమై ఉంది. ఈ పనిని అడ్డుకునేందుకు దానిపై మత సంస్థ అని, హిందూ అతివాద సంస్థ అంటూ వామపక్ష మేధావులు, మీడియా ముద్రలు వేశారు. అయినప్పటికీ, వెనక్కి తగ్గకుండా తన కార్య కలాపాలను పరిషత్ కొనసాగిస్తోంది. దాదాపు 80శాతం హిందూ జనాభా కలిగిన భారత దేశంలో, మెజారిటీ మాత్రమే సెక్యులరిజాన్ని పాటించి, తన ధర్మానికి దూరంగా ఉండాలన్న నియమం మెకాలే విద్యా విధానం నుంచి పుట్టిందేనన్నది నిస్సందేహం. ఈ భావన చదువుకున్న, మేధావులైన హిందువులలోనే అధికంగా ఉందన్నది నిర్వివాదం. అయితే, వీరిని ఆ భావన నుంచి బయటపడేసి, తమ ధర్మం పట్ల గర్వపడేలా చేయడానికే పరిషత్ కంకణం కట్టుకుంది.

**– డి. అరుణ**


## ఆప్టే ప్రభృత్యద్భుత ధీబలానాం



శ్రీ విశ్వహిందూ పరిషద్ త్వదీయా
వ్యవస్థితి ర్భారతభూతధాత్ర్యాం
ఉద్ధృత్య సర్వశ్రుతివాచ్య సిద్ధం
ధర్మం పునఃపాతుజనాన్ సమస్తాన్

శ్రీచామరాజాది మహాప్రభూణాం
ఆప్టే ప్రభృత్యద్భుత ధీబలానాం
బుద్ధి ప్రభావేన చ విశ్వ సంపత్
వర్ధస్వ సంవర్ధయచాఖిలాన్ సః

జాగృతి, 26.4.1965
(ఆస్థానకవి మధ్వశ్రీ కాశీకృష్ణాచార్యులు
రాసిన ఆశీః పంచకం నుంచి)




వివిధ తెగలకు, పంథాలకు చెందిన విశ్వ మందలి హిందువులందరిని ఒకచోట సమావేశ పరచాలనే లక్ష్యంతో ఈ ఆగస్టు 30వ తేదీన బొంబాయిలో "విశ్వహిందూ పరిషత్" ప్రారంభ మైంది. బొంబాయిలో స్వామి చిన్మయానందగారి సాందీపని ఎకాడమీలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడ్డది. హాజరయిన ప్రముఖులలో పూజ్యశ్రీ గురూజీ, శ్రీ కె.యం. మున్షి, మాస్టర్ తారాసింగ్, శిరోమణి అకాలీదళ్ అధ్యక్షులు గ్యానీ భూపేంద్రసింగ్, సంత్ తుక్‌డోజీ మహరాజ్, స్వామి శంకరానంద, బ్రహచారి దత్తామూర్తి, శ్రీవి.జి. దేశపాండే, జె.ఎన్. మాన్‌కర్ ప్రభృతు లున్నారు. నైరోబి, ట్రినిడాడ్‌లకు చెందిన ముగ్గురు ప్రతినిధులు కూడా విచ్చేశారు. 29,30 తేదీలలో జరిగిన ఆ సమావేశాలకు వివిధ పంథాలకు చెందిన 60 మంది ప్రముఖులకు పైగా విచ్చేశారు.

9 నెలలకు పైగా ఈ విశ్వహిందూ పరిషత్ ప్రయత్నాలు జరుగుతూ వచ్చాయి. హిందూధర్మం మాతృకగా గల వివిధ పంథాలకు, సంప్రదాయాలకు, మతాలకు, సంస్థలకు చెందిన ప్రముఖులను, ఆలోచనాపరులతో వ్యక్తిగతంగానూ, ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా సంప్రదింపులు జరుగుతూ వచ్చాయి.

ప్రఖ్యాత గాయకుడు శ్రీ సుధీర్ ఫాడ్కే పాడిన ప్రతిజ్ఞాగీతంతో సమావేశం ప్రారంభమైంది. స్వామి చిన్మయానంద సభికులకు స్వాగతం పలికారు. ఈ సమావేశానికై నిర్విరామ కృషి జరుపుతూ వచ్చిన శ్రీ ఎస్.ఎస్. ఆప్టే–ఇంతవరకు జరిగిన కృషిని వివరించారు. ప్రముఖుల నుండి శుభాకాంక్షలు తెలుపుతూనూ, తమ సమర్ధనను వ్యక్తం చేస్తూనూ వచ్చిన సందేశాలను చదివారు. సందేశాలు పంపిన వారిలో శంకరాచార్య జగద్గురు పీఠాధిపతులు, అస్సాం సత్రాధికారులు, ప్రభుదత్త బ్రహ్మచారి, స్వామి నారాయణ్ పంథ్, లింగాయత్ గురు, జైన్ ముని సుశీలకుమార్, కుషుక్ బాకులా, మైసూరు మహారాజా, సి.పి. రామస్వామి అయ్యర్, ఎన్.వి. గాడ్గిల్, ప్రకాశ్‌వీర్ శాస్త్రి, డా.సునీత్ కుమార్, చటర్జీ, టి.ఎం.సి. మహాదేవన్, హనుమాన్ ప్రసాద్ పోద్దార్, కె. సంతానం, ఎన్. ఆర్. దాస్, జగ్‌జీవన్ రామ్, శ్రీపాద్ దామోదర్ సాతవలేకర్, మహంత్ దిగ్విజయనాథ్, ఆచార్య విశ్వబంధు, జుగుల్ కిశోర్ బిర్లా– మున్నగువారు ఉన్నారు.


నాల్గు విడతలుగా అనేక గంటలపాటు జరిగిన ఆ సమావేశానికి స్వామి చిన్మయానంద అధ్యక్షత వహించారు. కార్యకలాపాలు, కార్యనిర్వాహక సంఘము నిర్ణయించబడ్డాయి.

అన్ని సూచనలు పరిశీలించిబడిన తర్వాత "విశ్వహిందూ పరిషత్" అనే పేరు నిర్ణయింప బడినది. హిందూ అనే పదానికి సంబంధించి భారత్‌లో ఉద్భవించిన నైతిక ఆధ్యాత్మిక శాశ్వత

జీవన మూల్యాలను విశ్వసించి, గౌరవించి, ఆచరించే ప్రజలందరికీ ఈ పదం వర్తిస్తుందని పేర్కొనబడ్డది.

పరిషత్ లక్ష్యాలను డా. మున్షి ఇలా వివరించారు. 1. హిందూ సమాజాన్ని ఏకం చేసి బలపరచడం 2. ఆధునిక కాలానుగుణ్యంగా నైతిక, ఆధ్యాత్మిక, హైందవ మూల్యాలను రక్షించడం 3. మార్గదర్శికత్వంలో పరిషత్ కార్యవర్గం ఏర్పడుతుంది. అందు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు ఉంటారు.

అధ్యక్షులు ఏర్పడేవరకు స్వామి చిన్మయానంద తాత్కాలిక అధ్యక్షులుగా ఉండాలని కోరబడ్డారు. శ్రీ ఎస్. ఎస్. ఆప్టే ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.



## విశ్వమందలి హిందువు లందరికి వేదికగా
## బొంబాయిలో విశ్వ హిందూ పరిషత్ సంస్థాపన
### స్వామి చిన్మయానంద అధ్యక్షులుగా, దాదా ఆప్టే కార్యదర్శిగా ఎన్నిక

విదేశాలలో నివసిస్తున్న హిందువులతో సంబంధ బాంధవ్యాలను కల్పించుకొని అభివృద్ధి చేసుకొనడం.

పై నిర్వచనానికి అనుగుణమైన అర్హతలు కల్గి, పై లక్ష్యంతో ఏకీభవించే వారందరు విశ్వహిందూ పరిషత్ సభ్యులుగా స్వీకరించబడతారు. ఏ రాజకీయ పార్టీలో గాని ముఖ్య కార్యకర్తగా ఉండేవారెవరూ పరిషత్ ముఖ్య కార్యకర్తగా ఉండరాదని ఏకగ్రీవంగా ఆమోదించబడ్డది.

వివిధ శంకరాచార్య పీఠాధిపతులు, వివిధ సంప్రదాయాలకు పంథాలకు చెందిన మఠాధిపతులు, సాధుపంతులు, వేదాంతులతో కూడిన ఒక సలహా సంఘం ఈ సంస్థకుంటుంది. ఈ సంఘ శ్రీ సదాజిత్‌లాల్ (బొంబాయి), శ్రీ ఎం.ఎన్. ఘాటే (నాగపూర్) కోశాధికారులుగా ఎన్నుకొనబడ్డారు. మరిఇద్దరు ఎన్నుకొనబడతారు.

పరిషత్ నిబంధనలను రచించేందుకు ఇతర అవసరమైన చట్ట సంబంధ వ్యవహారాలు నిర్వహించేందుకు కార్యవర్గానికి అధికారం ఇవ్వబడ్డది. 1966లో ప్రయాగలో జరిగే కుంభమేళా మహోత్సవానికి ముందుగా మహా సమ్మేళనం జరిపేందుకు ఏర్పాట్లు చేసేందుకై వారికధికారమివ్వ బడినది. ఆ పర్వదిన సమయంలో ఈ దేశానికి యావద్విశ్వానికి చెందిన హిందువులనేకం చేయాలని వారి మహా సంకల్పం. ఆ సమయంలో వివిధ పంథాలకు సంబంధించిన గోష్టులు, చర్చలు జరుగుతాయి. వేదకాలం నుండి నేటి వరకు హిందూ సంస్కృతీ నాగరికతా విశ్వాసాలను వివరించే ప్రదర్శనొకదానిని చిత్రపటాలతో హిందువుల ఏకత్వాన్ని బలపరిచే లక్ష్యంతో ఏర్పాటు చేయదలిచారు.

విశ్వమందలి హిందువులందరి సహాయ సహకారాలకై త్వరలో వినతి చేయబడుతుంది.

161 సంవత్సరాల వయసు గల మహరాజ్ సీతారామ్‌దాస్‌జీ (రామ్‌టెక్) 15 నిమిషాలు ఉత్తేజ పూర్ణమగు ప్రసంగంలో పరిషత్‌ను ఆశీర్వదించారు. స్వామి చిన్మయానందజీ ప్రతినిధు లందరికి ఏర్పాట్లు చేశారు. పరిషత్ తరువాతి సమావేశం 3 నెలల తరువాత అమృత్‌సర్‌లో జరుగుతుంది.

**జాగృతి, 14.9.1964**

(ఇది జాగృతి ఇచ్చిన వార్త యథాతథంగా. ఇందులో ఆగస్ట్ 30న పరిషత్‌ను స్థాపించినట్టు ఉన్నా, అది 29 అయి ఉండవచ్చు. ఆవిర్భావ సమయంలోనే వచ్చిన స్పందన తెలియడానికీ, హాజరైన ప్రముఖుల గురించి తెలియడానికీ ఈ వార్త ఇస్తున్నాం.)

### హిందూ శబ్దము

**హిం**దూ శబ్దం మన ప్రాచీన గ్రంథాలలో లేదని కొందరు వాదిస్తున్నారు. ఆ విషయం గురించి పూరీ పీఠాధిపతులు విశ్వహిందూ సమ్మేళనంలో మేరుతంత్రం నుంచి ఈ కింది వాక్యాలను ఉదహరించారు.

**'హీనంతదూషయత్యేవ**
**హిందు రిత్యుచ్యతేప్రియే'**

**(జాగృతి– 7.2.1966)**



# హిందువును శిరసెత్తుకునేటట్టు చేసిన సంస్థ

హిందూ సమాజం అన్ని వైపుల నుంచి దాడులకు గురి అవుతున్న సమయంలో యదా యదాహి ధర్మస్య అన్న రీతిలో, కృష్ణాష్టమికి భారత గడ్డ మీద ఆవిర్భవించిన సంస్థ విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ). అంతర్జాతీయ హిందూసమాజం హక్కుల రక్షణ కోసం ఏర్పడిన ఈ సంస్థ అయోధ్య ఉద్యమంతో చరిత్రను మలుపు తిప్పింది. హిందువు తనను తాను హిందువు అని చెప్పుకునే స్థితికి తీసుకువచ్చింది. అసలు హిందువు పట్ల సమాజం దృష్టినే మార్చింది. ఆ సంస్థ పరిణామం, వికాసం, విజయాల గురించి విహెచ్‌పి అఖిల భారతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి కప్పగంతుల కోటేశ్వరశర్మతో ముఖాముఖి వీహెచ్‌పీ 60 ఏళ్ల ప్రత్యేక సంచిక కోసం.

**1964 ఆగస్ట్, కృష్ణాష్టమి. విశ్వహిందూ పరిషత్‌కు శ్రీకారం చుట్టిన రోజు. ఇది ఆధునిక భారత చరిత్రను తిరగరాసిన సంస్థ. ఆ ఘట్టం వివరాలు చెప్పండి!**

స్వాతంత్య్రం వచ్చిన తరువాత సమాజ స్థితిగతులను గమనిస్తే హిందూ సంస్కృతి, హిందూధర్మం, హిందూ పరంపరలకు అవి అనుగుణంగా లేవన్నది తెలుస్తుంది. స్వాతంత్య్రం రాకపూర్వం కంటే వచ్చిన తరువాత మతమార్పిడుల సంఖ్య పెరిగిందన్నదే హిందూ ధార్మిక, సామాజిక, సాంస్కృతిక క్షేత్రాలలో పనిచేసిన మహనీయులు, పెద్దల అభిప్రాయం. హిందూ సమాజాన్ని చిన్నచూపు చూసే విధంగా, అణచివేసే పద్ధతిలో చట్టాలు వెల్లువెత్తుతున్నాయన్న ఆందోళన మరొకటి. ఈ స్థితి నుంచి హిందూ సమాజాన్ని బయటికి తేవడానికి ఏదో ఒకటి చేయాలి అన్న ఆలోచన మొదలైంది. అపుడే మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఏర్పరచిన నియోగి కమిషన్ నివేదిక రావటం, మతమార్పిడులపైన అధికారిక సమాచారం బయట పడటం, ప్రలోభపెట్టి, భయపెట్టి– రకరకాల పద్ధతులతో మత మార్పిడులు విశృంఖలంగా జరుగుతున్న సమాచారం హిందూ సమాజంలో ఆందోళన రేపింది. సాధుసన్యాసులు, ధర్మాచార్యులు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రేరణతో సామాజిక, సాంస్కృతిక సంస్థలలో పనిచేసే కార్యకర్తలు, ఆ సంస్థల అధినేతలు రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ద్వితీయ సర్‌సంఘచాలక్ పరమపూజనీయ శ్రీ గురూజీ పర్యటనలలో ఈ భయాన్నీ, ఆందోళననీ వ్యక్తం చేసేవారు. దరిమిలా ఈ విషయం మీద ప్రముఖ ధర్మాచార్యులందరినీ కలవడానికి గురూజీ ఒక సంఘ ప్రచారక్‌ను నియమించారు. ఆయన శివశంకర్ ఆప్టే. పరిషత్ స్థాపనకు ఇదొక నేపథ్యం.

మరొకవైపు– భగవద్గీత ప్రవచనాల కోసం స్వామి చిన్మయానంద విదేశాలలో పర్యటించేవారు. ఆ పర్యటనలలో వారి దృష్టికి వచ్చిన విషయాన్ని గురూజీతో ప్రస్తావించారు. అది– అమెరికా, యూరప్ దేశాలలో స్థిరపడిన భారతీయ సంతతి హిందువులు తమ ధార్మిక, సాంస్కృతిక అవసరాలను స్వతంత్ర భారత ప్రభుత్వం తీరుస్తుందని ఎదురుచూస్తున్నారు. భారత ప్రభుత్వం పట్ల పెట్టుకున్న ఆశల గురించి అక్కడి పత్రికలో వ్యాసాల రూపంలో వారు తెలియచేశారు కూడా. అదే సమయంలో హిందూ మహాసభవారు కూడా విదేశాలలో ఉన్న హిందువుల సమస్యలను భారత ప్రభుత్వం, భారతీయులు పట్టించుకోవలసిన అవసరం ఉందని పత్రికలలో వ్యాసాలు రాశారు. అప్పుడే వెస్టిండిస్‌కు చెందిన భారత సంతతి ప్రముఖుడు కపిల్‌దేవ్ భారత పర్యటనకు వచ్చినపుడు అధికారులను కలసి ప్రవాసుల అవసరాల గురించి ప్రస్తావించారు. వారు ఉత్తరప్రదేశ్ నుంచి వెళ్లిన వారు. ఆయన చెప్పినవన్నీ, ధార్మికమైనవి. సంస్కృతికి సంబంధించినవి. 'మేము వెళ్లేటప్పుడు భగవద్గీత, రామచరిత మానస్ పట్టుకు వెళ్లాం. పారాయణం చేస్తున్నాం. కానీ, గృహప్రవేశం, నామకరణోత్సవం ఇత్యాది కార్యక్రమాలకీ, ఉత్సవాలు, పూజలు, వ్రతాలకీ పురోహితుడు కావాలి. దేవాలయం నిర్మిస్తే పూజారి కావాలి. అంత్యక్రియలు జరిపించటానికి పురోహితుడు కావాలి. ఈ అవసరాలు తీర్చేందుకు సహకరించాలి' అని అడిగారు. సరైన సమాధానం, స్పందన రాలేదు. దీనితో ఒక ఆఫీసర్ సలహా ఇచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్ ఢిల్లీ వచ్చినపుడు మీరు వారిని కలవండి అన్నదే ఆ సలహా. దరిమిలా ఆయన గురూజీని కలసి విషయం

చెప్పారు. వీహెచ్‌పీ స్థాపనకు ఇదీ ఓ కారణమే. దేశంలోనూ, విదేశాలలోనూ ఉన్న హిందువులందరి ధార్మిక, సామాజిక, సాంస్కృతికమైన అవసరాలు తీర్చే ఒక వేదిక కావాలి అనుకున్నారు. అంతిమంగా సాధుసన్యాసులందరినీ కలిసి ముంబయిలోని చిన్మయానందకు చెందిన సాందీపని ఆశ్రమంలో ఆగస్ట్ 29,30 తేదీలలో రెండురోజులు జరిగిన జన్మాష్టమి కార్యక్రమంలో వీహెచ్‌పీకి శ్రీకారం చుట్టారు.

**1964-2024.. ఈ ఆరు దశాబ్దాల ప్రయాణం ఎలా సాగింది? సంస్థ నిర్మాణం ఎలా ఉంటుంది?**

మొట్టమొదటగా చిన్మయానంద సంస్థాపక అధ్యక్షుడిగా, శివశంకర్ ఆప్టే ప్రధాన కార్యదర్శిగా విశ్వహిందూపరిషత్ ఆవిర్భవించింది. హైందవ ధార్మికమైన స్పృహను, జాతీయ భావాన్ని, దేశభక్తిని హిందువులలో పెంపొందించాలని ఆ రోజు నుంచి ఈ రోజు దాకా ప్రయత్నిస్తున్న సంస్థ వీహెచ్‌పీ. ప్రారంభంలోనే విశ్వహిందూ సమ్మేళనం పేరుతో ప్రయాగ కుంభమేళ సమయంలో విశ్వహిందూ సమ్మేళనాలు నిర్వహించింది. 1966లో సంస్థను రిజిష్టర్ చేశారు. రిజిష్టరయిన సంస్థకు మొదటి అధ్యక్షుడు మైసూర్ మహారాజు జై చామరాజ్ వడయార్. నేను హిందువును, హిందూ ధర్మానికి అనుగుణంగా, సంస్కృతికి అనుగుణంగా నేను జీవించాలి. హిందువుగా జీవించాలి. ధర్మాన్ని ప్రచారం చేయాలి, సంస్కృతిని ప్రచారం చేయాలి. హిందూ సమాజాన్ని సంరక్షించుకోవాలనే ఉద్దేశంతో రకరకాలైన కార్యక్రమాలతో వీహెచ్‌పీ 60 ఏళ్లుగా పురోగమిస్తున్నది. దాదాపుగా భారతదేశంలోని అన్ని జిల్లాల్లో కూడా, 95 శాతం, 98 శాతం క్రైస్తవులు ఉన్నటువంటి జిల్లాలు తప్పిస్తే వీహెచ్‌పీ శాఖలు, సమితులు ఏర్పడినాయి. అలాగే జిల్లా స్థాయి నుండి ప్రఖండ స్థాయివరకు కార్యపద్ధతిని ఏర్పరుచుకున్న సంస్థ ఇది. లక్ష జనాభాకు ప్రఖంధ సమితి ఉంది. క్రమపద్ధతిలో సమితి ద్వారా విశ్వహిందూ పరిషత్ గ్రామగ్రామాన ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. సత్సంగ్ ప్రధాన కార్యక్రమం. హిందువులందరు ఒక చోట కలసి ధర్మం, సంస్కృతి, అవసరాలు, సమస్యలు, ఎదుర్కోవలసిన విషయాలు చర్చించడమే సత్సంగ్. తర్వాత గోరక్షణ, రామసేతు రక్షణ, కాశీ, మధుర విముక్తి ఉద్యమాల గురించి కూడా చర్చిస్తూ ఉంటారు. మతమార్పిడులను నిరోధించడం, మారిన హిందువులను తిరిగి హిందూ ధర్మంలోకి తీసుకు రావడం ఇట్లా 12 రకాల అయామ్‌ల మాధ్యమంగా విశ్వహిందూపరిషత్ దిన దిన ప్రవర్ధమానంగా పనిచేస్తూ ఉంది.

**విశ్వహిందూ పరిషత్‌ను స్థాపించినపుడు ఒక నినాదం ఉంది. ఇస్లాం, క్రైస్తవం, కమ్యూనిజం ఈ మూడింటి నుంచి భారతీయ సమాజాన్ని రక్షించాలి. అందులో కమ్యూనిజం దాదాపు ముగిసిన అధ్యాయం. మిగతా రెండు, అంటే ఇస్లాం, మొగలు పాలన కంటే లేకపోతే బానిసరాజుల పాలనకంటే ఎక్కువ ప్రమాదకరంగా ఈ రోజున ఉంది. బ్రిటిష్ పాలన కంటే ఎక్కువగా క్రైస్తవం ఈ దేశంలో ఈ రోజున ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఈ రెండింటిని మీరు ఎట్లా చూస్తున్నారు? నివారణకు ఏ రకమైనటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు?**

ఇస్లాం, క్రైస్తవాలు విజృంభించి దూకుడు ప్రదర్శిస్తూ ఉండడానికి కారణం మన ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు. సెక్యులరిజం నినాదంతో ముందుకు వెళ్లడమూ ప్రధానమైన కారణంగా మేము భావిస్తున్నాం. చట్టాలు సమర్థంగా ఉన్నాయి. కానీ చట్టాలకు భాష్యం చెప్పడం దగ్గరే చిక్కు. ఓ సందిగ్ధ పరిస్థితి. చాలా వాటికి ఇతమిత్థమైన నిర్వచనాలు లేవు. రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం సంతృప్తీకరణను అవలంబించడం మరొకటి. దీనితో రాడికలైజేషన్ పద్ధతిలో ఇస్లాం, క్రైస్తవం పెరుగుతున్నాయి అన్నదే వీహెచ్‌పీ దృష్టి.

**ఆర్ఎస్ఎస్ 1964కే ఒక బలీయ శక్తి. అయితే విశ్వహిందూపరిషత్ స్థాపన అనేది ఆర్ఎస్ఎస్ సృషించలేని మరొక కోణాన్ని సాధించడానికా?**

ఆర్ఎస్ఎస్ వ్యక్తి నిర్మాణ సంస్థ. అక్కడ సంస్కారాలనీ, అనుభవాన్నీ సంపాదించిన కార్యకర్తలని వివిధ రంగాలలో పనిచేయడానికి ప్రోత్సహిస్తుంది. అలాగే ధార్మికరంగ అవసరాలను దృష్టిలో పెట్టుకొని, అభిరుచి ఉన్న కార్యకర్తలను ధార్మికరంగానికి పంపించి పనిచేయమని ప్రోత్సహించే పద్ధతి, వ్యవస్థ ఆర్ఎస్ఎస్. ధార్మికరంగం మాత్రమే కాకుండా అన్ని రంగాలకి ఈ రకమైన పద్ధతిలో కార్యకర్తలనిచ్చి ప్రోత్సహించడమే సంఘం పని. అలా వెళ్లిన కార్యకర్తలే వీహెచ్‌పీలో పనిచేస్తున్నారు.

**మొత్తం హిందూసమాజాన్ని పునరుద్ధరించడానికి కొన్ని ఉద్యమాలను వీహెచ్‌పీ తీసుకున్నది. అవి విజయవంతమయ్యాయి. ఏకాత్మతా యజ్ఞం దగ్గర నుంచి పలు ఉద్యమాలు ఉన్నాయి. వీటికి స్ఫూర్తి ఏమిటి?**

స్వతంత్ర భారతదేశ చరిత్రలో 1980, 1981 ప్రాంతంలో హిందూ సమాజ నడతని ప్రభావవంతమైన దిశవైపు సాగించిన ఘటన తమిళనాడులో జరిగింది. మీనాక్షిపురం అనే గ్రామంలో హిందువులందరినీ, అంటే యావత్ గ్రామాన్ని రాత్రికిరాత్రి మహమ్మదీయులుగా మార్చి, మీనాక్షిపురం పేరును రహమత్‌నగర్ మార్చిన ఘటన అదే. యావత్ భారతదేశ హిందువులను, ప్రభుత్వాలను కూడా కదిలించివేసింది. నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కూడా విస్తుపోయి కంచి కామకోటి పీఠాధిపతినీ, పెజావర్ స్వామినీ సంప్రదించారు. ఇలాంటి భయానక, దారుణ పరిణామాల నుంచి దేశాన్ని రక్షించుకోవలసిన అవసరం ఉంటుంది, ఆలోచించండి అన్న పద్ధతిలో సలహా తీసుకున్నారనేది ఆ రోజుల్లో చెప్పుకున్న మాట. ఆ మేరకు కంచి కామకోటి పీఠాధిపతులు పరమాచార్య, విశ్వేశ్వ తీర్థులు, వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ అందరం ఆరునెలలు తిరిగి, ఆ గ్రామస్థులందరికి నచ్చచెప్పి, ఇస్లాంలో ఉండే ఇబ్బందులు, పరిణామాల గురించి వివరించి వాళ్లందరిని తిరిగి హిందువులుగా మార్చిన సంఘటన. అయితే వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్ ఈ ఘటన వరకే ఆలోచించలేదు. ఇది స్థానిక సమస్య కాదు, కాబట్టి ఇలాంటివి జరగకుండా దేశవ్యాప్తంగా ఒక స్పృహను నిర్మాణం చేయాలని జనజాగృతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్కృతి రక్షా యోజన పేరుతో హిందువులందరినీ చైతన్యపరచడం, మీనాక్షిపురం సంఘటన ఆధారంగా భవిష్యత్తులో ఏ రకమైన పరిస్థితులు హిందూ సమాజం ఎదుర్కొవలసిన అవసరం ఉంటుందన్న పద్ధతిలో ఆలోచించి ఒక కార్యక్రమాన్ని యోజన చేశారు. అది ఏకాత్మతా యజ్ఞం. భారతమాత, గంగామాత రథాలతో దేశవ్యాప్త యాత్ర. కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు, ఇటువైపు అరుణాచల్‌ప్రదేశ్ నుంచి గుజరాత్ వరకు సాగిన బ్రహ్మాండమైన రథయాత్ర. దాదాపుగా 6,7 కోట్ల మంది హిందువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భారతమాత విగ్రహంతో, గంగాజలంతో ఉపరథం, ఉపయాత్రలు. ముఖ్యమైనవి మూడు యాత్రలు. ప్రతి మండలం నుంచి ఉప యాత్రలు కలిసే విధంగా యాత్రలు. దేశంలో కోట్లాది మంది ఈ రథాన్ని దర్శించాలి, గంగాజలాన్ని స్వీకరించాలి అనుకుని 12,18,20 గంటలు ఆలస్యం అయినప్పటికీ ప్రతి గ్రామంలో వేచి ఉండేవారు.

**అయోధ్య ఉద్యమం భారతదేశ చరిత్రలోనే అసాధారణమైనది. అదెలా సాధ్యమైంది?**

ఏకాత్మతా యజ్ఞం తరువాత వీహెచ్‌పీ చేపట్టిన పెద్ద ఉద్యమం అయోధ్య ఉద్యమం. 1984లో శ్రీరామ జన్మభూమి ఉద్యమాన్ని సాధుసన్యాసులందరు వీహెచ్‌పీకి అప్పగించారు. ఢిల్లీలోని విజ్ఞాన భవనంలో ధర్మాచార్యుల సదస్సు పేరుతో మొదటి ధర్మసంసద్ (ధర్మాచార్యుల సమావేశం)జరిగింది. వీహెచ్‌పీకి మార్గదర్శనం చేసేందుకు మొదట్లోనే మార్గదర్శక్ మండలి ఏర్పాటు చేశారు. ఈ

మండలిలో హిందూధర్మంలోని అన్ని సంప్రదాయాల ధర్మాచార్యులు సదస్యులుగా ఉంటారు. ఢిల్లీలో జరిగిన ధర్మాచార్యుల మొదటి ధర్మసంసద్‌లో దేశం మొత్తం నుంచి దాదాపు 10వేల మంది సాధు సన్యాసులు పాల్గొన్నారు. వాళ్లందరు కలసి రామ జన్మభూమి, కృష్ణ జన్మస్థానం, కాశీ విశ్వేశ్వర మందిరం– ఈ మూడింటిని విముక్తి చేసి హిందూ సమాజం మీద విదేశీ ఆక్రమణకారుల మిగిల్చిన కళంకాన్ని తుడిచివేసే బాధ్యతను వీహెచ్‌పీకి అప్పగించారు. దరిమిలా ముందుగా రామ జన్మభూమి కార్యక్రమం ప్రారభించారు. 1984 నుంచి 2020 లో సుప్రీంకోర్టు జడ్జిమెంట్ వచ్చేంతవరకు రామజన్మభూమి ఉద్యమాన్ని వీహెచ్‌పీ నిర్వహించింది. రాష్ట్రపతికి, ప్రధానికి ఉత్తరాలు రాసే కార్యక్రమం, రాస్తా రోకో, అయోధ్యలో కార్యక్రమాలు పరిషత్ నిర్వహించింది. శిలాపూజ కార్యక్రమంలో పన్నెండున్నర లక్షల శిలలను గ్రామగ్రామాన పూజించి అయోధ్యకు చేర్చారు.రామజ్యోతి యాత్ర, రామజానకీ రథయాత్ర కూడా జరిగాయి. భిన్నమైన టువంటి కార్యక్రమాల ద్వారా దేశంమొత్తంలోని హిందువులలో ఒక నవచైతన్యాన్ని రామజన్మభూమిని పొందాలి, ఇది మనది, మనం హిందువులం, మనకు ఆదర్శమూర్తి, మర్యాదపురుషోత్తముడు రామజన్మ భూమి మనదే అనే భావనను కలిగించి, మొదటి కరసేవ నిషేధించినప్పటికీ ఉత్తరప్రదేశ్ మొత్తాన్ని కూడా అష్టదిగ్బంధనం చేశానని ములాయంసింగ్ ప్రకటించినప్పటికీ 7, 8 వందల కిలోమీటర్లు కాలినడకన వచ్చిన కరసేవకులను ఉత్తరప్రదేశ్ ప్రజలు సాదరంగా ఆహ్వానించి, సేవలు చేసి, అయోధ్యకు జేర్చి, మొదటి కరసేవను విజయవంతం చేశారు. అక్టోబర్ 30, 1990 కరసేవ తరువాత, నవంబర్ 2వ తేదీ అయోధ్య పురవీధులలో లక్షలాది కరసేవకులు వీధుల్లో కూర్చొని, నిరాయుధులై రామనామ సంకీర్తన చేస్తున్నటువంటి సమయంలో ములాయంసింగ్ కాల్పులు జరిపించడం, దాదాపు 450కి పైగా కరసేవకులు, సాధువులు, సన్యాసులు మరణించడం, ఆ దరిమిలా రెండవ కరసేవ కల్యాణసింగ్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో (డిసెంబర్ 6,1992) వివాదస్పద కట్టడం ధ్వంసమైంది. జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీంకోర్టు రామజన్మభూమికి సంబంధించినటువంటి న్యాయ ప్రక్రియను పూర్తిచేసుకొని చట్టబద్ధంగా రామజన్మ భూమిలో రామమందిరాన్ని నిర్మాణం చేసుకోనే స్థితికి విజయవంతమైన పద్ధతిలో సాధుసన్యాసుల మార్గదర్శనంలో, నేతృత్వంలో వీహెచ్‌పీ ఈ కార్యక్రమాన్ని సాగించింది.

**రామసేతు, గోరక్షణ ఉద్యమాలు కూడా వీహెచ్‌పీ ధర్మ రక్షణ ఆశయానికి, చరిత్రకు వన్నె తెచ్చాయి. వాటిని ఎలా గుర్తుంచుకుంటారు?**

2006–07 నాటి ఉద్యమం రామసేతు రక్షణోద్యమం. డీఎంకే ప్రభుత్వం కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రామేశ్వరం దగ్గరి రామసేతువును ఛేదించి ఓడలు రావడానికి, పోవడానికి దగ్గరగా ఉంటుందన్న వాదనతో రాములవారు నిర్మాణం చేసిన సేతువును, పదిహేడున్నర లక్షల సంవత్సరాల క్రితం ఉందని నాసా వారు చెపుతున్న రామసేతువును పగలగొట్టేందుకు ప్రయత్నించినపుడు వీహెచ్‌పీ ఉద్యమాలు, కార్యక్రమాలు చేపట్టింది. సముద్రతీరం నుంచి, సేతువు పరిసరాల నుంచి తేలే రాళ్లను సేకరించి ప్రతి ఒక్క జిల్లాకి పంపించి రామసేతు సంరక్షణ ఉద్యమాన్ని నిర్వహించాం. 50 లక్షల మందితో 2007వ సంవత్సరంలో ఢిల్లీలో ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీ స్తంభించిపోయింది. దరిమిలా సుప్రీంకోర్టు కూడా, సేతువును ఛేదించే విషయం వదిలేయండి, మరొక చోటు చూసుకోండి అని తీర్పు ఇచ్చింది.

బక్రీద్‌కు లక్షలాది గోవులను వధిస్తారు. గోవు మన సర్వదేవతా స్వరూపం, దీనిని పూజించాలి. రకరకాల కార్యక్రమాల ద్వారా గోవు పట్ల శ్రద్ధను పెంచడం, ప్రతి రైతు ఇంట్ల గోవును పెంచుకొనేటట్లు ప్రోత్సహించడం, వీహెచ్‌పీ బజరంగదళ్ ద్వారా, గోరక్షా విభాగం ద్వారా బక్రీద్ నాటి వధకు గోవులను తరలించకుండా నిరోధించే పని ప్రారంభించడం జరుగుతున్నాయి. గోరక్షా ఉద్యమంలో దాదాపు ఇప్పటివరకు 300కుపైగా వీహెచ్‌పీ, బజరంగదళ్ కార్యకర్తలు గోవులను తస్కరించే వాళ్ల చేతులలో మరణించారు కూడా.

**మీనాక్షిపురం స్వతంత్ర భారతదేశంలో మతాంతరీకరణలకు సంబంధించి ఒక ఆందోళన కరమైన వాతావరణాన్ని, వాస్తవాన్ని గుర్తించేటట్లు చేసింది. అలాంటి మీనాక్షిపురాలు ఇపుడు భారత దేశంలో ప్రధానంగా పశ్చిమబెంగాల్‌లో కావచ్చు, హిందుత్వ భావన బలంగా ఉన్నట్టు చెప్పే ఉత్తరప్రదేశ్‌లో ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతం కావచ్చు, కర్ణాటక కావచ్చు, చిన్న చిన్న మీనాక్షిపురాలు ఈరోజు కనిపిస్తున్నాయన్న వాదన ఉంది. దానిమీద ప్రభుత్వాలు ఏం చేయాలి, విశ్వహిందూపరిషత్ ఏ సలహా ఇస్తుంది?**

బెంగాల్‌లో మీనాక్షిపురం స్థాయిలో జరుగుతున్నదని నేను అనుకోను. పత్రికల ద్వారా, వీహెచ్‌పీ యంత్రాంగం ద్వారా అలాంటి సమాచారం లేదు. కానీ, మహమ్మదీయుల దూకుడు దేశవ్యాప్తంగా తీవ్రమైన సంగతి మనందరి అనుభవమే. దీంట్లో కీలక అంశం రాజకీయమైనది. ప్రభుత్వాల మద్దతు అంశం కూడా కీలకమే. సాధారణంగా మన హైదరాబాద్‌లోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ, తెలంగాణాలోనూ అనుభవాలను చూసినట్లయితే దేశం మొత్తంలో ఈ రాజకీయ పార్టీల వల్ల, ప్రభుత్వాలవల్ల, కొన్ని చట్టాల వల్ల కూడా హిందువుల సరిహద్దులు కుంచించుకుపోతున్నాయి. మహమ్మదీయులకు పెరిగిపోతున్నాయి. ఫలితంగా మహమ్మదీయులు గణనీయంగా ఉన్నచోట హిందువుల నిత్య జీవితం



**సత్య రథయాత్రలు జరిపారు. అది ఒక ప్రాంతంలోనిదే అయినా చాలా విజయవంతమైంది. అట్లాంటివి మిగతా రాష్ట్రాలలో ఏమైనా జరిగాయా?**

సత్య రథయాత్ర దళితులు నివసించే గ్రామాలు, బస్తీలకి ఉద్దేశించిన యాత్ర. సమరసతా సాధన దిశగా వీహెచ్‌పీ చేసిన ఒక ప్రయత్నం. గ్రామ గ్రామాన, పట్టణాల్లోనూ హరిజనవాడలోకి దేవుడిని తీసుకెళ్లే సంకల్పంతో అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం ముందు ఈ ప్రతిపాదన ఉంచినపుడు, వారు విగ్రహాన్ని ఇచ్చారు. ఇప్పుడు కూడా కొన్ని రథాలు తిరుగుతున్నాయి. గో రథయాత్ర అందులో ఒకటి. అలాగే రాజస్థాన్‌లో. దాదాపుగా ప్రతి రాష్ట్రంలో ఏదో ఒక రథం హరిజనవాడలోకి వెళ్లడం, రథంతోపాటు సాధుసన్యాసులు వెళ్లి ప్రవచనాలు చెప్పడం, ధర్మం గురించి, లవ్‌జిహాద్ గురించి, మతమార్పిడులు గురించి, చిన్నతనం నుంచి పిల్లలకు సంస్కారాలు ఇచ్చి, ఈ రకంగా హిందూ ధర్మం, సంస్కృతికి సంబంధించినటు వంటి ఆచరించవలసిన బాధ్యత, రక్షించుకోవలసిన బాధ్యత గురించి ప్రచారం చేసేటటువంటి ప్రయత్నం ఈ రథయాత్రల ద్వారా వీహెచ్‌పీ నిరంతరం చేస్తూనే ఉంది.

భయానకమైన పరిస్థితిలో పడిన అనుభవాలు దేశం మొత్తంలోనూ కనిపిస్తాయి. కొన్ని ప్రభుత్వాలు నిర్దిష్టంగా చర్యలు తీసుకున్న కారణంగా అక్కడ వారి దూకుడు కనిపించకపోయినప్పటికీ లోలోపల జరుగుతున్నట్లు అనుమానం కలుగుతున్నది. విదేశీ మద్దతు, రాజకీయ పార్టీల మద్దతు, ప్రభుత్వాల మద్దతు, సెక్యులరిస్టుల మద్దతు.. వీటన్నింటి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ప్రభుత్వాలు మతమార్పిడులకు సంబంధించిన చట్టాలు పటిష్టం చేయాలి. హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోనూ, ఇతర రాష్ట్రాల్లోనూ ఆ ప్రయత్నాలు జరిగాయి. చట్టాలలో ఇలాంటి మార్పు కోసం వీహెచ్‌పీ తన వంతు ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వంపై కూడా ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తుంది.

**భారతీయ సమాజాన్ని చీల్చడానికి విదేశీ శక్తులు, ఉదారవాదులు, ఇక్కడి రాజకీయ నాయకులు ఉపయోగించుకున్నది కులవ్యవస్థ. అంతకంటే పెద్ద సమస్య అంటరానితనం. ఈ రెండింటి నుంచి హిందూధర్మానికి చిరకాలంగా ఉన్న బెడదను తప్పించేందుకు వీహెచ్‌పీ చేస్తున్న కృషి ఎంతవరకు విజయం సాధించింది?**

గ్రామాలలో దేవాలయ ప్రవేశం, మంచినీటి బావి దగ్గర సమస్యలు వస్తే పరిష్కరించ గలిగిన స్థితిలో వీహెచ్‌పీ ఉన్నది. రెండు వర్గాలకు నచ్చచెప్పి, మనమందరం హిందువులం, ఐక్యంగా ఉండాలనే భావనతో నచ్చచెప్పి ఫలితాలు సాధించిన అనేక సంఘటనలు అనుభవంలో ఉన్నాయి. ప్రభుత్వా వర్గాలకీ, పోలీసులకీ కూడా సాధ్యంకాని చోట వీహెచ్‌పీ వారిని పిలిస్తే మంచిది అన్న సందర్భాలు తెలంగాణలో నేను క్షేత్ర సంఘటనా కార్యదర్శిగా ఉన్నప్పుడు వచ్చాయి. నా అభిప్రాయంలో కుల వ్యవస్థ అనే దురభిమానం లేదా ఈ అసంబద్ధతను ప్రోత్సహిస్తున్నది రాజకీయాలు. ఎన్నికలలో టిక్కెట్టివ్వడం దగ్గరి నుంచి దానిని రాజకీయ పార్టీలు ప్రోత్సహిస్తున్నాయని వీహెచ్‌పీ భావిస్తోంది.

ఆ కోణం నుంచి ప్రభుత్వాలు, రాజకీయ పార్టీల ప్రభావం హిందూ సమాజం మీద పడకుండా ధార్మిక చైతన్యాన్ని, సామాజిక చైతన్యాన్ని, సమరసతా భావాన్ని పెంపొందించే పనిని వీహెచ్‌పీ నిర్వహిస్తోంది. ఆ దిశలోనే ముందుకు వెళుతుంది. సఫలత మాత్రం కొద్ది శాతమే. కారణం రాజకీయ పార్టీలే. హోటల్‌లో తినడానికి, సినిమా చూడటానికి అంటరానితనం లేదు. ఇతర కార్యక్రమాలలో పాల్గొనడానికీ అడ్డురాదు. బస్సుల్లో, రైళ్లలో అంటరానితనం ఏదీ? ఊర్లోకి వచ్చేసరికి అంటరానితనం ఉంది. అలాగే రాజకీయాల్లోనే ఉంది.

**దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన పార్టీ విధానం సంతుష్టీకరణ. దీనితో హిందూ సమాజానికి అపారమైన చేటు జరిగింది. ఇప్పుడు అంతర్జాతీయ కుట్ర జరుగుతోంది. ఇందుకు స్పష్టమైన రుజువులు ఉన్నాయి. దీని వెనుక ఉన్నవాడిగా జార్జి సోరెస్‌ను చెబుతారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో హిందూ ధర్మాన్ని పెకలించివేయాలంటూ సదస్సునే నిర్వహించారు. దీనికి మూలం ఏమిటి? వీహెచ్‌పీ ఎట్లా స్పందించింది?**

ప్రపంచంలో ఏ దేశం కూడా మరొక దేశం ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా బలపడుతుందంటే సహించలేదు. ఆర్‌ఎస్‌ఎస్ వందేళ్ల కృషి, సంఘ పరివార సంస్థలు– ప్రత్యేకించి వీహెచ్‌పీ 60 ఏళ్ల కృషి, దాదాపుగా 30 నుంచి 40 వరకు సంఘ పరివార సంస్థల నిరంతరమైన కృషి కారణంగా హిందూ సమాజంలో, భారతదేశంలో ఒక సామాజిక, ధార్మిక, సాంస్కృతిక చైతన్యం నిర్మాణమయింది. ఫలితంగా హిందూ అనుకూల వాతావరణం నిర్మాణమైంది. దేశం స్వయంసమృద్ధమవుతున్నది. ఇతర దేశాల మీద ఆధారపడ్డ స్థితి నుంచి బయటపడి ఇతర దేశాలకు సహాయపడే స్థితికి ఎదుగుతున్నది. ఆర్థికశక్తిగా ఎదిగింది. అగ్రరాజ్యాల నుంచి, మన ఇరుగు పొరుగు దేశాల వరకు ఈ ప్రస్థానం వెనుక ఉన్నది సంఘం, సంఘపరివార్ అనే భావనకు వచ్చాయి. కాబట్టి సంఘ పరివార్ సిద్ధాంతానికి అనుగుణమైన పద్ధతిలో నడిచే ప్రభుత్వాలు కేంద్రంలోనూ, అనేక రాష్ట్రాల్లోనూ ఉండడమే ప్రపంచానికి కళ్లల్లో నిప్పులు పోసుకునే స్థితి ఏర్పడింది. సహజంగానే వాళ్లు మూలాలను భగ్నం చేయడానికి ప్రయత్నం చేస్తారు. భారతదేశంలో ఉన్న అనేక రాజకీయ పార్టీలు వారికి మద్దతు పలుకుతున్నాయి.

దేశ మూలశక్తి హిందూ శక్తి. వెయ్యి సంవత్సరాలపాటు నిరంతర పోరాటం చేయగలిగే శక్తిని ప్రసాదించిన సంస్కృతి, హిందూ సంస్కృతి, హిందూ జీవన వ్యవస్థ. వెయ్యేళ్లు కలసి పోరాడలేదు. కానీ పోరాటాన్ని వదలలేదు. నిరంతరంగా పోరాడుతూ, ధర్మాన్ని, సంస్కృతిని యథాతథంగా కాపాడుకోగలిగినది హైందవ జాతి. ఈ జాతి హిందుత్వం పేరుతో ఏకమవుతుంటే సహించలేకే దీన్ని భంగం చేయాలి, భగ్నం చేయాలన్న ప్రయత్నం సాగుతున్నది.



ప్రపంచ చరిత్ర చూస్తే, రోమన్, గ్రీక్, పర్షియన్ సామ్రాజ్యాలు ఆక్రమణలతో నేలమట్టమయ్యాయి. మహమ్మదీయుల ఆక్రమణలో లేదా క్రుసేడులలో ఆయా జాతుల వారు మహమ్మదీయులుగా, క్రైస్తవులుగా మారిపోయారు. హిందూ జాతి అలా కాలేదు. వెయ్యి సంవత్సరాలుగా నిలబడింది. పోరాడి స్వాతంత్ర్యం పొందింది. స్వతంత్రం పొందిన తరువాత జాతీయ భావన, జాతీయ సమైక్యత అవసరాన్ని గుర్తించే విధంగా పరిపాలకులు పరిపాలన చేయని కారణంచేత ఈ స్థితి సంభవించింది. సంఘ పరివార్ ఆ తప్పును సరిచేస్తోంది. దీన్ని తట్టుకోగలిగిన రాజకీయయంత్రాంగాన్ని, రాజనీతిని హిందువులందరి ఐక్యమత్యాన్ని రక్షించడమే వీహెచ్‌పీ, సంఘపరివారం ఉద్దేశం.

**వీహెచ్‌పీ విశ్వవ్యాప్తంగా హిందువులను ఐక్య చేసే ఉద్దేశంతో ఏర్పడింది కదా! ఆ కృషి ఎలా ఉంది?**

సుమారు 60 దేశాలలో పనిచేస్తోంది. 22 దేశాలలో విశ్వహిందూపరిషత్ ఆఫ్ అమెరికా, విశ్వహిందూపరిషత్ ఆఫ్ జర్మనీ, విశ్వహిందూ పరిషత్ ఆఫ్ యునైటెడ్ కింగడమ్, విశ్వహిందూ పరిషత్ ఆఫ్ ఆస్ట్రేలియా.. ఈ రకంగా న్యూజిలాండ్, కరేబియన్ కంట్రీస్, సూరినామ్, విశ్వహిందూపరిషత్ ఆఫ్ బంగ్లాదేశ్, విశ్వహిందూపరిషత్ ఆఫ్ నేపాల్ రిజిస్ట్రర్డ్ బాడీగా అక్కడి హిందువులకి ధార్మిక, సాంస్కృతిక అవసరాలు తీర్చే విధంగా పనిచేస్తోంది.

ఆస్ట్రేలియాలో ఒక యూనివర్సిటీని (విశ్వహిందూ) కూడా వీహెచ్‌పీ నిర్వహిస్తున్నది. అక్కడ హిందువులను, హిందూ సంస్కృతిని అవమానించే సంఘటనలు జరుగుతున్నప్పుడు తప్పక స్పందిస్తుంది. ఉదాహరణకు చెప్పుల మీద, టాయిలెట్ షీట్స్ మీద దేవుళ్ల బొమ్మలు వేసినపుడు ఆందోళన చేసి క్షమాపణ చెప్పించింది. ఆస్ట్రేలియాలో

స్వస్తిక్‌ను నిషేధించినపుడు వీహెచ్‌పీ న్యాయ పోరాటం చేసింది. హిందువుల స్వస్తిక్ వేరు, నాజీల స్వస్తిక్ వేరు అని కోర్టును, పార్లమెంటును ఒప్పించి నిషేధం తొలగించింది. విశ్వహిందూ పరిషత్ ఆఫ్ ఆస్ట్రేలియా కార్యక్రమాలకు ఆ దేశ ప్రధాని తరచు వస్తూంటారు.

**వీహెచ్‌పీ స్థాపన, వికాసాలలో మహామహులు పనిచేశారు. చిన్మయానంద, ఎస్.ఎస్.ఆప్టే, రామస్వామి అయ్యర్, కె.ఎమ్.మున్షీ.. మహామహు లందరూ పనిచేశారు. ఆ తరువాత అశోక్ సింఘాల్ తదితరులు. వీరి విశిష్ట సేవ గురించి నాలుగు మాటలు.**

వీహెచ్‌పీ దినదిన ప్రవర్ధమానవుతున్న సంస్థ. అందరి తపస్సు ఇందులో ఉంది. ప్రత్యేకించి రెండు విషయాలు చెప్పుకోవచ్చు. ఒకరు బాగా పనిచేశారు, మరొకరి కాలంలో తక్కువ కృషి జరిగింది వంటి తులనాత్మకమైన రీతిలో కాకుండా ఫలితమేదో చెప్పుకోవాలంటే మహారాణా భాగవత్‌సింగ్ గురించి చెప్పుకోవాలి. ఆయన వీహెచ్‌పీ అధ్యక్షులుగా పని చేశారు. ఉదయపూరు మహారాణా. వారు అధ్యక్షులుగా ఉన్న సమయంలో అజ్మీర్ చుట్టుప్రక్కల గ్రామాలలో మతం మారిన వారిని పరిషత్ ధర్మప్రచార విభాగం తిరిగి హిందూధర్మంలోకి తీసుకొచ్చే ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. పాతిక సంవత్సరాలు కృషి చేసింది. పృథ్వీరాజ్ చౌహాన్ హత్య తరువాత రాజస్థాన్‌లో దాదాపుగా 70, 80 గ్రామాలలో వారి వంశస్థులైన క్షత్రియులందరినీ మహమ్మదీయులుగా మార్చారు. పృథ్వీరాజ్ జన్మదినోత్సవం, బలిదాన దినోత్సవం, జీవితచరిత్రను, పరిపాలనా విధానాన్ని 16 ఎం.ఎం

వీహెచ్‌పీకి పేరు ప్రఖ్యాతలు శ్రీ రామజన్మభూమి ఉద్యమం ద్వారా విశేషంగా వచ్చాయి. అప్పుడు నేతృత్వం వహించినవారు అశోక్ సింఘాల్. అయితే ఆ విజయం ఆయన కారణంగానే దక్కిందని కాదు, సాధుసన్యాసు లందరి ఆశీర్వచనంతో దక్కింది. విశాఖపట్టణంలో వీహెచ్‌పీ ప్రాంత సమావేశం జరుగుతుంటే అశోక్‌సింఘల్ గారి గూర్చి దీర్ఘ పరిచయం చేశారు. సాధించిన విజయాలకు నేను లేదా విశ్వహిందూపరిషత్ కారణంగాదు. యావత్ హిందూ సమాజం కారణం.

ఫిలిం ద్వారా ఊరూరా చూపిస్తూ, మనమంతా పృథ్వీరాజ్ అనుయాయులమన్న భావనను, హిందువులమనే భావనను తీసుకువచ్చి, మహమ్మదీయులుగా మారిన రెండు లక్షలమందిని ఒకేసారి హిందూధర్మంలోకి పరావర్తనం చేసిన ఘట్టం మరువలేనిది. మేము హిందువులమే, హిందుత్వంలోకి మళ్లీ వస్తాం. కానీ మా మగపిల్లలకు, మీ ఆడపిల్లలను ఇస్తారా, మాతోపాటు కలసి పంక్తి భోజనం చేస్తారా, శతాబ్దాల నుంచి ముస్లింలుగా ఉన్నాం కదా అన్నారు వారు మొదట. మహారాణా భాగవత్‌సింగ్ రాజస్థాన్ రాజ వంశాలనందరినీ పిలిచారు. పరిస్థితిని వివరించారు. కశ్మీరీ పండిత్‌లను మహమ్మ దీయులుగా మార్చారు. పరిస్థితి చక్కబడ్డాక హిందూధర్మంలోకి వస్తామన్నారు. రాజు సిద్ధంగా ఉన్నాడు, పురోహితులు అంగీకరించలేదు. కాలాపహడ్ విషయంలో పూరీ పండితులూ అలాగే చేశారు. మహమ్మదీయునిగా ప్రతీకారాన్ని తీర్చుకున్నాడు కాలాపహడ్. ఈ విషయాలన్నీ వివరించి చెప్పి వాళ్లందరి అనుమతి తోటి, వాళ్లందరి సమక్షంలో మళ్లీ రాణా హయాంలో వెనక్కి తీసుకువచ్చారు. వీహెచ్‌పీకి పేరు ప్రఖ్యాతలు శ్రీ రామజన్మభూమి ఉద్యమం ద్వారా విశేషంగా వచ్చాయి. అప్పుడు నేతృత్వం వహించినవారు అశోక్ సింఘాల్. అయితే ఆ విజయం ఆయన కారణంగానే దక్కిందని కాదు, సాధుసన్యాసులందరి ఆశీర్వచనంతో దక్కింది. విశాఖపట్టణంలో వీహెచ్‌పీ ప్రాంత సమావేశం జరుగుతుంటే అశోక్‌సింఘల్ గారి గూర్చి దీర్ఘ పరిచయం చేశారు. సాధించిన విజయాలకు నేను లేదా విశ్వహిందూపరిషత్ కారణంగాదు. యావత్ హిందూ సమాజం కారణం. యావత్తు హిందూ సమాజం ఒకటిగా నిలబడింది కాబట్టి సాధ్యమైంది. సాధుసన్యాసుల అనుగ్రహంతో సాధ్యమైంది అని సింఘల్‌జీ తన ఉపన్యాసంలో చెప్పారు. మానవీయ శక్తికి ఆధ్యాత్మిక శక్తి తోడైంది కాబట్టి సాధించాం అన్నారు.

– జాగృతి డెస్క్

# విశ్వహిందూ పరిషత్ స్ఫూర్తి ‘మధుర’మూర్తి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) అనగానే స్ఫురించే ముఖ్యనేతలలో ఒకరు జి.పుల్లారెడ్డి. సంస్థ రాష్ట్ర అధ్యక్షులుగా చెరగని ముద్ర వేశారు. వీహెచ్‌పీ సంబంధిత కార్యక్రమాల నిర్వహణలో అన్ని విధాల ముందుండేవారు. ఆయన అంకితభావం ఆయన నిర్వహించే మధుర పదార్థాల (స్వీట్స్) వర్తకమంతటిది. అందుకు 1987లో తిరుపతిలో జరిగిన ధర్మసమ్మేళనమే ఒక ఉదాహరణ. అప్పట్లో రూ. 50 లక్షలకు పైగా విరాళాలు సేకరించి సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు అందులో మిగిలిన మొత్తానికి మరికొంత సేకరించి నేటి ‘విజయశ్రీ భవనం’ నిర్మాణానికి ఆద్యులయ్యారు. సొంత ఖర్చులు తగ్గించుకొని సమాజసేవకు సహకరించాలనే అభిప్రాయం ఉండేది. అందుకే, ఆ రోజుల్లోనే వీహెచ్‌పీకే ఏడాదికి రూ. 24 లక్షలు ఇచ్చేవారని, ఇక సంఘం, ఏబీవీపీ, బీజేపీ– అన్నింటికి విరాళం రూ. కోటి వరకు ఉండేదని వారికి అత్యంత సన్నిహితులు చెబుతుంటారు. ‘భగవంతుడు సంపాదించే శక్తి ఇచ్చినందున, మన స్థాయిలో సమాజం గురించి ఆలోచించా లన్నది ఆయన అభిప్రాయంగా ఉండేది. మిఠాయి దుకాణంలో సరకు కొనుగోలు చేసినవారికి సంఘ సాహిత్యం, రామకృష్ణ మిషన్, గాయత్రీ పరివార్, పరిషత్ సాహిత్యాన్ని ఉచితంగా అందచేసేవారు.

రామ జన్మభూమి విషయంలో కర్నూలులో స్థానిక ముస్లింలు కొందరు ఆయన దుకాణాన్ని తగుల పెట్టడంతో రూ.లక్షల్లోనే నష్టం వాటిల్లింది. అయినా, ఆయన పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ‘సమాజ కార్యం చేస్తున్నప్పుడు కొన్ని నష్టాలు ఎదురైనా సహించాలన్న విషయం సమాజానికి అర్థం కావాలి. మనకర్తవ్యాన్ని మనం పాటిస్తూ ముందుకు వెళ్లాలి’ అని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాలకు తాను ఉదారతను చూపడంతోపాటు వ్యాపారులు, సంపన్నులకు స్ఫూర్తినిస్తూ విరాళాలు సేకరించేవారు. ఒక కార్యం తలకెత్తుకు న్నప్పుడు ఎంత నిబద్ధతతో వ్యవహరించాలో అనేందుకు ఆయనను ఆదర్శంగా చెబుతారు.

ఆయనది నిరాడంబర జీవితం. కుటుంబసభ్యులను దర్జాలకు పోనిచ్చేవారు కాదు. రెండు పూటలు అయిదు వేళ్లు నోట్లోకి వెళ్లని వారు ఎందరో ఉంటే, ఈ నగ, నట్రా ఎందుకన్నది ఆయన భావన. నిరాడంబరతే కాదు.. ఆయనది క్రమశిక్షణాయుత జీవితం. వ్యక్తగత (కుటుంబ) జీవితం, వృత్తివ్యాపారాలు, సమాజసేవకు సమ ప్రాధాన్యం ఇచ్చారు. సంపాదను కూడా ఆ దామాషాలోనే ఖర్చు చేసేవారు. రామ జన్మభూమి వ్యాజ్యం నడుస్తున్న వేళ కోర్టు ఖర్చులకు ఇంటినే బేరం పెట్టడానికి సిద్ధపడిన ఉదారవాదిగా అశోక్ సింఘల్‌జీ మన్ననలు అందుకున్న మహనీయుడు. ఆధ్యాత్మిక, సమాజసేవలో తరించి 88వ ఏట తనువు చాలించారు.

– జాగృతి డెస్క్



**అయోధ్యలో రామాలయ నిర్మాణం అంటే, ఆధునిక భారతదేశ నిర్మాణమన్న మాట ఉంది. ఇదొక సుదీర్ఘ ధార్మిక పోరాటం. దీనిని తుదికంటా తీసుకువెళ్లినదే విశ్వహిందూ పరిషత్. ఆరు దశాబ్దాల విశ్వహిందూ పరిషత్ చరిత్రలో అయోధ్య ఘట్టం చిరస్మరణీయమైనది. దేశమంతా రామమయం చేసిన ఘనత కూడా పరిషత్‌దే. అంతిమంగా ఇది సంఘ పరివార్ సాధించిన అద్భుత విజయం. ఎనిమిదివందల ఏళ్ల బానిస చరిత్రలో ఇదే మొదటి విజయం. దీనికి కేంద్ర బిందువు విశ్వహిందూ పరిషత్.**

యూపీ ప్రభుత్వం వద్ద రికార్డులు లేవని తెలియడంతో జిల్లా సెషన్స్ జడ్జి కె.ఎం.పాండే వెంటనే తాళాలు తెరవాలని ఆదేశించారు. అయితే జిల్లా పోలీసులు తాళాలు తెరిచేందుకు ముందుకు రాలేదు. శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు సత్యాగ్రహానికి దిగుతామని హెచ్చరించడంతో చివరకు తాళాలు తెరిచారు.

చాలా సంక్లిష్ట పరిస్థితుల మధ్య, ఇంకా చెప్పాలంటే చాలా అనివార్యతల నడుమ ఫిబ్రవరి 1, 1986న అయోధ్య రామయ్యను దర్శించుకునే అవకాశం హిందువులకు వచ్చింది. విశ్వహిందూ పరిషత్ నాయకులు తమ ఆందోళనలు, యజ్ఞాలు

# చరిత్రను మలుపుతిప్పిన ఉద్యమం

2024లో హిందూ సమాజం అయోధ్యలో శ్రీరాముడిని ప్రతిష్ఠించుకుంది. అదొక అసాధారణ పోరాటంతోనే సాధ్యమైంది. అందులో ఆఖరి పోరాటం మాత్రం విశ్వహిందూ పరిషత్ నిర్వహించి చరితార్థమైంది. 1528లో మొదలైన పోరాటమది. శతాబ్దాల తరబడి వివాదం కోర్టులలోనే ఉండి పోవడం, అందుకోసం వరుస కేసులు వేస్తూ ముస్లింలు అడ్డుపడడం హిందూ సమాజ సహనాన్ని పరీక్షించింది. ఈ ధోరణికి వ్యతిరేకంగా ఉద్యమించాలని హిందూ ధర్మాచార్యులు 1984లో ఆదేశించారు. వారి నిర్ణయం మేరకు విశ్వహిందూ పరిషత్ సరికొత్త ఉద్యమ కార్యాచరణకు సిద్ధమైంది. 1984 ఏప్రిల్ 7,8, తేదీలలో న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్‌లో హిందూ ధర్మసంసద్ నిర్వహించారు. అయోధ్య రామ జన్మభూమి, కాశీ విశ్వనాథ మందిరాన్ని, మధుర శ్రీకృష్ణజన్మభూమిని అప్పగించాలని తీర్మానం చేశారు. గోరఖ్‌నాథ్ పీఠం మహంత్ అవైద్యనాథ్ అధ్యక్షులుగా శ్రీరామ జన్మభూమి ముక్తి యజ్ఞ సమితిని ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 25, 1984న బిహార్‌లోని సీతామర్హి నుంచి శ్రీరామజానకి రథయాత్ర నిర్వహించి ఆయన ప్రజలను జాగృతం చేసే పనిని మొదలు పెట్టారు. ఆంజనేయస్వామి పేరుతో యువజన సంఘాన్ని ఏర్పాటుచేయాలని ధర్మసంసద్ నిర్ణయించింది. బజరంగ్‌దళ్ ఏర్పాటుతో లక్షల సంఖ్యలో యువకులు ఈ సంఘటన యజ్ఞంలో చేరడం మొదలుపెట్టారు.

1985 అక్టోబర్ 31, నవంబర్ 1న రెండు రోజులు ఉడిపిలో పూజ్య పెజావర్ స్వామీజీ అధ్యక్షతన హిందూ ధర్మసంసద్ సమ్మేళనం జరిగింది. మార్చి 8, 1986 శివరాత్రికి శ్రీరామ జన్మభూమిని హిందూ సమాజానికి దత్తం చేయకపోతే దేశమంతటా సత్యాగ్రహం చేయాలని తీర్మానించారు. రామ జన్మభూమిని స్వాధీనం చేయకపోతే ఆత్మాహుతి చేసుకుంటానని అయోధ్య లోని దిగంబర్ అఖాడాకు చెందిన మహంత్ శ్రీరామచంద్రదాస్ (1950 నుంచి ఫైజాబాద్ సివిల్ కోర్టులో న్యాయ పోరాటం చేసినవారు) అప్పుడే ప్రకటించారు. అప్పటికి ఆయన వయసు 75 సంవత్సరాలు.

**తెరుచుకున్న తాళాలు**

ఈ పరిణామాలతో అయోధ్య జాతీయ ప్రాముఖ్యం కలిగిన అంశంగా మారింది. నాటి యూపీ ముఖ్యమంత్రి వీర బహదూర్ సింగ్ అయోధ్యకు వెళ్లాడు. జన్మభూమి ద్వారానికి అక్రమంగా తాళం వేశారనీ, చట్టవిరుద్ధమనీ విశ్వహిందూ పరిషత్ పెద్దలు సింగ్ దృష్టికి తీసుకువెళ్లారు. శ్రీరామజన్మభూమి కట్టడం తాళాలు తెరిపించాలని కోరుతూ న్యాయవాది అశోక్ చంద్రపాండే ఫిబ్రవరి 1,1986న ఫైజాబాద్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 1949లో తాళాలు ఎవరు వేశారు వంటి విషయాలకు సంబంధించి ఫలించినందుకు సంతృప్తి ప్రకటించారు. అయితే ఆ స్థలంపై యాజమాన్యపు హక్కు ఎవరిదన్న అంశం ఇంకా కోర్టు నిర్ధారించవలసి ఉంది. ఆ హక్కు కూడా లభించినపుడే అసలు పర్వదినం.

ఫిబ్రవరి 1, 1986న అయోధ్యలో సమావేశమైన హిందూ ధర్మాచార్యులు, సాధుసంతులు శ్రీరామజన్మ భూమి దేవాలయంతో పాటు, పరిసర ప్రాంతాలను పునరుద్ధరించి అభివృద్ధి చేసేందుకు శ్రీరామజన్మ భూమి ట్రస్టును ఏర్పాటు చేశారు. సమాజంలో శాంతిని కాపాడు కుంటూనే ఉద్యమాన్ని ముందుకు తీసుకెళతామని విశ్వహిందూ పరిషత్ నేత అశోక్ సింఘాల్ ప్రకటించారు.

నవంబర్ 9,1989న అయోధ్యలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన– శిలాన్యాసం జరిగింది. కరసేవ అని పిలవకపోయినా రామభక్తులు అయోధ్యకు వెల్లువెత్తిన తొలి ఘటన ఇది. 1989 డిసెంబర్‌లో తొమ్మిదో లోక్‌సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. కేంద్రంలో వీపీ సింగ్ నేతృత్వంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. దీనికి బీజేపీ బయట నుంచి మద్దతు ఇచ్చింది. శిలాన్యాసం జరిగిన కొద్దిరోజులకే రామభక్తులతో 1990 ఫిబ్రవరిలో కరసేవ నిర్వహించాలని వీహెచ్‌పీ పెద్దలు భావించారు. కానీ వీపీ సింగ్ ప్రభుత్వం సమస్య పరిష్కారానికి నాలుగు నెలల సమయం అడగటంతో కరసేవ నిర్ణయాన్ని వాయిదా వేశారు. చర్చలకు

రాబోమని బాబ్రీ యాక్షన్ కమిటీ తెగేసి చెప్పడంతో మళ్లీ సమస్య మొదటికి వచ్చింది.

**కరసేవ తేదీ ఖరారు**

వీపీ సింగ్ ప్రభుత్వం కోరిన, లేదా విశ్వహిందూ పరిషత్ విధించిన నాలుగు నెలల గడువు ముగింపునకు వచ్చింది. 1990 జూన్ 23–24 తేదీల్లో హరిద్వార్‌లో సమావేశమైన సాధుసంతులు తాజా రాజకీయ పరిస్థితులను కూలంకషంగా చర్చించి అక్టోబర్ 30, 1990 వ తేదీన కరసేవ ప్రారంభించాలని ఆదేశించారు. కరసేవ అంటే మందిర నిర్మాణమే లక్ష్యంగా పనిచేయడం! ఉద్యమంలో భాగంగా 1990 సెప్టెంబర్‌లో నిర్వహించిన శ్రీరామజ్యోతి కార్యక్రమం… అటక్ నుంచి కటక్ వరకు, కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని సమైక్యం చేసింది. సెప్టెంబర్ 18, 1990న అయోధ్యలో తమ ప్రయాణాలను ఆరంభించిన శ్రీరామజ్యోతులు సరిగ్గా నెల తర్వాత అక్టోబర్ 18వ తేదీ దీపావళి పర్వదినాన లక్షలాది గ్రామాల్లోని కోట్లాది మంది హిందూ గృహాలకు చేరాయి. ప్రతి గ్రామం నుంచి కరసేవ కోసం ప్రతినిధులు కదిలారు.

**అడ్వాణీ రథయాత్ర**

అయోధ్య ఉద్యమాన్ని మలుపు తిప్పిన ఘనత బీజేపీ ప్రముఖుడు లాల్ కృష్ణ అడ్వాణీ రథయాత్రదే. 1986లో ఊపందుకుని, 1989 నాటి రామశిల కార్యక్రమంతో వేడెక్కిన అయోధ్య ఉద్యమం నుంచి బీజేపీ దూరంగా ఉండలేని పరిస్థితిని కల్పించాయి. 1989 జూన్‌లో పాలంపూర్ (హిమాచల్‌ప్రదేశ్)లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశం రామ జన్మభూమి ఉద్యమానికి పూర్తి మద్దతు ప్రకటించింది. అక్టోబర్ 30న విశ్వహిందూ పరిషత్ తలపెట్టిన కరసేవకు తమ వంతుగా ప్రజలను సమాయత్తం చేయడానికి అడ్వాణీ రథయాత్రకు సంకల్పించారు. అక్టోబర్ 23న బిహార్‌లోనే సమస్తిపూర్ వద్ద రథయాత్రను ఆపి, అడ్వానీని అరెస్టు చేసి దుమ్కాలోని





అశోక్ సింఘాల్

నీటి పారుదల శాఖ అతిథిగృహంలో నిర్బంధించారు. మరుక్షణమే వీపీ సింగ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఉపసంహరించుకుంది. ప్రభుత్వం పడిపోయింది. వీపీసింగ్ తరువాత చంద్రశేఖర్ ప్రధాని అయ్యారు.

**అక్టోబర్ 30, 1990**

అడ్వాణీ రథయాత్రను ఆపినా, అక్టోబర్ 30 నాటి కరసేవ ఆగలేదు. కానీ దీనిని నిరోధించడానికి 24వ తేదీ నుంచి యూపీలోని వేలాదిమంది ఆర్ఎస్ఎస్, బీజేపీ, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల అరెస్టులు మొదలైనాయి. 24వ తేదీన దాదాపు లక్షన్నర మందిని యూపీ ప్రభుత్వం అరెస్టు చేసి తాత్కాలిక జైళ్లకు తరలించింది. వేలాది మందితో వస్తున్న జోతిష్యపీఠం శంకరాచార్యులను పావపావ్ వద్ద అక్టోబర్ 24వ తేదీన పోలీసులు నిర్బంధించారు. 29వ తేదీనాటికి (దేశంలో) అరెస్టైనవారి సంఖ్య ఏడున్నర లక్షలు. యూపీలోని రెండువేల పాఠశాలలు, కళాశాలలు, సత్రాలు అన్ని తాత్కాలిక కారాగారాలుగా మారాయి.

అక్టోబర్ 27 తేదీ నాటికి ఢిల్లీ, హరియాణా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బిహార్‌ల నుంచి వెల్లువలా కరసేవకులు యూపీలోకి ప్రవేశించారు. ఆ రోజున విశ్వహిందూ పరిషత్ అగ్రనాయకులు అందర్నీ రాష్ట్రంలో అరెస్టు చేసింది యూపీ ప్రభుత్వం. అక్టోబర్ 28వ తేదీన మధ్యప్రదేశ్‌లోని చిత్రకూట్ వద్ద బీజేపీ నేత రాజమాత విజయరాజె సింధియాను అరెస్టు చేశారు. ఆమె నేతృత్వంలో 50 వేల మంది కరసేవకులు బయలుదేరి యూపీలో ప్రవేశించారు. బీజేపీ అగ్రనేత అటల్ బిహారీ వాజ్‌పేయి, కేదార్‌నాథ్ సహానీలు విమానంలో లక్నోకు చేరుకోగానే వారిని పోలీసులు అరెస్టు చేశారు. దక్షిణ భారతం నుంచి వచ్చిన కరసేవకులకు బీజేపీ నేత ఏ. నరేంద్ర నాయకత్వం వహించారు. ఆయన నాయకత్వంలో దాదాపు 50 వేలమందికిపైగా కరసేవకులు యూపీలో ప్రవేశించారు. అక్టోబర్ 29న 2 వేల మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి అయోధ్యలో ప్రవేశించేసరికి ములాయం ప్రభుత్వం ఉలిక్కిపడింది. ఇది కరసేవకుల మొదటి విజయం! ఉద్యమనేత, విశ్వహిందూ పరిషత్ నాయకుడు అశోక్ సింఘాల్ పోలీసులు, గూఢచారుల కళ్లుగప్పి అయోధ్యలో ప్రవేశించారు.

**కరసేవ**

అక్టోబర్ 30 ఉదయం 9.44 నుంచి 11.44 మధ్య కరసేవకు మూహూర్తంగా నిర్ణయించారు. కరసేవకులు, భద్రతాదళాల మధ్య మొదటి పోరాటం ఆ తెల్లవారు జామున 3 గంటల వేళ సరయూ వంతెన వద్ద ప్రారంభమైంది. కరసేవకులను నిలువరించడం పోలీసులకు అసాధ్యమైంది. కాల్పులు జరిగాయి. చాలామంది కరసేవకులు సరయూలో దూకారు. వారిలో కొంతమంది మహిళలు. ఎంతమంది కరసేవకులు మరణించారో ఎవరు లెక్క చెప్పలేకపోయారు. ఆ రోజంతా నదిలో శవాలు దొరుకుతూనే ఉన్నాయి!

విశాల హిందూ జనవాహిని మధ్యలో విశ్వహిందూ పరిషత్ నేతలు అశోక్ సింఘాల్, మరో నేత యూపీ మాజీ డీజీపీ శిరీశ్‌చంద్ర దీక్షిత్, సంత్ వామదేవ్‌జీ మహరాజ్ ఉన్నారు. వీరిని అరెస్టు చేసేందుకు యూపీ ప్రభుత్వం 10 రోజులుగా విఫలయత్నమే చేసింది. కరసేవ మూహూర్తం సమీపిస్తుండటంతో కరసేవకులు సింఘాల్ నేతృత్వంలో జైశ్రీరాం నినాదాలు చేస్తూ రామ జన్మస్థాన్ వైపునకు కదిలారు. ఒక్క ఉదుటన పోలీసులు సింఘాల్‌పై పడ్డారు. ఆయన తలపై లాఠీ దెబ్బ పడడంతో రక్తం ధారకట్టింది. దెబ్బలు పడుతున్నా ముందుకే కదులుతుండటంతో పోలీసులు అరెస్ట్ చేసి ఫైజాబాద్ ఆసుపత్రికి తరలించారు.

ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు వేలాది మంది కరసేవకులు కర్ఫ్యూను ధిక్కరించి చిన్న చిన్న సందులు గుండా పోలీసులతో పోరాడుతూ హనుమాన్ గఢీ వద్దకు చేరుకున్నారు. ఈ సమాచారం జిల్లా మేజిస్ట్రేట్ రామశరణ్ శ్రీవాస్తవకు చేరింది. కరసేవకులను వెనక్కి వెళ్లాలని బెదిరించాడు. కరసేవకులు తగ్గలేదు. జన్మభూమికి వెళ్లే చిట్టచివరి బారికేడ్‌ను సైతం ధ్వంసం చేశారు. శ్రీరామ జన్మభూమికి–కరసేవకులకు మధ్య సరిహద్దు భద్రతాదళాలు, సీఆర్పీఎఫ్ అడ్డుగోడగా నిలిచాయి.

జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ కరసేవకులపై కాల్పులు జరపాలని బీఎస్ఎఫ్ సైనికులను ఆదేశించారు. నిరాయుధులైన కరసేవకులు, ఇంకా వృద్ధులపై కాల్పులు జరపడానికి బిఎస్ఎఫ్ అంగీకరించలేదు. దాంతో కరసేవకులు ముందుకు దూకారు. శ్రీవాస్తవ మరోసారి ఫైరింగ్ ఆదేశాలు ఇచ్చాడు. ఈసారి సీఆర్‌పీఎఫ్ జవాన్లు కాల్పులు ప్రారంభించారు. మొదటి వరుసలోని 12 మంది కరసేవకులు అక్కడే కుప్పకూలి అసువులు బాశారు. సహచరులు బలి అవ్వడం చూసిన మిగిలిన కరసేవకులు చొక్కా గుండీలు విప్పి ఛాతిని చూపిస్తూ ముందుకు దూకారు. కొందరు కాల్పులకు ఆదేశాలిచ్చిన జిల్లా మేజిస్ట్రేట్ శ్రీవాస్తవ వైపునకు ఊరికారు. అటు ఇళ్లపై నుంచి కాల్పుల మోత విన్న

అయోధ్య ప్రజలు కూడా పోలీసులపై రాళ్ల వర్షం కురిపించారు. ఈ మధ్యలో అక్కడి నుంచి శ్రీవాస్తవ పలాయనం చిత్తగించాడు.

మధ్యాహ్నం సరిగ్గా 12 గంటలకు దాదాపు వెయ్యి మందికి పైగా కరసేవకులు అన్ని అడ్డంకులు తొలగించుకుని బాబ్రీ కట్టడం–రామ జన్మభూమి వద్దకు చేరుకున్నారు. నాలుగు నిమిషాల్లో ఆలయం తలుపులు తెరుచుకున్నాయి. రామ్‌లాలా హమ్ ఆయే హై.... అంటూ ఆనందోత్సాహాలతో జన్మస్థాన్‌పై సాష్టాంగపడ్డారు. లేచి కరసేవను ప్రారంభించారు. అక్కడ కొద్దిగా మట్టి తవ్వి సంకేతరూపంలో పునాది వేయడమే కరసేవ! వారి వద్ద ఎలాంటి ఉపకరణాలు లేవు. బారికేడ్‌లను ఛేదించుకుని వచ్చిన సమయంలో దొరికిన ఇనుపరాడ్లే కరసేవకు పనిముట్లు. యువకులు ఒకరి భుజాలపై ఒకరు ఎక్కి గోపురాల పైకి చేరుకున్నారు. జాతికే కళంకమైన బాబ్రీ కట్టడాన్ని తొలగించే పనిని ప్రారంభించారు. అది కూడా ప్రతీకాత్మకంగానే! మరికొందరు యువ కరసేవకులు భగవ జెండాలను ఎగురవేశారు. దాదాపు 20 నిమిషాలపాటు బాబ్రీపై కరసేవకుల పెత్తనం నడిచింది.

విశ్వహిందూ పరిషత్ నాయకుడు, యూపీ మాజీ డీజీపీ ఎస్సీ దీక్షిత్‌ను కొందరు పోలీసు అధికారులు జన్మస్థాన్ వద్దకు తీసుకువచ్చారు. లక్ష్యం నెరవేరింది, వెనక్కి రమ్మని ఆయన కరసేవకులకు విజ్ఞప్తి చేశాడు. చాలామంది వెనక్కి మరలి వస్తున్నారు కూడా. అప్పుడే ఒక హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ఎగురుతూ బాబ్రీ కట్టడం వద్దకు వచ్చింది. అందులో ఉన్న ములాయం సింగ్ యాదవ్, మంత్రి మహమ్మద్ ఆజం ఖాన్‌ను కరసేవకులు గుర్తుపట్టారు. కరసేవ జరిగిందని అర్థం చేసుకున్న ములాయం, భద్రతా దళాలకు రెడ్ అలర్ట్ సందేశాలు ఇచ్చాడు. వెంటనే ఒక అధికారి మందిరంలోపల కరసేవకులపై కాల్పులకు ఆదేశాలు ఇచ్చాడు. మళ్లీ సీఆర్‌పీఎఫ్ జవాన్లే కాల్పులకు తెగబడ్డారు. ఇది ఆ రోజున నిరాయుధులైన కరసేవకులపై కాల్పులకు తెగబడిన మూడో ఘటన. ఇద్దరు మరణించారు. ఒకరు సాధువు. రెండోవారు 14 సంవత్సరాల రాజేంద్రకుమార్‌యాదవ్. ఈ బాలుడే మొదటిసారిగా బాబ్రీ కట్టడం గోపురంపైకి ఎక్కి భగవాపతాకాన్ని ఎగురువేశాడు. ఆ విధంగా శ్రీరామ జన్మభూమిలో అమరుడైన మొట్టమొదటి కరసేవకుడిగా రాజేంద్రకుమార్ నిలిచారు.

**నవంబర్ 2, 1990**


అక్టోబర్ 30 నాటి పరిణామాలతో గుండె బరువెక్కినా, 31, నవంబర్1వ తేదీలలో అయోధ్యలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొని ఉన్న పరిస్థితి ప్రశాంతంగానే ఉంది. 30వ తేదీ నాటి కరసేవకు చేరుకోలేకపోయిన వేలాదిమంది వచ్చి చేరారు. ఇంతలో పోలీసుల కస్టడి నుంచి తప్పించుకున్న అశోక్ సింఘాల్, ఎస్సీ దీక్షిత్‌లు నవంబర్ 1వ తేదీ సాయంత్రానికి మహంత్ నృత్యగోపాల్ దాస్ నివాసం మణిరాం ఛావనీ చేరుకున్నారు. మరోసారి శాంతి యుతంగా మందిర ప్రవేశానికి ప్రయత్నించాలని నవంబర్ 2న మరోసారి ఊరేగింపుగా బయలు దేరారు. ఉదయం మణిరాం చావనీ నుంచి రెండు దిశలలో యాత్రలు ప్రారంభమయ్యాయి. కొద్ది దూరం వెళ్లగానే భద్రతా దళాలు ఎదురుపడ్డాయి. వెంటనే కరసేవకులు రోడ్డుపైనే బైఠాయించి రామ నామ జపం మొదలు పెట్టారు. తనను గుర్తుపట్ట కుండా తల నీలాలు సమర్పించుకున్న సాధ్వి ఉమా భారతి హిండాల్‌కో వసతిగృహం నుంచి తప్పించు కుని అయోధ్య చేరుకున్నారు. ఆమె నాయకత్వంలో ఉత్తర భారతానికి చెందిన వందలాది కరసేవకులు మరో మార్గం గుండా ముందుకు కదిలారు. మొత్తం మూడు మార్గాల్లో కరసేవకులు రోడ్లపైన ఉన్నారు. కొద్దిదూరం రాగానే మొదట ఉమాభారతిని పోలీసులు అరెస్టు చేశారు. దాంతో కరసేవకులు రోడ్డుపై పాకుతూ రామభజన చేసుకుంటూ కదిలారు.

ఇంతలో ఎక్కడి నుంచి ఆదేశాలు వచ్చాయో తెలియదు. మూడు మార్గాల్లో పాకుతూ వస్తున్న కరసేవకులపై పోలీసులు ఒక్కసారిగా బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. తుపాకులను కాళ్లకు కాకుండా తలలకు గురిపెట్టారు. ఇండ్లలో తలదా చుకున్న వారిని బైటకు ఈడ్చి కాల్చారు. కరసేవకుల మృతదేహాలను తీసుకుని పోవడానికి వచ్చిన వారిని సైతం కాల్చారు. అయినా కూడా కొంతమంది కరసేవకులు ముందుకే కదిలారు.

మరణించిన కరసేవకుల్లో కలకత్తాకు చెందిన రామ్‌కొఠారీ, శరత్‌కొఠారీ అనే యువకులు ఉన్నారు. ఇద్దరు కూడా 30వ తేదీన గోపురాలపై మొట్టమొదట ఎక్కిన బృందంలో ఉన్నారు. ఈ అన్నదమ్ములను పోలీసులు పాయింట్ బ్లాంక్ రేంజిలో కాల్చి చంపారు. కరసేవకుల బలిదానం చూసి కన్నీళ్లు పెట్టుకున్న పోలీసులు కూడా ఉన్నారు. నవంబర్ 2న జరిగిన కాల్పుల ఘటనపై అయోధ్య ప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు. ఆ రోజు సాయంత్రం కనిపించిన పోలీసునల్లా రాళ్లతో కొట్టారు. బీజేపీ, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సంతాప సభలు, తిలాంజలి కార్యక్రమాలు నిర్వహించారు. వాటిలో కోట్లాది హిందూ సోదరులు పాల్గొన్నారు.

మూడో కరసేవ డిసెంబర్ 6, 1992లో జరిగింది. పెద్ద సంఖ్యలోనే కరసేవకులు హాజర య్యారు. ఉదయం కూడా వాతావరణం ప్రశాంతం గానే ఉంది. రామకథా కుంజ్‌లో సభ ఏర్పాటు చేశారు. ఆ సభకు 70,000 మంది వచ్చారు. స్థలం వద్ద దాదాపు ఐదు వందల మంది సాధువులు పై భాగాన పూజలు చేయడానికి వెళ్లారు. కుంజ్‌లో ప్రసంగాలు సాగుతూ ఉండగానే కొందరు బయటకు వెళ్లారు. అక్కడ పోలీసులతో ఘర్షణ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో దాదాపు ఎనభైమంది కట్టడం పైకి ఎక్కి గుమ్మటాలను ధ్వంసం చేసే పని మొదలుపెట్టారు. కట్టడం నేల మట్టమైంది. ప్రధానమంత్రి పీవీ నరసింహారావు చేత కొందరు కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు నాలుగు బీజేపీ పాలిత రాష్ట్రాలు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లలో ప్రభుత్వాలను వెంటనే రద్దు చేయించారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్‌లను నిషేధించారు. కాంగ్రెస్ ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం అది మూడో సారి. అయితే ఈ నిషేధం చెల్లదంటూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. వివాదాస్పద కట్టడం కూలిన తరువాత తలెత్తిన సమస్య అక్కడి 2.77 ఎకరాల స్థలం మీద యాజ మాన్యపు హక్కు ఎవరిది అన్నదే. దీని మీదే నవంబర్ 9, 2019న భారత అత్యున్నత న్యాయస్థానం చరిత్రాత్మకమైన తీర్పును వెలువరించి, 130 ఏళ్ల న్యాయ పోరాటాన్ని సుఖాంతం చేసింది.

– జాగృతి డెస్క్



బారికేడ్‌లను ఛేదించుకుని వచ్చిన సమయంలో దొరికిన ఇనుపరాడ్లే కరసేవకు పనిముట్లు. యువకులు ఒకరి భుజాలపై ఒకరు ఎక్కి గోపురాల పైకి చేరుకున్నారు. జాతికే కళంకమైన బాబ్రీ కట్టడాన్ని తొలగించే పనిని ప్రారంభిం చారు. అది కూడా ప్రతీకాత్మకంగానే! మరికొందరు యువ కరసేవకులు భగవ జెండాలను ఎగురవేశారు.



ఈశాన్య భారతం ప్రాంతం కొండా, కోనా బ్రిటిష్ వ్యతిరేక పోరాటం కూడా చేసినవే. కానీ నిన్న మొన్నటివరకు వారికి భారతదేశం అంటే వేరే దేశమేనన్న భావన ఉంది. ఈశాన్య భారతమంటే, ఈ దేశంలో భాగం కాదనే పరిస్థితికి వేర్పాటువాదులు, క్రైస్తవ మిషనరీలు, వామపక్ష తీవ్రవాదులు ఈశాన్య భారత వాసులను తయారు చేశారు. కానీ మూలాలను నిర్మూలించడం సాధ్యం కాదు. రక్తపాతంతో సాగుతున్న వేర్పాటువాదాన్ని, అందుకు సహకరిస్తున్న విద్రోహ పూరిత వాతావరణాన్ని భారతీయ చింతనతో ఓడించింది విశ్వహిందూ పరిషత్. ఈ రోజున అక్కడ కాషాయ ధ్వజాన్ని ఎగురవేసినటువంటి ఘనత విశ్వహిందూ పరిషత్‌కు దక్కింది. విశ్వహిందూ పరిషత్ కావచ్చు, వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ్ కావచ్చు, ఇస్కాన్ కావచ్చు, రామకృష్ణమిషన్ కావచ్చు- ఇవన్నీ ఈ రోజున ఈశాన్య భారతాన్ని రక్షించి, మన భారతావనిని ఒకే ఖండంగా ఉంచే పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ప్రేరణదాయకమైన ఆ వాస్తవాలను విహెచ్‌పి అఖిల భారతీయ సంయుక్త కార్యదర్శిగా 2023 వరకు పనిచేసి, ప్రస్తుతం అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులుగా బాధ్యత నిర్వహిస్తున్న వై. రాఘవులు చక్కగా చెప్పారు. 59 సంవత్సరాలుగా ధర్మానికీ, దేశానికీ సేవచేస్తూ పునీతమైన జీవితం వారిది. ఇది ఒక వీహెచ్‌పీ కార్యకర్త సాధించిన అద్భుత విజయం. ఆ కార్యకర్త సాగించిన ప్రయాణం. శిలువెక్కిన ఈశాన్య భారతం వేర్పాటువాదంలో కూరుకుపోయి, విభజన బాట పట్టినప్పుడు మిగిలిన భారతదేశానికీ, ఈశాన్యానికీ వంతెన నిర్మించిన ఘనత నిస్సందేహంగా వీహెచ్‌పీదే. ఆ విషయాలు ఈ ముఖాముఖిలో.

# ఈశాన్య భారతానికి ఇందిర..

**ప్రపంచ హిందువులందరినీ ఏకం చేయడానికి ఏర్పడిన సంస్థ విశ్వహిందూపరిషత్. నిజానికి ఆ పని భారతదేశంలోనే ఎక్కువ అవసరమని మొట్టమొదటి గ్రహించిన సంస్థ అదే అనాలి. జాతీయత, జాతీయ భావాల నుంచి పూర్తిగా దూరమైపోయిన ప్రాంతం ఈశాన్య భారతం. అక్కడ వీహెచ్‌పీ విజయం సాధించింది. జాతీయభావాలనేవి పౌరులలో ఉండాలి. మతమేదైనా కావచ్చు, వారి ఆచరణ విధానమేదైనా కావచ్చు, పూజా విధానమేదైనా కావచ్చు, మేమూ భారతమాత బిడ్డలం, ఈ భూమి బిడ్డలమన్న దృక్పథం ఉండాలన్న ఆశయంతో పనిచేస్తున్న సంస్థలు ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్. కాబట్టి వేర్పాటువాదంతో కునారిల్లిన ఈశాన్య భారతావనిలో జాతీయవాదానికి, ఆధ్యాత్మిక చింతనకి మధ్య వీహెచ్‌పీ అనుబంధాలన్ని ఏర్పర చడంలో చేసిన కృషి ఎలాంటిది? భారతీయులు వెళ్లిపోవాలి అన్న నినాదం వినిపించిన వారికి మరచిపోయిన మట్టివాసనను ఎలా గుర్తు చేసింది?**

1947లో స్వాతంత్య్రం వచ్చినా 1972 వరకు బ్రహ్మపుత్ర నది మీద వంతెన లేదు. బ్రహ్మపుత్ర దాటితేనే మనకు ఈశాన్య భారత్ కాంటాక్ట్ అవుతుంది. అప్పటివరకు గౌహతి యూనివర్సిటీ కూడా లేదు. పూర్తిగా నిర్లక్ష్యం చేసిన ప్రాంతమని అర్థం చేసుకోవచ్చు. ఇదే అదనుగా క్రైస్తవ మిషనరీలు, ముస్లింలు- అంటే బాంగ్లాదేశ్ మహమ్మదీయ శక్తులు, కొన్నిచోట్ల మావోయిస్టులు తొట్ల పడవలలో అక్కడికి చేరారు. భారతీయత, భారతీయ సంస్కృతి, దేశభక్తి, ఆధ్యాత్మికత- ఇలాంటి పూర్వులు తయారుచేసిన వ్యవస్థలు ఏవి ఉన్నాయో, అవే కొంత మిగిలాయి. ఉదాహరణకి శంకర్‌దేవ్ (1449-1569). నామ్‌ఘర్ పేరుతో చిన్న గుడిసెలాగా ఉంటుంది. కృష్ణభక్తులుగా వాళ్లను తయారుచేసి, భాగవతాన్ని నిత్యం పఠించే సంప్రదాయం ఆయనే తీసుకొచ్చారు. కామాఖ్యాదేవి మందిరం ఉంది అస్సాంలో. శక్తిపీఠం, అమ్మవారి యోని పడిన ప్రదేశం. కాబట్టి అమ్మవారు ప్రత్యక్షంగా ఉన్నట్టు ప్రజల్లో బలమైన భావన ఉంది. ఇప్పటికీ సంవత్సరానికొకసారి నాలుగురోజులు మందిరంలో రక్తం కనిపిస్తుంది. ఆ సమయంలో నాలుగు రోజులు దేవాలయం తెరవరు. ప్రతి ఒక్కరు అమ్మవారు బహిష్టు అయినట్టుగా భావించి నేల దున్నరు, గుళ్లు తెరవరు. భాగవత పఠనం, కామాఖ్య ఆరాధన ఈశాన్యంలో, కనీసం అస్సామైనా మత మార్పిడులకు బలికాకుండా చాలా వరకు కాపాడాయి. పర్వత ప్రాంతాలు-మిజోరం, నాగాలాండ్, మణిపూర్ ఇవన్నీ క్రైస్తవులకు ఆటపట్టుగా మారాయి. అస్సాంతో సంబంధం ఉన్నవి కొన్ని మిగిలిపోయాయి. వాటిలో మేఘాలయ ఒకటి.

**నీఫాకు అరుణాచల్ ప్రదేశ్ అన్న పేరు సూచించిన వారు పుట్టపర్తి సత్యసాయిబాబా గారని విన్నాం. ఆ వివరాలు చెప్పండి.**

నేటి అరుణాచల్ ప్రదేశ్ నీఫా-నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ ఏరియా పేరుతో ఉండేది. ఇది క్రైస్తవుల వశం కాకుండా ఉంచడానికి ఇందిరాగాంధీ గట్టి ప్రయత్నం చేశారు. ఆవిడ రాజన్ అనే తమిళుడిని గవర్నర్‌గా నియమించారు. నాగాలాండ్, మిజోరం లాగా అది కూడా క్రైస్తవపరం కాకుండా కాపాడండి అని పంపించింది. నీఫా అనే పేరు మార్చమని ఆమే చెప్పారు. రాజన్ సాయిబాబా భక్తుడు. స్థానిక జనజాతులవారు నలుగురిని తీసుకొని పుట్టపర్తి సాయిబాబా దగ్గరకు వచ్చారాయన. బాబా

**క్రైస్తవం ఈశాన్యంలోనే కాదు, నెహ్రూ గాంధీ కుటుంబంలోను విభేదాలు తెచ్చిందని అక్కడ చెప్పుకుంటారట!**

లఖింపూర్ కుట్రకు కీలెరిగి వాత పెట్టదలిచినప్పుడు జరిగిందిది. లఖింపూర్ కుట్ర గురించి రాజన్ ఇందిరాగాంధీకి చెప్పారు. ఒక పనిచెయ్యి - ఎక్కడైతే క్రైస్తవ ప్రచారం జరుగుతుందో అక్కడ ఆ ఇళ్లను తగులబెట్టేయండి అని చెప్పింది. అసలు ఇళ్లను తగలబెట్టేయడమేమంటే మనలాగా సిమెంటు ఇండ్లు ఉండవు. అంతా కూడా భూకంపాలు వస్తాయని చెప్పి తడికలు, వెదురు దుంగలతోటి ఇళ్లు కట్టుకుంటారు. ఆ మాటలు పట్టుకుని రాజన్ అక్కడ ఫిజికల్‌గా 300 ఇళ్లను తగులబెట్టారు. ఈ

# వారధి నిర్మించాం!

ఉదయాచల, అరుణాచల, ఉత్తరాంచల– మూడు పేర్లు చెప్పారు. దాంట్లో అరుణాచల్ పేరును అందరూ ఇష్టపడ్డారు. అరుణాచల్‌ప్రదేశ్ అని ఇందిరాగాంధీ ప్రకటించారు. కొంత హిందుత్వం కాపాడాలని కోరికతో ఇన్నర్‌లైన్ పర్మిషన్ పెట్టమని చెప్పింది. అంటే క్రిష్టియన్స్ ఎవరూ రాకూడదు. అయితే క్రైస్తవులు అరుణాచల్‌ప్రదేశ్‌కి సరిహద్దులో, అస్సాంకి చెందిన లఖింపూర్‌లో స్కూలు, కాలేజీ, హాస్పిటల్స్‌ను కట్టి అరుణాచల్‌ప్రదేశ్ నుంచి పిల్లలను తీసుకొచ్చేవారు. క్రిష్టియన్‌గా మార్చి ఊర్లకి పంపేవారు. వాళ్లందరూ మళ్లీ అక్కడ క్రిష్టియానిటీ మొదలుపెట్టారు.

ఇంకొక విషయం మనందరికీ తెలియాలి. నాగాలాండ్ విషయమది. వాళ్లు నాగాస్, పక్కా జనజాతి. క్రిష్టియానిటినీ వేటినీ నమ్మేవారు కాదు. వాళ్ల జనజాతి పద్ధతిలో జీవించేవారు. అది ఒకరకంగా హిందుత్వం. మూడు చెట్టుకొమ్మలు పెట్టి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులని పూజించేవారు. అలాంటి చోటికి ఈ ఫాదరీస్ పోయి ఒకతని కాళ్లకి చెక్కర పానకం పోసి ఆరబెట్టి, ఈయన ఏసు దగ్గర నుంచి వచ్చాడు, ఈయన కాళ్లు కడిగిన నీరు తియ్యగా ఉంటుందని ప్రచారం చేశారు. కాళ్లు కడిగిన నీళ్లు తియ్యగా ఉన్నాయి. వాళ్లందరు మాంసాహారులు. కాళ్లే ఇంత తియ్యగా ఉంటే మనిషి ఇంకెంత తియ్యగా ఉంటాడో అని చంపేసి తినేశారని చెప్పుకుంటారు. అయినప్పటికీ మిషనరీలు పట్టు వదలలేదు. నాగాలాండ్‌లో నేడు 80 శాతం క్రిష్టియానిటీ.

అవన్నీ చిన్న చిన్న రాష్ట్రాలు. అరుణాచల్‌ప్రదేశ్ జనాభా 11 లక్షలు, మిజోరాం 10లక్షలు. ఇక్కడి జిల్లాతో కూడా సమానం కాదు. ముఖ్యంగా త్రిపురకు వచ్చేసరికి కమ్యూనిస్టులు. మాణిక్‌సర్కార్ ఇలాంటివారు కమ్యూనిజాన్ని ప్రేరేపించడం మొదలుపెట్టారు. బాంగ్లాదేశ్‌తో టచ్ ఉన్న అస్సాం భాగాలలో మహమ్మదీయ ప్రభావం పెరుగుతూ వచ్చింది. చివరికి సంఘ ప్రవేశం, దానితోపాటు వివిధ క్షేత్రాల ప్రవేశంతో ఈ రోజు అటు దేశభక్తి, ఇటు ధార్మిక చింతన వంటి వీటన్నింటిలో మనం ముందుకు నడుస్తున్నాం. తప్పనిసరిగా ఈ విషయాలలో మనం చాలా ప్రగతిని సాధించాం.

**ఇప్పుడున్న పరిస్థితినిబట్టి, ఈ వేర్పాటువాదం వంటి వాటిని బట్టి, జాతీయవాదం, భారతీయతకు సంబంధించిన ధార్మికచింతన ఎలా కలిసి నడవాలి?**

మూలతః ప్రతి ఒక్కరి హృదయంలో మన సంస్కృతి పట్ల ప్రేమ ఉంది. కానీ దాని పట్ల ప్రతి 20 కిలోమీటర్లకు అవగాహన మారుతుంటుంది. భాష కూడా ప్రతి 20 కిలోమీటర్లకు రూపు మార్చుకుంటుంది. సుమారు సంవత్సరం క్రితం నరేంద్రమోదీ నిఫూ అనే ప్రదేశంలో ఏర్పాటు చేసిన సమ్మేళనానికి వెళితే మూడు లక్షలమంది హాజరయ్యారు. ఆయన చేస్తున్న పనిపట్ల వాళ్లకున్న మంచి భావనకు అది నిదర్శనం. ఆయన తీసుకున్నటువంటి చొరవ, వీళ్లందరు నా వాళ్లు, 140 కోట్ల కుటుంబానికి సేవకుడిగా పుట్టానని చెప్పడం, ఎక్కడికి పోయినప్పటికీ ఆ భాషలో నాలుగు మాటలను చెప్పడం, నావాళ్లు, మావాళ్లు అన్న భావన వాళ్ల హృదయాల్లో నిండి ఉంది.

**ప్ర: కొన్ని ప్రభుత్వాలే ప్రజలను సిలువ వేయడానికి ప్రయత్నించాయి కదా!**

2000 సం॥లో మిజోరం గవర్నమెంటు 45 వేలమంది రియాంగ్ గిరిజన జాతి వారిని బయటికి పంపించింది. క్రైస్తవులుగా మారడానికి నిరాకరించడమే వారు చేసిన నేరం. రియాంగ్‌లు అంటే మన చెంచులు, కోయలు వంటివారు. వాళ్లు ఎక్కడికి పోవాలి? సరిహద్దు దాటి త్రిపురకు వచ్చారు. అప్పుడు త్రిపురలో మాణిక్ సర్కార్ నాయకత్వంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఉంది. వీళ్లను పట్టించుకోలేదు. కేంద్రం ఈ 45 వేలమందికి 9 క్యాంపులు ఏర్పాటు చేసింది. ఒక్కొక్కరికి రోజుకు రూ.2 రూ., 400 గ్రాముల బియ్యం ఇవ్వడం మొదలుపెట్టింది. వీహెచ్‌పీ కార్యకర్తగా నేను 2010లో వాళ్లున్న ప్రాంతానికి వెళ్లాను. పాపం! రూ. 2లు, 400 గ్రాముల బియ్యంతో బతికేది ఎలా? సరైన బట్ట లేదు, తిండి సరిగాలేదు, ఇల్లులేదు, పొలం లేదు, చదువు లేదు. అప్పుడు నేను ఇంటర్నేషనల్ ఇస్కాన్ ఛైర్మన్ మధుపండితదాస్ గారిని బెంగళూరులో కలిశాను. అక్షయపాత్ర స్కీమ్ నిర్వ హిస్తున్నారు. ఈయన ఐటి మ్యాన్. 16 రాష్ట్రాలలో 18 లక్షల మంది పిల్లలకి మధ్యాహ్న భోజనం పెట్టే పథకం. మీరు పట్టణాలలో ఉన్న పిల్లలకి పెడుతున్నారు, బాగుంది. కానీ ఒకపూట కూడా భోజనానికి నోచుకోని వారి గురించి ఎందుకు ఆలోచించకూడదు అన్నాను. ఎవరు, ఎక్కడ అన్నారాయన. ఆయనను అగర్తలకు ఫ్లైట్‌లో తీసుకెళ్లి, అక్కడి నుంచి రోడ్డు మార్గాన 300 కిలోమీటర్ల అవతల వాళ్లున్న చోటికి తీసుకెళ్లాను. వాళ్లను చూడగానే ఆయనకు కన్నీళ్లు వచ్చాయి. వెంటనే ప్రకటన చేశాడు, ఇక్కడ భోజనశాల ఏర్పాటు చేస్తాను. అమ్మాయిలకు వీవింగ్ సెంటర్ పెడతాను, అబ్బాయిలకు మోటార్ డ్రైవింగ్ స్కూల్ పెడతాను, చిన్నపిల్లలకు స్కూల్ పెడతాను, దేవాలయం కట్టిస్తానని తక్షణమే ప్రకటించారు. అక్కడి నుంచి మరొక 8 కిలోమీటర్ల లోపలికి తీసుకెళ్లాను. అది

## సోనియా... ఈశాన్యంలో క్రైస్తవం!

విషయం పోప్‌కు తెలియగానే భారతదేశంలో క్రిష్టియానికి వ్యతిరేకంగా ఇలాంటి ఇళ్లను తగలబెడుతున్నారు, దీనికి వ్యతిరేకంగా ప్రార్థనలు చేయాలని క్రైస్తవ దేశాలకు ఆదేశించాడు. ఈ వార్త రాజన్‌కూ తెలిసింది. అమ్మా మరి ఎట్లా ఇట్లా అంటు న్నారు, ఆ విషయం నేను చూసుకుంటాను, నీ పని నీవు చెయిమంది. అంటే అప్పుడు ఇందిరా గాంధీ ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటంటే – భారత దేశంలో అలాంటివి జరగవు. జరిగితే దానిమీద సీరియస్ యాక్షన్ తీసుకుంటాము అని స్టేట్‌మెంట్ ఇచ్చింది. దాని తర్వాత రాజన్ తన పని తాను చేస్తూనే ఉన్నాడు. అప్పుడు గమనించింది పోప్. అంటే ఇటలీ. అంటే ఇందిరా గాంధీ ఉన్నంతవరకు క్రిష్టియానిటీని పెరగనివ్వదని ఒక నిర్ణయానికి వచ్చి, అప్పుడు రాజీవ్‌గాంధీకి సోనియాగాంధీని అప్పజెప్పి, పెళ్లి చేసి అక్కడ నుంచి పంపించి వేశారు. ప్రాక్టికల్‌గా. ఇందిరా గాంధీ వైఫల్యం ఇది. నేను భారతదేశంలో రాకుండా చేయాలని చూస్తుంటే నా ఇంట్లోనే ప్రవేశించింది ఇది అని కొంచెం బాధపడి కొద్దిరోజులు ఇంట్లోకి రానీయకుండా దూరంగానే పెట్టారు. ఆ తర్వాత సోనియాగాంధీ గర్భవతి అవడం, లోకానికి వెరచి ఇంట్లోకి రానిచ్చారు. తర్వాత సంజయ్‌గాంధీ మరణం, ఇందిరాగాంధీ మరణం, రాజీవ్ గాంధి మరణం. ఆ కుటుంబం మొత్తం ఖతమయింది. ఇది ఒక రకమైన చరిత్ర మనం తెలుసుకోడానికి.

బంగ్లాదేశ్ సరిహద్దు. 15 ఏండ్ల కిందట నలుగురు ఆర్ఎస్ఎస్ ప్రచారకులను బాంగ్లాదేశ్ మిలిటెంట్స్ కిడ్నాప్ చేసి రూ.2 కోట్లు డిమాండ్ చేశారు. సమయానికి ఇవ్వలేదని నలుగురిని చంపేశారు. దానికి దగ్గరగా పరిషత్ తరఫున అనాథ శరణాలయం నడుపుతున్నాం. ఆ అనాథ శరణాలయంలో బెంగాలీ అయిన పన్నాదేవద అనే గిరిజన మహిళ పనిచేస్తున్నది. ఆమెకు చెప్పాను. ఆమె బాగా ప్రయత్నం చేసి రెండువేలమందిని తెచ్చింది. ఇంత దట్టమైన అడవిలో ఇంతమంది ఉంటారా? అని ఈయన ఆశ్చర్యపోయాడు. ఇవన్నీ అంచనావేసి ఈ స్కూల్‌కు ఎంత ఖర్చయితే అంతా నేను భరిస్తాను అని అక్కడ ప్రకటన చేశాడు. అక్కడ నుంచి సౌత్ అస్సాంకు తీసుకెళ్లా. అక్కడ 500 మంది పిల్లలతో మన హాస్టల్, స్కూల్ నడుస్తున్నది. ఇవన్నీ చూసాకా చెప్పాడు, మీరు ఇంకేమీ చూపించే ప్రయత్నం చేయద్దు, మీరు ఏం చెబితే అది నేను చేస్తాను. ఏసీ విషయాలన్నీ చెప్పాను. అంటే మానసికంగా అందరూ కూడా సిద్ధంగా ఉన్నారు. అయితే దానికి కదిలించేటటువంటి వ్యవస్థ లేనినాడు, వాళ్లు దూరంగా ఉండిపోయారు. ఇవాళ మనం వాళ్లను కదిలిస్తే, చాలా చక్కని భారతీయతను నిర్మాణం చేసుకోగలిగారు.

**మీరు ఇండియా నుంచి వచ్చారా? అన్న ప్రశ్న మీకు ఎదురైందా?**

అప్పటికి రెండుమూడేళ్ల ముందే నాకు నార్త్ ఈస్ట్ బాధ్యత వచ్చింది. ఎక్కడికన్నా వెళితే మీరు ఇండియా నుండి వచ్చారా? అని అనేవారు. అంటే ఇండియా వేరు, త్రిపురవేరు. అంత భేదభావాన్ని తయారుచేసి పెట్టారు. సరే వీళ్లని భారతదేశానికి కనెక్ట్ చేయడం ఎట్లా? అని ఆలోచించి 35మంది గిరిజన నాయకులను కలిశాను. భారతదేశం ఎట్లా ఉంటుందో మీకొకసారి చూపించాలని కోరికగా ఉంది. మీరు ఒక్కపైసా ఖర్చు పెట్టుకోవద్దు, మిమ్మల్ని తీసుకెళ్లినా ధర్మశాలలు, హోటల్స్ అలాంటివి కాకుండా ఇళ్లలోనే వసతి. అప్పుడు వాళ్లకని పించింది, ఇంత గొప్ప భారతదేశ సంతానమా మనం? అంటూ ఆశ్చర్యమూ, ఆనందమూ.

వీరంతా తిరిగి వెళ్లాక పరిణామం. జమాత్య అక్కడి ఒక వర్గం. రియాంగ్ వంటిదే. జమాత్యలు క్షాత్రధర్మం కలిగిన గిరిజన జాతికి చెందిన విక్రమ్ బహద్దూర్ జమాత్య ఒక నాయకుడు. మూడు వందల గ్రామాలలో ఆయన మనుషులుంటారు. ఆ అన్ని గ్రామాలలో కాళీపూజ చేయించాడు. ఎన్ఎల్ఎఫ్‌టి వాళ్లకు కోపం వచ్చింది. ఒకచోట పూజ ఆపిస్తే మూడు వందల చోట్ల ప్రారంభించాడే, కాబట్టి చంపాలని ప్రకటించారు. విక్రమ్ బహదూర్ జమాత్యను తల తెచ్చినవారికి లక్ష రూపాయల బహుమానం ఇస్తాం అని ఎన్ఎల్ఎఫ్‌టి 'టెలిగ్రాఫ్' పత్రికలో ప్రకటన ఇచ్చింది. అతడు భయపడలేదు కానీ, అతని 26 మంది అనుయాయులను కిడ్నాప్ చేశారు. నా దగ్గరకు వచ్చి ఇప్పుడేం చేయమంటారు అన్నాడు. నీవు ఏమి చేయగలవో చెప్పు అన్నాను. ఐదు వందలమందిని వెంట తీసుకెళుతాను. వాళ్ల క్యాంప్ మీద దాడి చేసి, మా వాళ్లను వెనక్కి తెచ్చు కుంటాను అన్నాడాయన. మరి చేయి అన్నాను. ఈ ఐదు వందలమంది నా వెంట వస్తే వాళ్లకు తిండి పెట్టలేను, ఆర్థిక సహకారం ఇవ్వండి అని అన్నాడు. అపుడు అశోక్‌జీతో మాట్లాడి అతనికి కావలసిన భోజన వసతి ఏర్పాటు చేశాను. అతడు ఫిజికల్‌గా మూడొందల మందిని తీసుకెళ్లి ఆ ఎన్ఎల్ఎఫ్‌టి కార్యకర్తల తల్లిదండ్రులు ఎవరో గుర్తించి వాళ్లను చితకబాది మీ పిల్లలను చూపించండని తీసుకెళితే, ఆ క్యాంపుల మీద దాడి చేసి తన మనుషులను వెనక్కి తెచ్చుకోవడమే కాకుండా ఈ ఎన్ఎల్ఎఫ్‌టి వాళ్లలో కూడా కొద్దిమందిని వెనక్కి తీసుకొచ్చాడు.



## వేర్పాటువాదం, హిందూ వ్యతిరేకత కలసి నడిచాయా?

ఇంకొక విషయం–2001 నాటిది. అగర్తలా పట్టణంలోనే శాంతికాళీ మహారాజ్ అని ఒక స్వామి ఉన్నారు. ఆయనకు 14 ఆశ్రమాలున్నాయి. త్రిపుర, గిరిజన జాతికి చెందిన ధర్మాచార్యులు. మన అన్ని సమ్మేళనాలకు వచ్చేవారు. ఆయన ఆశ్రమానికి ఎన్ఎల్ఎఫ్‌టి (నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర, క్రిస్టియన్ మిలిటెంట్ సంస్థలు) వాళ్లు ఈయన దగ్గరకు వచ్చి మీ ఆశ్రమంలో కాళీపూజ ఆపేయాలి, మీ ఆశ్రమం మీద శిలువను నిలబెట్టాలి, నెలరోజులు సమయ మిస్తున్నాం... చేయకపోతే చంపేస్తామని చెప్పి వెళ్లారు. ఆయన మారలేదు, ఆయన కాళీపూజ చేస్తున్న సమయంలో దేవాలయం లోపలికి వచ్చి గన్‌పాయింట్ మీద కాల్చేశారు. దీనితో 35 లక్షల మంది జనాభా కలిగిన త్రిపుర మొత్తం నైతిక స్థైర్యం కోల్పోయింది. 14 ఆశ్రమాల అధిపతికే రక్షణ లేకపోతే మన గతి ఏమిటి? అన్న ప్రశ్న వచ్చింది. ఆ సమయంలో మాననీయ అశోక్ సింఘాల్‌జీ నాకు చెప్పారు – నువ్వు వెళ్లి, అక్కడ కూర్చో అని. వెళ్లాను.

కార్లు, ఏసీ ఇండ్లలో బతకాను తప్ప ఈ అడవులలో నివసించే ప్రజల గురించి తెలియదు. కండ్లు తెరిపించారు అని చెప్పి 3 ఏళ్లలో 5 కోట్లు ఖర్చు పెట్టి 20 వేలమందికి రోజూ భోజనం పెట్టడానికి అనుమతి తెచ్చాడు. అన్నట్టే దేవాలయం కట్టించాడు. వెయ్యి మంది పిల్లలకి స్కూల్ ఏర్పాటు చేశాడు. మన స్కూల్‌కి కూడా సహకారమందించడం మొదలుపెట్టాడు. ఎందుకు చెబున్నానంటే, ఆ తర్వాత అక్కడ కృష్ణభక్తి వెల్లువిరిసింది. ఆ ప్రాజెక్టు పరిసరాలలోని నలుగురు ఎమ్మెల్యేలు బీజేపీ ఎమ్మేల్యేలుగా మారిపోయారు. ఇదంతా వీరి కోసం చేయలేదు. సేవను మనం ఆధారంగా చేసుకున్నాం. ఆ సేవ ఆధ్యాత్మికతను కూడా తట్టి లేపగలిగింది. ఈ రోజు త్రిపుర బీజేపీ కిందికి వచ్చింది. ఇంద్రసేనా రెడ్డి గవర్నర్. నెలరోజుల కిందట ఆయనకు ఈ నేను తీసుకెళతానని వాళ్లకు చెప్పాను. అపుడు త్రిపురకు రైలు లేదు. గౌహతి నుంచే ప్రయాణం చేయాలి. గౌహతి టు గౌహతి సర్క్యులర్ టికెట్ తీసుకొని, మొత్తం దక్షిణ భారతం పూర్తిగా తిరిగి గౌహతి చేరుకున్నారు. ఆ సమయంలో కోటేశ్వరశర్మ గారు కూడా కొన్నిచోట్ల నాతోపాటు ఉన్నారు. పుణ్య క్షేత్రాలు, పవిత్ర చారిత్రక ప్రదేశాలు చూపించాను.

మొదటి రోజు అనుభవమేమిటంటే – వాళ్లు అంతవరకు రైలు చూడలేదు. ఏమండీ రైలు ఇంత పొడవుగా ఉంటుందా? ఇంత పొడుగు రైలు ఎవరు నడుపుతారండి? అని అడిగారు. దక్షిణాదిన సముద్రాన్ని చూశారు. ఇన్ని నీళ్లలో ఉప్పు ఎవరు కలిపారు? అని అడిగారు. రామేశ్వరం, కన్యా కుమారి, పూరీ జగన్నాథ్ వంటివన్నీ చూపిస్తూ సత్యసాయిబాబా ఆశ్రమానికి తీసుకెళ్లాను. ఎక్కడికి


దాంతో కొంత ఊపిరి వచ్చింది సమాజానికి. కానీ ఇంత చేసిన ఈ మనిషికి భద్రత ఎలా? అశోక్‌జీని అడిగాను. అద్వాణీగారితో మాట్లాడితే విక్రమ్ బహద్దూర్‌కి జడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చారు. ఆ సెక్యూరిటీ తీసుకొని మొత్తం అడవులంతా గాలించాడు. అదే సమయంలో నేనేం చేశానంటే, మన వెంబడి వచ్చిన ఈ 35 మంది సహకారం తీసుకొని ఒక సనాతన హిందూ ధర్మ సమ్మేళనం జరిపేందుకు ఏర్పాట్లు చేశాను. 18 వేలమందితో అగర్తల టౌన్‌లో అష్టబల్ మైదానంలో ఆ కార్యక్రమం జరిపాం. అశోక్‌జీ వచ్చారు. అప్పుడు గృహమంత్రిత్వ శాఖ సహాయ మంత్రి చిన్మయానంద వచ్చారు. విష్ణుకుంజ్ మహారాజ్ ఉన్నారు. అవైద్యనాథ్‌జీ అంటే ఆదిత్యనాథ్‌గారి గురువుగారు వచ్చారు. నాథ్ సంప్రదాయం సంబంధించిన గిరిజనులు ఈ ప్రాంతంలో బాగా ఉన్నారు. ఈ అవైద్యనాథ్ వస్తున్నారనగానే వాళ్లు పరుగెత్తుకొచ్చారు. తరువాత అయోధ్య సాధుసంతులు వచ్చారు. కార్యక్రమం విజయవంతంగా జరిగింది. అప్పుడు ఒక సేథ్ అని లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్నారు. ఆయన అశోక్‌జీతో మాట్లాడుతూ ఈ రోజు మేము బయటికి రాగలుగుతున్నాం. ఇంతవరకు మిలిటెంట్లు బయట మేము లోపల. ఈ రోజు మాకు ధైర్యం వచ్చింది అన్నాడు. ఎందుకు ఈ రెండు ఘటనలు చెప్పానంటే వారి జీవితం ఎలా నడిచేదో చెప్పేందుకే. ఎప్పుడైతే మనం దానిని కొంచెం మార్చే ప్రయత్నం చేశామో వాళ్లలో దేశభక్తి, ఆధ్యాత్మికత, ధార్మికత మేల్కొన్నాయి. ఇంకా అనేక రకాలుగా మార్పు తెచ్చాం. మన అనాథ శరణాలయం ఎంత పని చేసిందంటే మరొక 12 ఫీల్డ్ సెంటర్‌లను తెచ్చిపెట్టింది. మొన్న వార్షికోత్సవం జరిగితే 8 వేలమంది పాల్గొన్నారు. అంత ప్రభావితమైంది వాతావరణం.

**పిల్లలలో వచ్చిన మార్పు ఏమిటి?**

బెంగళూరు మధుపండిత్ దాస్ ఏం చేశారంటే 29 మంది రియాంగ్ గిరిజన పిల్లలని కృష్ణాష్టమికి విమానంలో బెంగళూరు ఇస్కాన్ టెంపుల్‌కు తీసుకొచ్చారు. వాళ్ల నృత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. దానికి పలు కార్పోరేట్ కంపెనీల అధిపతులను పిలిచారు. అంతా ఆశ్చర్యపోయారు. పిల్లలు కూడా ఆనందపడ్డారు. కార్యక్రమాల్లో పూర్తిగా మన ధార్మిక ఇతివృత్తాలు చూపిచారు.

**బాగుందండీ! భారతదేశం వేరు అన్న వాతావరణం నుంచి ఈ పరిస్థితి ఏర్పడిందంటే మాకే చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఒక ప్రశ్న. మిగిలిన భారతదేశంలో అయోధ్య స్ఫూర్తి చాలా స్పష్టంగా, ఘనంగా కనిపించింది. అది ఈశాన్య భారతంలో ఎట్లా ఉంది? వీహెచ్‌పీ కార్యకర్తగా మీరు అక్కడ గమనించిన మార్పు ఏమిటి?**

అయోధ్య స్ఫూర్తి అణువణువూ కనిపించింది. అక్షింతలు తీసుకొని వెళ్తున్నప్పుడు అనంతమైన సంతోషాన్ని వారు వ్యక్తం చేశారు. ధనసేకరణలో వారూ పాల్గొన్నారు. మొన్న నడిపిన స్పెషల్ రైళ్లలో అనేకమంది అయోధ్యకు వచ్చి దర్శనం చేసుకొని వెళ్లారు. మనవాళ్లు చేసిన యోజన ప్రకారం అన్ని ప్రాంతాలూ ప్రాతినిధ్యం వహించేలా చేసి, గిరిజనులకూ ఎక్కువ అవకాశం ఇచ్చారు. ఆ పెద్దలందరు వచ్చి ఆనందపడ్డారు. విక్రమ్ బహదూర్ జమాత్యకు పద్మశ్రీ పురస్కారం దక్కింది. దశాబ్దాల క్రితమే రాణి గైడిన్లు క్రైస్తవం ప్రవేశించకుండా ప్రతిఘటించింది. మూలతః ఈ భూమి దేవభూమి అని చెప్పడానికి ఇవన్నీ కారణాలు. ఇదంతా శిక్షణతో వచ్చిన హిందుత్వం కాదు. ఇది నా ధర్మం అన్న రీతిలో జనించింది. ఆ ప్రాంతంలో చక్కని వాతావరణం ఏర్పరిచింది. ఇస్కాన్ అన్ని ప్రాంతాలలోకి ప్రవేశించింది. ఇస్కానే కాదు, ఆర్ట్ ఆఫ్ లివింగ్–పండిట్ రవిశంకర్ గురూజీ, సత్యసాయిబాబా, మాతా అమృతానందమయి–దేశంలో ఎన్నిరకాల ధార్మిక సంస్థలున్నాయో, ధార్మిక పెద్దలున్నారో అందరి ప్రయాణం ఇక్కడ సక్రమంగా సాగుతోంది. ఈ ప్రయత్నం ఇంకా సాగాలి. ఇంకా అటు బర్మా నుంచి వచ్చిన రోహింగ్యా ముస్లింల ప్రవేశించే ప్రాంతాలలో పని జరగవలసి ఉంది. సరిహద్దుల రక్షణకు ప్రభుత్వం చాలా పథకాలను తయారు చేసింది. అంటే ఇవాళ అక్కడ రక్షణ ఉంది. కరీం గంజ్ అస్సాంకు దక్షిణ భాగాన ఉంది. దాని ఒకనాటి పేరు శ్రీభూమి. బరాక్ వ్యాలీ అని ఉంటుంది. ఇదే భారత్‌ను, బాంగ్లాదేశ్‌లను వేరు చేస్తుంది. బరాక్ వ్యాలీకి పక్కనే ఉన్న ఊరు శ్రీభూమి. 1947లో హిందువులు అధికంగా ఉన్నారు కాబట్టి మనకు మిగిలినా, ఇవ్వాళ 80శాతం ముస్లింలే అక్కడ. ఇప్పుడు ఆ ఊరి పేరు కరీంగంజ్. చొరబాట్లు అంత విపరీతంగా సాగుతున్నాయి. ఇప్పుడు వాటిని ఆపడానికి మన ప్రయత్నాలు నడుస్తున్నాయి. బాంగ్లాదేశ్ ప్రయత్నం దీన్ని కూడా కలిపేసుకుందా మని. అక్కడ జరిగిన ఒక చిన్న సంఘటన: అక్కడ మొత్తం టీ తోటలు. వాటి ఇద్దరు మేనేజర్లను కిడ్నాప్ చేసి తీసుకుపోయారు. యాభై లక్షలు పంపండి లేదా చంపేస్తాం అన్నారు. మనవాళ్లకి ఆ వార్త అందగానే ఐదువందలమంది కార్యకర్తలు సరిహద్దుకు వెళ్లి 'చలో బాంగ్లాదేశ్' నినాదం ఇచ్చారు. మన సైనికులు 'నో పర్మిషన్! గో బ్యాక్' అంటూ సైనిక భాషలో మాట్లాడారు. 'సరే, మేం వెళ్లిపోతాం. మిలిటెంట్లు వచ్చారు, మీరెట్లా అనుమతిచ్చారు? ఎట్లా కిడ్నాప్ జరిగింది? కాబట్టి, మేం కూడా అదే అనుమతితో వెళతాం. మా వాళ్లని తెచ్చుకుంటాం. మధ్యాహ్నం పన్నెండు గంటల్లోపల వారిద్దరూ ఆఫీసుకు వచ్చారా సరే సరి, లేదా మేం వెళ్లిపోతాం బాంగ్లాదేశ్‌లోకి. మీరేం చేయగలుగుతారు? ఫైర్ చేయగలరు. లేదా బాంబు వేస్తారు. మేం చచ్చిపోతాం. అంతేకదా, చూద్దాం. మీరేం చేస్తారో చేయండి' అనేసరికి, మన ప్రభుత్వం, బాంగ్లా ప్రభుత్వం కదిలాయి. ఆ ఇద్దరు మేనేజర్లు పన్నెండు గంటలలోపు తిరిగి వచ్చారు. అంటే ఇలాంటి పరిస్థితు లను ఎదుర్కొనవలసిన సన్నివేశాలకు కూడా మన వాళ్లు వాతావరణాన్ని తయారు చేసుకున్నారు.



ఒక్క గోవు బతకడం లేదు. గుళ్లలో దీపం లేకుండా చేశారు. ధర్మ గ్రంథం పఠించడానికి ధైర్యం లేదు. అలాంటి వాటన్నింటినీ ఇవాళ సరిచేసుకునే స్థితిలో ఉన్నాం. అదే కరీంగంజ్‌లో ఇవాళ ప్రథమ వర్ష శిక్షావర్గ (ఆర్.ఎస్.ఎస్. ట్రైనింగ్ క్యాంప్) జరిగింది అంటే, నార్త్‌ఈస్ట్ రాష్ట్రాలలో మనవాళ్లు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ సాహసంతో పని చేస్తున్నారు కాబట్టే. ఈ మధ్య 'సీల్

ప్రాజెక్టు' వచ్చింది కదా! సరిహద్దులను చూసిరమ్మని పంపగా, వారంతా చాలా విజయవంతంగా చూసి కూడా వచ్చారు. మొత్తం వాతావరణం మనకు అనుకూలంగా మారింది.

**మొత్తానికి వేర్పాటువాదం అందులో హింసావాదం, క్రైస్తవంలో తీవ్రవాదం వీటన్నింటినీ భారతీయ చింతన ఓడించగలిగింది కదా!**

తప్పనిసరిగా! తప్పనిసరిగా జరుగుతుంది. అంటే ఒక్కటి, మన సంపర్కం ఎంత పెంచగలిగితే, అంత విజయాన్ని సాధించ గలుగుతాం. అంత యంత్రాంగాన్ని మనం తయారు చేసుకోవలసిన అవసరం ఉంది. తయారవుతోంది కూడా. ప్రతి ఏటా విహెచ్‌పి ట్రైనింగ్ క్యాంపుల సంఖ్య పెరుగుతుంది. పూర్తి సమయ కార్యకర్తలు పెరుగుతున్నారు. ఏబీవీపీ, బీఎంఎస్ – ఇలా అన్ని సంస్థలు ఇక్కడ పెరుగుతున్నాయి. సంఘ శాఖలు విశిష్టంగా పెరుగుతున్నాయి. ఇంకో రెండు మూడు సంవత్సరాల్లో మన అంచనా ప్రకారం ఇంకా మంచి విజయాన్ని సాధించ గలుగుతాం. అది మనకున్న విశ్వాసం.

**మణిపూర్ అసలు వాస్తవాలేమిటో తెలియదు కానీ, ఈశాన్యంలో ఒక సమస్య పరిష్కారం కాకుండా ఉండిపోవడం అన్నది వీహెచ్‌పీ ఎట్లా చూస్తున్నది?**

మైతేయీలంటే మైదానంలో ఉండే కృష్ణభక్తులు లేదా వైష్ణవులు. మణిపూర్‌లో తొమ్మిది జిల్లాలుంటాయి. గిరిజనులు నివసించే ఆరు జిల్లాలు కొండ ప్రాంతాల్లో ఉంటాయి. తౌబల్, సేనాపతి, జీరిబామ్ అనే మూడు జిల్లాలు మైదాన ప్రాంతంలో ఉంటాయి. అయితే వీళ్ల సంఖ్య పెరిగితే అటు గిరిజన ప్రాంతాలలోకి వెళ్లాల్సి వస్తుంది. ఆ మైదానప్రాంతమే అలాంటిది. దీనితో ఆ గిరిజనులని ఎట్లా ఎగదోశారు అంటే, ఇక్కడున్నవాళ్లు ఎవరూ కూడా అక్కడికి రాకూడదు అనే పద్ధతిలో వేర్పాటువాదాన్ని పెంచిపోషించిన పరిస్థితి, అటువైపు బర్మాలో ఉన్న క్రిస్టియానిటీ కానీ, అవతల ఉన్న చైనా ప్రేరిత వాతావరణం కానీ మన దేశాన్ని ప్రశాంతంగా ఉంచకుండా చేసేందుకే. అందులో ఇది కూడా ఒకటి. కాబట్టి, ఆ రకంగా ఎవరైతే ప్రవేశించారో ఆ ప్రాంతంలో కొద్దిమంది వారిని చంపేయడానికి చూస్తుంటారు. దీనికి కాంగ్రెస్ కొంత ప్రాణం పోసిందనే చెప్పాలి. ఏదైతేనేం మనవాళ్లు కనిపెట్టారు, దీనిపై సీరియస్‌గా యాక్షన్ తీసుకొని పరిస్థితిని కంట్రోల్ చేశారు. అవుతుంది కూడా. ఇక్కడ మీరు విజయం సాధించలేరని చెప్పడం కోసం చేస్తున్న కొన్ని దుర్మార్గాలు. ఇవి ఎంతో కాలం కొనసాగవు. ఎందుకంటే, కృష్ణభక్తి అంటే వైష్ణవ సంప్రదాయం శక్తిమంతమైంది. అంతకు ముందు మణిపూర్‌లోకి పోవాలంటే ఇన్నర్‌లేన్ పర్మిట్ అవసరం. సుమారు 19 మిలిటెంట్ సంస్థలు పని చేసేవి. మేం ప్రయాణం చేసేటప్పుడు, బస్సులో పోతుంటే ఎవరు, ఎప్పుడు వచ్చి ఆపుతారో తెలియదు. ఒక మిలిటెంటు వచ్చి బస్సు ఆపాడు అనుకోండి, వాడికి అంతో ఇంతో ఇవ్వాలి. పోనీ అంతటితో ఆగదు. మళ్లీ ఎవడొస్తాడో తెలియదు. ఒక్కొక్కసారి రాత్రిపూట ఎక్కడాపుతారో తెలియదు. మేం బిస్కెట్లు, బ్రెడ్డు అలాంటివన్నీ సంచీలో వేసుకొని పోవాల్సి వస్తుంది. అంత భయంకర పరిస్థితులు ముందు ఉన్నాయి. అవి ఇవాళ లేవు. మిలిటెన్సీ అనేది బహుశ 90 శాతం అంతమైంది. అయినా, కొన్ని అవశేషాలు ఉంటాయి కదా, వాటి కారణంగా ఇలా జరుగుతోంది. అతి కొద్ది సమయంలోనే అది మన దారికి వస్తుంది.

– జాగృతి డెస్క్

**22, 23, 24 జనవరి, 1966న ప్రపంచ హిందూ సమ్మేళనం ప్రయాగలో జరిగింది. మౌని అమావాస్య కుంభమేళా సంరంభం మధ్య జరిగిన ఈ సమ్మేళనానికి ఉన్న మరొక విశిష్టత– చరిత్రలో హర్షవర్ధనుడు నిర్వహించిన తరువాత మళ్లీ గురూజీ ప్రేరణతో 20వ శతాబ్దంలో ఇంతటి సమ్మేళనం జరిగింది. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు; ద్వారక నుంచి బర్మా వరకు ప్రతినిధులు హాజరయ్యారు. నాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ విశ్వనాథ్‌దాస్, బిహార్ గవర్నర్ అనంతశయనం అయ్యంగార్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ కైలాస్‌నాథ్ కట్జు, నేపాల్ ప్రధాని తులసిగిరి హాజరయ్యారు.**

మహా సమ్మేళనంలో హృదయాలను కదిలించే తీరులో వినిపించిన ప్రసంగాలలో పూజ్యశ్రీ గురూజీ ముగింపు ప్రసంగం ఒకటి. వారిలా అన్నారు.


"నేనొక సామాన్య స్వయంసేవకుడను. నా పని ఈ మహాసమ్మేళనపు ఏర్పాటుకు సేవ చేయడం. అయితే జగద్గురువుల ఆదేశం మేరకు నేనిక్కడ నిలబడ్డాను.

"విశ్వహిందూపరిషత్ సంకల్పం భగవదిచ్ఛతో జరిగినట్టిదని నా విశ్వాసం. ఒకే సమయంలో అనేకులకు కల్గిన సంకల్పమిది. శ్రీ ఆప్టే రెండు మూడేండ్ల క్రితం తన ఈ ఆలోచనను పత్రికలలో వ్రాశారు. స్వామి చిన్మయానంద కూడా అవే ఆలోచనలు వ్యక్తం చేశారు. మరి అనేకులు కూడా అనేక సందర్భాలలో, అనేక విధాలుగా ఈ కోరికను వ్యక్తం జేశారు. హిందూ మహాసభవారు కూడా ఈ ప్రయత్నం చేశారు. నాడు నా దగ్గరకు వచ్చి నా సహకారం కూడా కోరారు. హిందూ సమాజోద్ధరణకు జరిగే కార్యకలాపాలలో నా సహకారం సర్వదా ఉం టుందని, అయితే ఈ పని రాజకీయ దళాలకు అతీతంగా జరగాలని,

# ఈ వెలుగునిక

సమాజంలోని ఉత్తమ పురుషుల, ప్రముఖుల సమితి ద్వారా ఇది చేయడం వాంఛనీయమని సూచించాను. ఇదే అభిలాష అన్యుల ముందు కూడా వ్యక్తం చేశాను. ముందు పరస్పరం ఆలోచనలు పంచుకున్నాం. తాత్కాలికాధ్యక్షునిగా ఉండవలసిందని స్వామి చిన్మయానంద ను కోరాం. బృహత్సమ్మేళనం ఒకటి – ఈ తీర్థరాజంలో, ఈ పవిత్ర సమయంలో జరగాలని నిర్ణయించుకున్నాం. ఆయా నిర్ణయాల ఫల స్వరూపం ఈ మహా సమ్మేళనం. ఈ రెండున్నర రోజులు తమ జీవితంలో మహత్తరమైనవిగా ఇక్కడికి విచ్చేసిన ప్రతి వారూ మనసులలో భద్రపరచుకోదగినదిగా, ఎందరో మహానుభావుల దర్శనం ఒకే వేదిక మీద జరుగుతున్నది. వారి పవిత్ర ఏకతా సందేశం వినిపించింది. ఎందరో మహానుభావులు ఇందుకు సహకరించారు. ఇక్కడికి రాలేకపోయిన శ్రీ మున్షీ, శ్రీ సి.పి.రామస్వామి అయ్యరు ప్రభృతులు ఎంతో కృషి చేశారు. ద్వారకా పీఠాధిపతులు స్వయంగా మార్గదర్శనం చేశారు. స్వయంగా





హిందూత్వ కణాలుగా రూపొందాలి. అగ్నికణం తానున్న ప్రతిచోట తన తేజస్సును విస్తరింపజేసినట్లు, మనం హిందూత్వపు కాంతులను ఎక్కడున్నా వెదజల్లగలగాలి. ఇందుకు ఎంతో ఆత్మవిశ్వాసం కావాలి. ఎంతో తేజస్సు కావాలి. ప్రబల వాతావరణం కావాలి. సంఘటన కావాలి. ఇది ఒక వ్యక్తివల్ల జరిగేది కాదు, సమష్టి కృషి వల్ల సిద్ధించాలి. నేను హిందువును, హిందూస్థానం నా ధర్మభూమి అని నిర్భయంగా ప్రకటించుకొనగలగాలి. మనకు అత్యంత పూజనీయమైనది గోమాత. దాని హత్యకాండను ఈ దేశంలో ఆపలేని దుస్థితిలో మనం ఉన్నాం. మన ఆత్మవిశ్వాసానికి మన ఈ మాతృభూమి, ధర్మభూమి, కర్మభూమి ఆధారం కావాలి.

"మనది మతాంతరీకరణ సంప్రదాయం కాదు. సర్వవిధములైన ఆరాధనా పద్ధతులను ఆదరించే సంప్రదాయం మనది. క్రైస్తవులు, ముస్లింలు మతాంతరీకరణ చేస్తారు. స్వీయ మత ధర్మాల విలువను గురించి విశ్వాసం చాలక తమ జనాభాను పెంచుకునే ప్రయత్నం ఈ మతాంతరీకరణ

కొందరన్నారు. వేదాలలో అనేక ఉపాసనా రీతులను సూచించారు. సత్వ రజస్తమోగుణాలతో కూడిన మానవాళికి వారి వారి ప్రవృత్తులకు తగిన సందేశాలు, ఉపాసనారీతులను సూచించారు. వాటి ఆధారంగా స్వీకరించిన వాటిలో జైనం ఒకటి. జైనానుశాసనం అందుకు అనుగుణంగా ఉంటుంది. ఒక జైనముని ఈ విషయం నాతో ప్రస్తావిస్తూ 'హిందువునని అంగీకరించనివారు జైనులు మాత్రం ఎలా కాగల్గుతారు?' అన్నారు. నాకెంతో ఆనందం వేసింది. ఈ సామరస్యానికి, సమన్వయానికి మనం కృషిచేయాలి. ఇదే నా ప్రార్థన. నా గట్టి మద్దతు

# సర్వత్రా ప్రసరింపజేద్దాం

అనేక సమావేశాలకు విచ్చేశారు.

"మన కార్యక్రమం ధర్మాన్ని క్రోడీకరించడం కాదు. మన ధర్మం ఈశ్వర ప్రసాదం, దీని పరివర్తనం కల్యాణకారకం అని భావించాం. మన వైయక్తిక సామాజిక జీవనంలో ఈ విశిష్టధర్మాన్ని నిలుపుకోవడం కల్యాణ కారకం. స్వతః సంక్రమించిన ధర్మాన్ని విడువకుండా ఆధునిక కాలంలో సమన్వయించుకొని మనం జీవించాలి. అనేక కారణాలవల్ల మనలో ఆత్మవిశ్వాసం దెబ్బతిన్నది. ఆత్మనూన్యనత (Inferiority Complex) పెరిగింది. దీనిని పారద్రోలుకోవాలి.

విదేశాలలో ఉన్న హిందువులకు, స్వదేశంలో ఉన్నా ధర్మం అందనివారికి మనం అందించాలి. ఇందుకు అనుగుణమైన తీర్మానం కూడా సమ్మేళనంలో వచ్చింది. విదేశాలలో ఉన్న హిందువులలో కూడా హిందూత్వనిష్ట చాలా ఎక్కువగా ఉన్నది. అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఈ విషయమై ఎంతో జాగృతి కల్గుతున్నది. మనలో ఆత్మనూన్యత ప్రబలితే మనం చేయగలిగిందేమి ఉంటుంది? ఇక్కడ మనం స్వభాషలో మాట్లాడడానికే లజ్జ చెందే స్థితి ఉంటే, అక్కడ ఉన్న హిందువులు స్వధర్మాన్ని ఎలా ప్రకటించగలరు? ఈ దుస్థితిని మనం విదిలించి వేసుకోవాలి. మనమంతా లేమోననిపిస్తుంది. క్రీస్తు దైవకార్య నిర్వహణ కోసం వచ్చారుగాని వినాశనం కోసం రాలేదని చెప్పారు. కాని క్రైస్తవులు మాత్రం సర్వత్రా ఉన్నదాన్ని విధ్వంసం చేసేందుకే యత్నించడం కనిపిస్తుంది. అందుకనే కాబోలు ఒకరు "ప్రపంచంలో ఉన్నది ఒకే ఒక క్రైస్తవుడు. ఆయన శిలువ మీద మరణించారు" అన్నారు. నన్నడిగితే అతడు కూడా క్రైస్తవుడు కాదు, యూదు జాతీయుడాతడు అన్నాను. ఏమైనా హిందూత్వం నుండి మానవాళిని దూరం చేసే ప్రయత్నం దైవకార్య నిర్వహణ కాజాలదు. దాని నుండి హిందువులను కాపాడుకోవాలి. సర్వ సంగ్రాహకమైన ఈ సనాతన ధర్మభావాన్ని పరిరక్షించుకోవాలి. అజ్ఞానంవల్లగాని, మరొక కారణం వల్లగాని వంచితులైనవారిని మనం పునరుద్ధరించుకోవాలి. సనాతన ధర్మం అంటే ఏవేవో సంకుచితార్థాల్లో చిత్రిస్తున్నారు కొందరు. సర్వదా నిలిచియుండే ధర్మం సనాతన ధర్మం. గతంలోను, ప్రస్తుతంలోను, భవిష్యత్తులోనూ నిలచి ఉండే ధర్మాన్నే మనం సనాతన ధర్మం అంటాం. ఆ అర్థంలోనే నేనీ మాటను వాడుతాను.

"మనమెన్ని పంథాలలో జీవిస్తున్నామో అందరం స్ఫూర్తిని ఈ సనాతన ధర్మం నుండే పొందుతున్నాం. జైనులు మున్నగువారు దీనికి చెందరని ఇందుకే. ఈ సమ్మేళనం మన చరిత్రలో స్వరాక్షరాలతో లిఖించదగినది. అన్ని సంప్రదాయాలు కలసికట్టుగా ఉన్నాయని ప్రకటించే సమయమిది. ఇది మన సౌభాగ్యం. తరతరాలుగా నిద్రిస్తున్న మన జాతి మేల్కొంటోంది. ఇక హైందవ నికేతనం సమస్త విశ్వంలో, గగన తలాన సమున్నతంగా ఎగురుతుంది. వివేకానందుడు ప్రకటించిన ఈ ఆశ ఫలించే రోజు వస్తుంది. ఇందుకు సందేహం ఎంత మాత్రం లేదు.


"అయితే ఇలా అని సంతృప్తి పడితే చాలదు. ఇక కృషి ప్రారంభం కావాలి. సద్గుణసంపన్న, శీలసంపన్న, అనుశాసన యుక్త సంఘటన మన యశస్సుకు కారణం అవుతుంది. ఈ భావనను ప్రబలంగా హృదయాలలో పదిలపరచుకొని, ఏకసూత్రబద్ధులమై దేశం నలుమూలలకు, జగత్తులోని మూలములకు మనం చేరాలి. పురోగమ నిశ్చయంతో కృషిచేయాలి. ఇది ముగింపు కాదు. ఇది ప్రారంభం.

''విశ్వహిందూపరిషత్ నిరంతరంగా దృఢతరమయ్యేందుకు అందరం కలిసి కృషిచేద్దామని మాత్రం విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను" అని ముగించారు శ్రీ గురూజీ.

– జాగృతి 31.1.1966

# ప్రపంచ హిందువులలో

**కుంభమేళా సందర్భంగా 21,22,23 జనవరి 1966 తేదీలలో ప్రయాగలో విశ్వహిందూపరిషత్తు సమ్మేళనం జరిగింది. ఇది ప్రపంచ హిందూ ప్రతినిధుల సమ్మేళనం. దీని నుండి విశ్వహిందూ అనే శాశ్వత సంస్థ ఆవిర్భవిస్తుంది. హిందూత్వ రక్షణకు, పరిపోషణ పరివ్యాప్తులకు ఇది పనిచేస్తున్నది.**



ప్రయాగ సమ్మేళనంలో ఒక ప్రవేశ ద్వారం, ప్రాంగణంలో వివేకానంద ప్రతిమ


హిందూమతం అంతస్సారం కలిగినదవడం చేత, దీనికి 'సనాతన ధర్మం' పర్యాయ పదం కావడం చేత ఇది ఎప్పుడూ నాశనం చెందదని, దీని రక్షణ పోషణలకు ప్రయత్నమక్కరలేదని కొందరు భావిస్తున్నారు. ఇది ప్రమాదభరితమైన భావం. ఎంత గొప్ప మతమయినా ప్రయత్నపూర్వకంగా వ్యాప్తి చెంది, మతాంతరముల చేత దెబ్బతినవచ్చునని చరిత్ర సాక్ష్యమిస్తున్నది. సనాతనమనగా నెన్నటికిని నిలచియుండు మతమని యర్థం కాదు, శాశ్వత సత్యములతో కూడిన మతమని అర్థం.

ప్రయత్నపూర్వకముగా మహానుభావులు నిలబెట్టుటవలననే యీ మత మింతకాలము నిలచినది. అయిదువేల సంవత్సరముల క్రిందట వేదవ్యాసులు మహాభారతమును, అష్టాదశ పురాణములను రచించియుండనిచో నీసరికీమత మేమయియుండెడిదో చెప్పజాలము. అదేవిధముగా 14వ శతాబ్దిలో మాధవ విద్యారణ్యులు హిందూ రక్షణమునకై విజయనగర రాజ్యమును స్థాపించి యుండనిచో దక్షిణాపథమున నీ మతమే స్థితిలో నుండెడిదో చెప్పజాలము.

నేడు కూడ బహుముఖ కృషివలననే యీ మతమును పరిరక్షించుకొనవలసిన పరిస్థితి యేర్పడినది. ప్రయత్నమే జరుగనిచో హిందూ మతము నామమాత్రమై పోవు స్థితి ఏర్పడినది. హిందువులలో తాము హిందువులమను చైతన్యమే తగ్గిపోవుచున్నది. ప్రజలలో రాజకీయ చైతన్యము ప్రబలుచున్నంతగా పారమార్థిక చింత, ధార్మిక దృష్టి ప్రబలుట లేదు. ధర్మార్థ కామములలో, అర్థకామ ములే ప్రాబల్యము నొందుచున్నవి. వేదములలోను, ఇతర పవిత్ర హిందూ గ్రంథములలోను నిర్దేశింప బడిన జీవిత విధానమునకు హిందువులు క్రమముగా దూరమైపోవుచున్నారు. దేవ పూజాది నిత్య కర్మానుష్ఠానము, గ్రహణ, సంక్రమణాది నైమిత్తిక కర్మాచరణము హిందువులలో అదృశ్యమై పోవుచున్నవి. సంప్రదాయములను మతాచారము లను నిలబెట్టుటకు ముఖ్య సాధనము పరంపరాగత కుటుంబ జీవితవిధానమై యుండగా ఆధునిక యుగములో యువతీయువకుల సాంప్రదాయక కుటుంబ జీవితమునకు దూరమై ఏ పారిశ్రామిక నగరములోనో, నవసభ్యతామయమైన ఔద్యోగిక పరిసరములలోనో నివసించుచుండుటచే వారికి మత విశ్వాసములుకాని, ఆచారానుష్ఠానములు కాని పట్టుబడుటలేదు. మతమననదియే వారి దృష్టికి వచ్చుట లేదు. అన్యమత ప్రచార ప్రలోభనములకు లోనయి స్వమతము త్యజించు హిందువుల సంఖ్య పెరుగుచున్నది. అనేక కారణములచేత వైదేశిక భావప్రభావితులైన హిందువులు తమ ధర్మము ననుష్ఠించుటకు కూడ లజ్జించు పరిస్థితి ఏర్పడినది.

సమాజోద్ధరణ దృష్టి గల ధార్మికులు దీనినంతను సాక్షిమాత్రులుగా చూచుచుండజాలరు. హిందువు లలో మతచైతన్యమును రేకెత్తించుటకు ఆధునిక పద్ధతిలో నొక ప్రచార ప్రబోధ విధానమును నెలకొల్పునుట కట్టివారు తలపెట్టుట సహజము. అట్టి తలంపునకు ఫలితముగా నావిర్భవించుచున్నది విశ్వహిందూ పరిషత్తు. చిన్న చిన్న సంస్థలెన్నియైనను ఈ కార్యమునకు పూనుకొనవచ్చును గాని ఈ బాధ్యతను ప్రధానముగా విశ్వవ్యాప్తమయిన యొక బృహత్సంస్థ వహింపవలసియున్నది.

"విశ్వహిందూపరిషత్తు"లోని హిందూ శబ్దమును గురించి యొక మాట చెప్పవలసియున్నది. భారతదేశములో పుట్టిన మత సంప్రదాయము లన్నియు హిందు శబ్ద వాద్యములే యని పరిషన్నియమావళిలో కలదు. శ్రుతి స్మృతీతిహాస పురాణ సదాచార నిబద్ధమైన మతమునకు హిందూ మతమను పేరు ప్రపంచమందంతటను ప్రసిద్ధమై యున్నది. కాని గత శతాబ్దములో ఆర్యసమాజము శ్రుతిని మాత్రము ప్రమాణముగా తీసికొని బయలుదేరినను ఆదియు హిందూమతముగానే పరిగణింపబడినది. అంతకు కొంచెము పూర్వము బయలుదేరిన బ్రహ్మ సమాజము ఉపనిషత్తులను పరమ ప్రమాణముగా నంగీకరింపకపోయినను ఉపనిషత్తులు ముఖ్యాధారముగా విలసిల్లినదగుటచే నదియు హిందూమతములో భాగముగానే యెంచబడుచున్నది. జైన బౌద్ధ సిక్కు మతములు హిందూ మతము కంటే భిన్నములను వ్యవహార మెంత నిరూఢముగా నున్నను కొన్ని కారణములచే నవియు హిందూ మత శాఖలుగానే పరిగ్రహింప బడుచున్నవి, హిందూ మతములోని కర్మ పునర్జన్మ సిద్ధాంతముల నీ మూడు మతములను గూడ నంగీకరించును. జైన దేవాలయములలో తీర్థంకరు లతోబాటు శివ విష్ణ్వాది దేవతలు పూజింపబడుదురు. హిందూ దేవాలయములలోని షోడశోపచార పద్ధతి పూజయే ఇచ్చటను జరుగును. అట్లే బౌద్ధాలయము లందు హిందూ దేవతలకు పూజ జరుగును. బుద్ధుడంత యున్నత స్థితి నొందుటకు కారణభూత మైనది హిందూ సాధన విధానమే. శమదమాదులు, భూత దయ, మాతృ, పితృభక్తి మున్నగు బౌద్ధ బోధలు సనాతన సంప్రదాయములో ఉన్నవే కాని క్రొత్తవి కావు. ఇట్టి అనేక కారణముల చేత జైనబౌద్ధములు హిందూమత శాఖలుగానే పరిగణింపబడుచున్నవి. శిక్కులు రామకృష్ణాద్యవ తారములను విశ్వసింతురు. హిందూ మత రక్షణము కొరకే తాను సిక్కుమతమును స్థాపించు చున్నట్లు గురునానక్ చెప్పియుండెను.



**జటావల్లభుల పురుషోత్తం**

# ఆత్మవిశ్వాసం నింపాలి!

ఇట్లు హిందూమత శబ్దము సంకుచితార్థమున వర్ణాశ్రమ ధర్మపరమేయైనను వ్యాపకార్థమున నీ సంప్రదాయముల నన్నింటిని సంగ్రహించునదిగా నున్నది. లోకములో ననేక శబ్దము లిట్టి యుభయార్థ ములలో వాడబడుచున్నవి. ఏ సంస్థ నిమావళిలో నైనను ఒక శబ్దమునకు నిర్వచనమీయబడి యున్నచో నైఘంటుకార్థముతో గాని, ఉత్పత్త్యర్థముతోకాని నిమిత్తము లేకుండా నాయర్థములోనే యా పదమును గ్రహింపవలయుననునది న్యాయశాస్త్ర నియమము కావున నీ సందర్భమున హిందూ పదము అర్థమును గురించి వివాదమున కవకాశము లేదు.

ఈ సంప్రదాయములకు చెందిన వారికెల్లరకు విశేషముగా సాంస్కృతికైక్యము కన్పడుచున్నది. ఇవన్నియు సంస్కృత సంస్కృతిపై నాధారపడి యున్నది. క్రొత్తలో బౌద్ధము పాళీని హెచ్చుగా స్వీకరించినను క్రమక్రమంగా సంస్కృతములోనే బౌద్ధ వాఙ్మయము విలసిల్లినది. న్యాయ వైశేషిక శాస్త్రములు జైన, బౌద్ధులచే బహు విధముల పెంపొందించ బడినవి.

ధర్మ సంస్కృతి వేదాంత విషయములలో నీ వివిధ వర్గములకు చెందిన హిందువులు సమిష్టి కృషి నొనర్చి యాత్మరక్షణమును, వికాసమును పొందవలసి యున్నది. హిందుత్వ సంక్షేమమునకై వీరందరు కలియుటయనగా తమకున్న వ్యక్తిత్వమును వీడుకొనుట కాదు. వీరెల్లరు తమ ప్రత్యేక ధర్మముల ననుష్ఠించుకొనుచు సమష్టి క్షేమమునకై కృషి సలువలసి యున్నది. ఈ హిందూ సంఘటనము పరిషల్లక్ష్యములలో నొకటిగానున్నది.

భారతదేశమునకు బయట కూడా ఈ ఉద్యమము సాగవలసియున్నది. మారిషస్, ఫిజి మున్నగు దీవులలోను, ట్రాన్సువాల్, కెన్యా మున్నగు దేశములలోను సుమారు ఒకటిన్నర కోట్లు హిందువులు, బౌద్ధులుకానివారు నివసించుచున్నారు. కొన్ని తరముల నుండి వారచటనున్నారు. అన్యమత భూయిష్టములయిన యా ప్రదేశములలో నత్యల్ప సంఖ్యాకులుగానున్న యా హిందువులు ఇంతవరకు స్వమతమును వీడక యంటిపెట్టుకొని యున్నందుల కెంతయు నభినందనీయులు. కాని యాదేశములలో వారికి హిందూత్వమెంత వరకు నిలబడియుండునని సందేహము. కర్మకాండ చేయించుటకు పురోహితులు లేక, రామాయణ భారత పురాణాది ప్రవచనమున కవకాశములేక, దేవాలయాది సాధనలు లేక చిరకాలము మత వాతావరణమును నిలబెట్టుకొనుట సాధ్యము కాదు. కావున విదేశములలోని హిందువుల కీయవకాశములనన్నింటిని గల్గించుటకును భారతీయ హిందువులతో నిరంతర సంపర్కము నిలబెట్టుకొనుటకును విశ్వపరిషత్తు కృషి సలువవలసియున్నది.

ఈ సైన్సు యుగములో మతము మన దృష్టి నాకర్షించ నక్కరలేదను వారు కూడా హిందువులలో కలరు. సైన్సులో మనకంటే గొప్పవారగు పాశ్చాత్యులకే లేని ఈ విపరీత భావము మనకుండుట యాశ్చర్యము. మతములలోని కెల్ల హెచ్చుగా సైన్సు విజ్ఞానమున కనుకూలమయి నట్టియు, సైన్సును మించిన విజ్ఞానము గలిగినట్టియు హిందూమతములోని వారేయిట్లు భావించుట మరింత వింత. ఇట్టి విపరీత మానసిక పరిస్థితి హిందువులకు గల్గుటకు కారణములు చరిత్రకములు, స్వీయమతస్థులను పరమతస్థులు కల్లబొల్లి మాటలు చెప్పి మాయలో వేసి మతవర్తితులను గావించు చున్నను చీమకుట్టినంత బాధయైన చెందక, చెందినను పరమతస్థుల వాదములను ఖండించు ధైర్యములేక, ఖండించుట సభ్యత కూడ కాదను విపరీతమైన తామస ధోరణిలో పడి హిందువులు ప్రపంచము మొత్తము మీదనే యొక విచిత్రమైన జాతిగా మారిపోయినారు. అట్టిచో నితర మతస్థులకు స్వమతమును గూర్చి నచ్చచెప్పి వారిని హిందూ మతాభిముఖులనుగా చేసికొను ప్రవృత్తివారికి లేదనుటలో నాశ్చర్యమేమి?

ఇట్లు నిస్తేజమైపోయిన హిందూ సమాజములో ఆత్మగౌరవమును, ఆత్మవిశ్వాసమును గల్గింపవలసిన బాధ్యత విశ్వహిందూపరిషత్తుపై నుండును.

హిందూ జీవిత విధానముపై గౌరవ విశ్వాసములుగలవారు భారతీయేతరలకు చెందిన వారిలో కూడా నున్నారు. వారందరును విశ్వహిందూ పరిషత్తులో చేరుట కర్హులు. భగవంతునే రూపములో నైనను, ఏ నామముతోనైనను, ఏ విధముగానైనను ఆరాధింపవచ్చునను విశాలభావము గలవారి సంఖ్య నేడు క్రైస్తవ మతస్థులలోను, ఇతర మతస్థులలోను పెరుగుచున్నది. ఆధునిక సభ్యతలో ముఖ్యాంగ మయిన పరమత సహనము పెరుగుచున్న కొలదియు హిందూ మతములోని పరమేశ్వర భావనకు విజయము కల్గుతున్నట్లే భావింపవచ్చును. హిందూమతములో ప్రధానాంశములయిన కర్మపునర్జన్మ సిద్ధాంతములు క్రమక్రమముగా సర్వ మతస్థులను ఆకర్షించుచున్నవి.

ముఖ్యంగా మేధావులు వీనిని అంగీకరించు చున్నారు. అట్లే అహింసను గురించిన హిందూమత సిద్ధాంతములును వ్యాపించుచున్నవి. సర్వప్రాణులన్న పవిత్ర భావముతో చూడవలయునను హిందూమత సిద్ధాంతము నేడు ప్రపంచ వ్యాప్తి నొందుచున్నది. హిందువులుగానే మారిపోయిన సోదరి నివేదిత, అనిబిసెంటు మున్నగు వారి మాటనటుంచి ఎమర్సన్, ఫ్రాయిడ్, థొరూ, ఇలియట్, సోమర్ సెట్‌మాం, మున్నగు రచయితలును డాగ్ హేమర్షెల్డ్, కెన్యెట్టా మున్నగు రాజకీయ ధురీణులును, హెగెల్, షోపెన్ హూవర్ మున్నగు తాత్వికులును భారతీయ భావోద్దీపితులై ప్రపంచ ప్రశస్తిని గాంచిరి. హిందూ మత భావములు ప్రపంచములో వ్యాపించుచున్న కొలదియు తదనుయాయుల సంఖ్య పెరుగక తప్పదు.

ఇంతవరకు మేధావులే యిట్లు గణనీయమైన హిందూత్వమును స్వీకరించుచున్నారు. విశ్వహిందూ పరిషత్తు ప్రపంచములోని జన సామాన్యమును కూడా నీరీతిగా హిందూ భావోద్దీపితము చేయవలసి యున్నది. హిందువుల హితమునకేకాక జగత్కల్యాణ మునకే విశ్వహిందూ పరిషత్తు తోడ్పడగలదు.

– జాగృతి 26.1.1966

హిందూ జీవిత విధానముపై గౌరవ విశ్వాసములుగలవారు భారతీయేతరలకు చెందిన వారిలో కూడా నున్నారు. వారందరును విశ్వహిందూ పరిషత్తులో చేరుట కర్హులు. భగవంతునే రూపములో నైనను, ఏ నామముతోనైనను, ఏ విధముగానైనను ఆరాధింపవచ్చునను విశాలభావము గలవారి సంఖ్య నేడు క్రైస్తవ మతస్థులలోను, ఇతర మతస్థులలోను పెరుగుచున్నది. ఆధునిక సభ్యతలో ముఖ్యాంగ మయిన పరమత సహనము పెరుగుచున్న కొలదియు హిందూ మతములోని పరమేశ్వర భావనకు విజయము కల్గుతున్నట్లే భావింపవచ్చును.

# 'విశ్వహిందూ' గురుజన

ప్రయాగలో 22 జనవరి 1966న జరిగిని విశ్వహిందూపరిషత్ గురుజన సమావేశం హిందూ సమాజ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది. పైగా పన్నెండు ఏళ్లకు ఒకసారి వచ్చే కుంభమేళా సందర్భం. 'సమస్త సంప్రదాయ గురువర్యులు ఒక్కచోట చేరి జాతికి దర్శనమిచ్చి,మార్గదర్శనం చేసిన అపూర్వ సంఘటన. వివిధ పంథాలు, సంప్రదాయాలకు చెందిన సమస్త హిందూ సమాజం మొదటిసారిగా ఒకే వేదికను పంచుకొని ఐక్యతా సాక్షాత్కారం పొందిన పర్వదినం' అని పూజ్య గురూజీ అభివర్ణించారు. విశ్వహిందూ పరిషత్ రూపంలో 'కదిలింది జగన్నాథ రథం' అని వ్యాఖ్యానించారు.



డిసెంబర్ 10, 1965న ఢిల్లీలో జరిగిన విశ్వహిందూ ధర్మ సమ్మేళనంలో పాల్గొన్న ధ్వారకా పీఠాధిపతి శ్రీ శంకరాచార్యులు, నాటి రాష్ట్రపతి డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

రాజకీయ స్వార్థాల వల్ల హిందువులలోని వివిధ వర్గాలలో ఉత్పన్నమైన విఘటన ప్రవృత్తును నశింపచేసి, వారిని తిరిగి సంఘటితం చేయాలని పూరి గోవర్ధన పీఠ జగద్గురువులు శ్రీ శంకరాచార్య స్వామి నిరంజన తీర్థ మహారాజ్ మార్గదర్శనం చేశారు. హిందూధర్మం ప్రపంచమంతటా ఏదో ఒక రూపంలో వ్యాపించి ఉన్నది. ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజలలో రంగులో, రూపంలో, సంస్కృతిలో, ఆచార వ్యవహారాలలో, వేషభాషలలో, ఆహార విహారాలలో, భిన్నత్వం ఉన్నప్పటికీ సూక్ష్మంగా పరిశీలిస్తే, వారందరి మూల సంస్కృతి భారతీయతని తెలుస్తున్నదని వివరించారు. డిసెంబర్ 9, 1965 నుంచి నాలుగు రోజుల పాటు జరిగిన ఢిల్లీ విశ్వ హిందూ ధర్మ సమ్మేళనంలో స్వామీజీ, ప్రపంచంలోని పీఠాధిపతులు స్పష్టం చేశారు. మన ధర్మాన్ని యథాతథంగా అమలు చేయవలసిన అవసరం ఉన్నదే కానీ దానిని సవరించే పని, క్రోడీకరించే పని అవసరం లేదని అన్నారు. నేడొక దోమ మనపై రాజనైతికంగా యుద్ధం చేస్తోందని, అది మన నుంచి విడిపోయిన చిన్న రాజ్యమని వ్యాఖ్యానించారు. మనలో హిందూ ధర్మం, అందులో అంగమై క్షాత్రధర్మం లోపించడం వల్ల అది మనతో ఇలా పోరాడగలుగుతున్నదని అన్నారు..

### ప్రపంచ శాంతికి హిందూ ధర్మమే...

హిందూ ధర్మం ఒక్కటే ప్రపంచానికి శాంతిని ప్రసాదించగలుగుతుందని, మానవాళి సుఖాన్ని, అభ్యుదయాన్ని, వైభవాన్ని కాంక్షించే మతం హిందూమతమని ద్వారకా శారదాపీఠ జగద్గురువులు ప్రముఖ మతాలపై భారతీయ వేదాంతం, ప్రభావాన్ని విశదీకరిస్తూ, నేటి ప్రపంచం కేవలం అర్థం (సంపద) కోసం శ్రమిస్తోందని అన్నారు. 'మనం అర్థాన్ని ఉపేక్షిస్తే ప్రపంచ జాతులలో మనం వెనకబడి పోవడం నిస్సంశయం. మన ధార్మిక, సాంస్కృతి పరంపరను అవిచ్ఛన్నంగా కొనసాగించడానికి మన వ్యక్తిగత, సామాజిక జీవనంలోని ధర్మ,అర్థ, కామ, మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలను సమన్వయం చేయడానికి నిరంతరం ప్రయత్నించవలసి ఉన్నది' అని జాగృత పరిచారు.

### హిందూధర్మం ఈశ్వరీయం

హిందూధర్మం ఈశ్వరీయమని, దీనిని మానవులు క్రోడీకరించతగదని పూరీ గోవర్ధన శ్రీ శంకరాచార్యులు తమ సందేశంలో పేర్కొన్నారు. హైందవ జీవన విధానంలో విశ్వాసం, దాని పట్ల ఆదరాభిమానాలు కలిగిన వారందరికి ఒక కేంద్ర సంస్థను, ఒక ఆధ్యాత్మిక ఐక్యరాజ్య సమితిని నిర్మించడం అవసరమని సూచించారు. 'దేశ దురాక్రమణలను ప్రతిఘటించడానికి దేశంలో ఆధ్యాత్మిక సమైక్యాన్ని నిర్మించవలసిన అవసరం ఉంది' అని ఉద్బోధించారు. భారత్‌లోనూ,బయట ఉన్న హిందువులను సమైక్యపరచడం,అత్యవసరమని హితవు పలికారు. భారత వర్షంలో ఉద్భవించిన మత, వైదిక, ఆధ్యాత్మిక మూల్యాల నుంచి స్ఫూర్తిని గ్రహించే మత సిద్ధాంతాలు , ఇతర సిద్ధాంతాలు ఏ దేశంలో ఉన్నప్పటికీ హిందూమతం అనే పరిధిలోకి వస్తాయని స్పష్టీకరించారు.

### హిందూధర్మం కోసం ప్రాణార్పణం: పూరీ జగద్గురువు

ఆది నుంచి హిందూజాతిపై అనవరతం ప్రహరాలు జరుగుతున్నాయని, . అన్నిటిని తట్టుకొని నిలిచిన హిందూజాతి 'స్వధర్మే నిధనం శ్రేయః' అనే భావం మనజాతిలో నిలిచి ఉన్నంత కాలం ఈ జాతిని ఎవరూ ఏమీ చేయలేరని పూరీ జగద్గురువులు విశ్వాసం వ్యక్తం చేశారు.'హిందూ మిషనరీలను మనం తయారు చేసుకోవాలి. విశ్వహిందూ పరిషత్ కార్యాన్ని అందరం నిష్ఠతో చేయడం ఏమిటి? అవసర మైతే హిందూధర్మంకోసం ప్రాణార్పణ చేయడానికి కూడా సిద్ధం కావాలి. హిందూ ధర్మం కోసం ఆత్మార్పణే చేయవలసి వస్తే ముందు నా పేరే రాయండి. నన్ను నేను తొలికానుకగా అర్పించు కుంటాను' అని ప్రతిన బూనారు. జబర్దస్తీగా ఎవరూ మన వారిని మతం మార్చినంత మాత్రాన వారు హిందువు కాకుండా పోరని, జన్మ మారనంత కాలం వారి జాతి కూడా మారదని, ఈ నిష్ఠను నిలుపు కోవాలని, అందుకు నిజంగా ప్రసంగాలు కూడా అక్కరలేదని అన్నారు. 'ఇది పని చేయవలసిన విషయం. కానీ నేడు మనం మన విధిని నిర్వర్తించ నందువల్ల హిందువులు హైందవేతరులుగా ప్రకటితు లవుతున్నారు. ఆదివాసులలోకివెళ్లి చూడండి. వారు అమాయకులు. వారిలోకి క్రైస్తవం వెళ్లి అసందర్భమైన ప్రచారాలు చేస్తున్నారు. ఒకకొయ్య బొమ్మను తెచ్చి దానికి హిందూ దేవుడు అని పేరుపెట్టి దానికి నిప్పంటించి, అది తగలబడితే 'చూడరా?ఈ బొమ్మ దేవుడైతే ఎందుకు తగలబడుతుంది'అని ప్రచారం చేస్తున్నారు. 'మన అమాయకులు ఈ మాదిరిగా అన్యులకు బలికాకుండా హిందువులను రక్షించు

# సమ్మేళన విశిష్టత

కోవాలి' అని పిలుపునిచ్చారు..

**'హిందూ సమాజ పటిష్టత అత్యవసరం**

హిందూ మతాన్ని మరికొన్ని దేశాలకు విస్తరించడం కన్నా హిందూ ప్రజలను పటిష్ట పరచడం నేడు మనలను ఎదుర్కొంటున్న సమస్య అని జగద్గురవు ద్వారకా పీఠాధిపతి సూచించారు. పలు విధాలైన శక్తులు హిందూధర్మానికి/సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, ఇంతకన్నా అత్యవసర పరిస్థితులు ఎన్నడూ లేవని ఆందోళన వ్యక్తం చేశారు. మన ధర్మం ఆంతరిక సత్యాన్ని ఆకళింపు చేసుకోవడానికి, మనకు ఈ క్లిష్ట పరిస్థితులు తెచ్చిన బాహ్యశక్తులను పరిశీలించడానికి నిరంతర కృషి అవసరమని సూచించారు.

'ప్రపంచంలోని వివిధ భాగాలలో నివసిస్తున్న హిందువులు హిందువులుగా బతకడానికి ఎన్నో కాక తాము ప్రచారం చేసే అశయాలను అనుకరిస్తున్న వారై ఉండాలి. దేశంలోనూ, బయట ఏటేటా ప్రపంచ హిందువుల సమ్మేళనాలు జరుగుతూ ఉండాలి. విద్యా సంస్థలు, విశ్వవిద్యాలయాలు తత్వశాస్త్రం, మతం, నీతి, సంస్కృతి ఇత్యాది విషయాలలో తరగతుల నిర్వహణకు ప్రోత్సహించాలి. గోరక్షణకు, గోహత్యా నిరోధానికి శాసనం ప్రవేశపెట్టాలి' అని కర్తవ్య బోధ చేశారు.

**గమ్యమే ప్రధానం: సర్వేపల్లి**

హిందూ వేదాంతంలో సంకుచితం, సంకీర్ణం అయినదేదీ లేదని రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. అన్ని మతాలు ఒకే భగవానుడి చేరే వివిధ మార్గాలని, వీటిలో ఏ మార్గాన్ని అనుసరించాలనే దానిపై వివిధ మతాల నాయకులు సంఘర్షణ పడడం అవివేకమని అన్నారు. హిందూ

సంచికను ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు. 'హిందు వులు పాశ్చాత్య ప్రభావంలో చిక్కుకు పోతున్నారు. ఇంగ్లీషు చదివేవాళ్లు చాలా మంది ఈ ధర్మాన్ని తేలికగా చూస్తుంటారు. హిందువులకు హిందూత్వ మంటే ఏమిటో తెలియదు. ఇళ్లలో నేర్పడం మాని వేశారు. సెక్యులరిజం కనుక బళ్లలో బోధించరు. మరి హిందూత్వం అంటే తెలిసేదెలా? అందువల్ల హిందూ సమ్మేళనం అవసరం హిందూ ధర్మం పట్ల పూర్తి విశ్వాసం కలిగి ఉండండి. ఇది ప్రపంచ మంతటికీ ధర్మం. ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కానీ హిందూ ధర్మాన్ని అనుసరిస్తేనే

## అవశ్యం జరగవలసిన కార్యం: సత్యసాయి



'విశ్వహిందూ పరిషత్తు గురించి, దాని లక్ష్యాలను గురించి చదివాను, విన్నాను. చాలా చక్కని కార్యం. జరిగితీరవలసినపని. విదేశాలలో ఉన్న హిందువులకు కూడా ధార్మిక విషయమైన సౌకర్యాలు చేయడానికి విశ్వహిందూ పరిషత్తు సంకల్పించడం నాకు చాలా ఆనందం కలిగిస్తున్నది. ఈ సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు నా సహాయ సానుభూతులు సర్వధా ఉంటాయి. నా వల్ల కావలసి పని ఏమి ఉన్నా చెప్పండి. తప్పక చేస్తాను. నేను పెట్టుకున్న పని కూడా అదే' అని శ్రీ సత్యసాయిబాబా భరోసా ఇచ్చారు విశ్వహిందూ పరిషత్తు ఆవిర్భావ నేపథ్యంలో విశ్వహిందూ పరిషత్ ఆంధ్రప్రాంత సంఘటన కార్యదర్శి, జాగృతి నాటి సంపాదకుడు తూములూరి లక్ష్మీనారాయణకు అక్టోబర్ 19 ప్రత్యేక ఇంటర్వ్యూ ఇస్తూ, సమస్తమైన వారిలోను సనాతన ధర్మభావాన్ని జాగృతం చేయడం, భారతీయ సంస్కృతిని వ్యాప్తి చేయడం నేడు ప్రతి ఒక్కరి అత్యంత ఆవశ్యకమని, ప్రతి ఒక్కరి కర్తవ్యం అని అన్నారు. 'నేడు లోకంలో ఉపదేశానికి, ఆచరణకు చాలా వ్యత్యాసం కనిపిస్తున్నది. సనాతన ధర్మం గురించి చాలాసార్లు ప్రవచనాలు వినిపిస్తుంటాయి. అయితే దాని స్వభావాన్ని గుర్తించి ఆదరించడం కనిపించదు. దీని వల్ల ధర్మమంటేనే అవిశ్వాసం ప్రబలిపోతున్నది. కేవలం ఉపదేశాల ద్వారా గాక, ఆచరించడం ద్వారా ధర్మవ్యాప్తిని సాధించాలి. దేశ రక్షణకు, ధర్మరక్షణకు, ధర్మవ్యాప్తికి చాలా కృషి జరగవలసి ఉంది. నేడు ప్రజలలో అమాయకత్వం, మన ధర్మానికి సంబంధించిన అజ్ఞానం ఎక్కువగా ఉంది. వారికి నచ్చే పద్ధతిలో ఈ ధర్మానికి సంబంధించిన అమూల్యమైన విషయాలు అందచేయాలి. వారికి నచ్చే రంగు గ్లాసులో ఈ ఔషధాన్ని అందివ్వాలి. అయితే ఔషధ లక్షణాన్ని మార్చకూడదు. ధర్మానికి తగిన ఆచరణను కల్పించడం మన కర్తవ్యం' అని సత్యసాయిబాబా ఉద్బోధించారు.

**– 'జాగృతి' నవంబర్ 1, 1965**

కష్టపరంపరలను ఎదుర్కోవలసి వస్తోంది. మతపరమైన, రాజకీయ పరమైన నిరంకుశత్వానికి గురువుతున్నారు. మాతృభూమికి దూరం కావడం, శతాబ్దాలుగా విడివడి ఉండడం, మాతృభూమితో సంబంధాలు అభావం.. ఇవి ప్రపంచ హిందూ సమాజ విఘటనకు తోడ్పడుతున్నాయి.

హిందూ సమాజాన్ని పటిష్ట పరచే క్రమంలో 'హిందువులు అందరిలో హిందూత్వంలోని విశ్వజనీన భావనను క్రియాశీలం చేయడానికి ఒక సంస్థ ఏర్పడాలి. దానికి దేశంలోనూ. బయట వివిధ కేంద్రాలు ఉండాలి. హిందూ మత విశ్వ జనీన భావనలను అధికారికంగా వ్యాఖ్యానించగల ప్రతినిధులు అన్ని కేంద్రాలలోనూ పర్యటనలు జరపాలి. ఈ సాంస్కృతిక రాయబారులు పండితులే మతానికి మౌలికంగా వ్యతిరేకమైన మతాచారాలను మఠాధిపతులు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు వివిధ మత సిద్ధాంతాలలోని ఆధ్యాత్మిక సత్యాలకు ప్రాముఖ్యం ఇచ్చే పక్షంలో మానవాళి సమైక్యానికి అది దోహదకారి అవుతుంది. మతం పేరిట హింసా కాండను, విధ్వంసాన్ని ప్రచారం చూసే వారిని నిరసించాలని అన్నారు.

**'పరిషత్ ద్వారా ఆధ్యాత్మిక సంస్కృతి :మాడభూషి**

మనది ధర్మనిరపేక్ష రాజ్యమంటే మత రహితమని కాదని, సర్వమతాలు కలసి ఉండాలని మాత్రమేనని, హిందూత్వం కూడా బాగా బలంగా ఉండవలసిందేనని మాడభూషి అనంత శయనం అయ్యంగార్ పిలుపునిచ్చారు. ప్రయాగలో విశ్వ హిందూ పరిషత్ మహా సమ్మేళనంలో పరిషత్ ప్రత్యేక శాంతిసాధ్యం' అని హితవు చెప్పారు.

ప్రాచీనకాలంలో మనవారు అన్యదేశాలకు వెళ్లి మన ఈ శాంతి విజ్ఞానాన్ని, ధర్మాన్ని, సంస్కృతిని ప్రపంచానికి అందచేశారని, ఇప్పుడో! ఉన్న దేశంలోనే స్వీయధర్మాన్ని, సంస్కృతిని వదిలివేస్తున్నారని ఆవేదన చెందారు. 'హిందూధర్మం వ్యక్తిగత ధర్మం మాత్రమే కాదని, సామాజిక ధర్మం, విశ్వధర్మమని, మన సంస్కృతికి ధర్మం ఆధారమని అన్నారు. ప్రపంచంలో మిగిలిన వారు కూడా హిందూత్వాన్ని అవలంబించాలో లేదో తర్వాత చూద్దాం. ముందు మనం హిందువులుగాజీవించాలి' అన్నారు.

**(జాగృతి 20 డిసెంబర్ 1965, 31 జనవరి 1966, 7 ఫిబ్రవరి 1966)**

# తెలుగు రాష్ట్రాలలో విశ్వహిందూ పరిషత్ ప్రస్థానం



బొంబాయిలోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూపరిషత్ స్థాపన తదుపరి 1965 జనవరి 21,22,23 తేదీలలో ప్రయాగలో మొదటి హిందూ సమ్మేళనం జరిగింది. తదనంతరం అన్ని రాష్ట్రాలలో విశ్వహిందూపరిషత్ శాఖలు ఏర్పాటయ్యాయి.

మన ఉమ్మడి రాష్ట్రంలో గోదావరి పుష్కరాల సందర్భంగా రాజమండ్రిలో రాష్ట్ర శాఖను ప్రకటించారు. ఆపై సంస్థాగత విస్తరణతోపాటు ఆశయ ఆదర్శాల సాధనకై ప్రయత్నాలు ప్రారంభించింది. ముందుగా "హైందవ సోదరా సర్వే" అన్న లక్ష్యాన్ని ప్రత్యేక ఆచరణలోకి తేవడానికి ప్రాంత స్థాయిలో 1975లో 25 వేల మందితో, 1988లో 42వేల మందితో హిందూ సమ్మేళనాలు నిర్వహించింది. ఈ రెండూ తిరుపతిలోనే జరిగాయి. వీటి ద్వారా హిందువులలో కుల, మత, వర్గ, రాజకీయ, ఆర్థిక తారతమ్యాలకు అతీతంగా మనమందరం అన్నదమ్ములం, భారతమాత సంతానం అన్న భావన జాగృతమయింది. 1983లో దేశవ్యాప్తంగా విశ్వ హిందూపరిషత్ నిర్వహించిన ఏకాత్మతా యజ్ఞం సందర్భంగా భారతమాత, గంగామాత రథాలు ఉమ్మడి రాష్ట్రం గుండా సాగాయి. 80 చోట్ల ఈ రథాలు ఆగాయి. ఆగినచోట వేలాది ప్రజలు భారతమాత దర్శనం గంగాజలం తీర్థం తీసుకోవడానికి అత్యంత భక్తి శ్రద్ధలతో తరలివచ్చారు. భారత మాత, గంగా మాత పట్ల యావత్ హిందూ సమాజం శ్రద్ధను ప్రదర్శించింది. ఈ ఏకాత్మతా రథం ఆగిన స్థలాలలో భారతమాత మందిం (సమాజ శక్తి కేంద్రం) నిర్మించాలన్న ఆకాంక్ష, రామాయంపేట, కర్నూలులో సాకారమయ్యాయి. వికారాబాద్‌లో త్వరలో కాబోతుంది.


'న హిందూ పతితో భవేత్' హిందువులు ఎవరు అంటరానివారూ, పతితులూ కాదు అన్న సూత్రాన్ని సాకారం చేయడానికి విశ్వహిందూపరిషత్ 1985లో అన్నవరం నుండి శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి మూర్తులు ప్రతిష్ఠించిన రథాన్ని ప్రారంభించింది. ఈ రథం వెళ్లిన ప్రతి గ్రామంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను అన్ని కులాలకు కలిపి నిర్వహించారు. తద్వారా సామాజిక సమరసత సాధనకు అడుగుపడింది. 2006లో అయోధ్య నుంచి 2000 పైగా సీతారాముల మూర్తు లను తెప్పించి గ్రామాలకు పంపిణీచేసి మారుమూల పల్లెలలో కూడా శ్రీరామ మహోత్సవాలను నిర్వహించడం ద్వారా గ్రామస్తులందరూ కలసిమెలిసి ఉండాలని సందేశం ఇచ్చినట్టయింది. శ్రీరాముడు ఏ విధంగా గుహుడిని ఆలింగనం చేసుకున్నాడో, శబరి ఇచ్చిన రేగుపండును తిన్న రీతిలో భగవాన్ శ్రీరామచంద్రుడు అందరిని సమాదరించినట్టుగా గ్రామస్తులందరూ కలసి ఉండాలి అన్న సందేశాన్ని ఈ రామ మహోత్సవాల ద్వారా ఆచరణలో చూపింది హిందూ సమాజం. మనవైన సంస్కారాలను దృఢం చేసుకోవడానికీ, సమరసత కలిగిన సంఘటిత సమాజ సాధనకై గణేష్ ఉత్సవాలు, వీర హనుమాన్ విజయ యాత్రలు వీహెచ్‌పీ ప్రారంభించింది. 'స్వస్థాన మాగచ్ఛేత్'– కాలప్రవాహంలో మాయ మాటలకు దౌర్జన్యాలకు కపటంతో మతమార్పిడికి గురైన హిందూ బంధువులను తిరిగి స్వధర్మంలో తీసుకు రావడం కొరకు ఉద్యమిస్తుంది. లక్షలాది మందిని మతమార్పిడి గురికాకుండా ఆపడమే కాకుండా వేలాదిమందిని తిరిగి స్వధర్మంలోకి తీసుకువచ్చింది సంస్థ. ఈ ప్రయత్నాలు కొనసాగించడానికి వందలాదిమంది ధర్మరక్షకులు వేలాది గ్రామాలలో సత్సంగాలు, బాల సంస్కార కేంద్రాలు, మాతృ మండళ్లు నిర్వహిస్తున్నారు. బజరంగదళ్, దుర్గా వాహిని ద్వారా యువతీయువకులలో సేవా, సంస్కార్ సురక్షలను పెంపొందించేందుకు వీహెచ్‌పీ ఉద్యమిస్తున్నది.

వీహెచ్‌పీ తన ఉద్యమాన్ని ఆధ్యాత్మిక రంగానికే పరిమితం చేయలేదు. హిందూధర్మాన్ని పీడిస్తున్న పలు సామాజిక సమస్యల మీద కూడా పోరాటం చేస్తున్నది. అందరికీ విద్య, అందరికీ ఆరోగ్యం గురించి కూడా పాటుపడుతున్నది. 'మమ దీక్ష హిందూ రక్ష మమ మంత్ర సనాతనః' హిందూ ధర్మాన్ని రక్షించి సమరసత సాధించడానికి అవసరమైన అన్ని ప్రయత్నాలను విశ్వహిందూ పరిషత్ ప్రారంభించింది. కొండ కోనలలో నివసిస్తున్నవారి బాగోగుల కోసం సరైన విద్య అందించడానికి తూర్పు గోదావరి జిల్లా వెదురు నగరంలో, పశ్చిమ గోదావరి జిల్లా వంకవారి గూడెంలో, అడ్డతీగల, రంపచోడవర్‌లో ఆశ్రమ పాఠశాలలు ప్రారంభించారు. వసతి, భోజన సౌకర్యాలతో విద్యను అందిస్తున్నారు. వేలాదిమంది గిరిజన బాలబాలికలకు ప్రయోజకులయ్యారు. ఉభయ ప్రాంతాలలో నిరాశ్రయ బాలబాలికలకు కర్నూలు, తాడిపత్రి, గుంతకల్, జడ్చర్ల, నాగర్ కర్నూలు, భాగ్యనగర్‌లలో బాల కల్యాణ ఆశ్రమాలు వీహెచ్‌పీ వారు నిర్వహిస్తున్నారు. సేవాబస్తీలలో వైద్యకేంద్రాలు నిర్వహిస్తున్నారు. అందరినీ విద్యావంతులు చేయాలని సంకల్పంతో తెలంగాణ విశ్వ హిందూ పరిషత్ 1998లో విజయదశమి రోజున ఏకల్ విద్యాలయాలు ప్రారంభించింది. వీటిని వందలాది గ్రామాలకు విస్తరించారు కూడా. హిందువుల శ్రద్ధా కేంద్రాలను, దేవాలయాలను, దేవాలయ భూములను ఆక్రమణల నుండి కాపాడడానికి అనేక పోరాటాలు చేసి విజయం సాధించింది. గణేష్ ఉత్సవాలను అదేవిధంగా ఏడుకొండలు కావు రెండు కొండలనే తిరుపతి విషయం కావచ్చు. రామసేతు ఉద్యమాలను నిర్వహించి వాటిని కాపాడింది. స్మశానవాటికలను కాపాడడం కోసం ఉద్యమాలు చేసి విజయం సాధించింది. మొదటి కరసేవ, రెండవ కరసేవలో తెలుగు ప్రాంతాల ప్రజలు విశేషమైన పాత్ర పోషించారు. రామమందిరం నిధి సమర్పణ అక్షతల వితరణలో కూడా గ్రామ గ్రామాలకు పరిషత్ కార్యం విస్తరించింది.

ధర్మాన్ని ఆచరించి రక్షించి ప్రచారం చేయాలి అందుకు కార్యకర్తలను సిద్ధం చేస్తున్నది. స్వాభిమాన, జాగృత, సంఘటిత, సమతాయుక్త, శోషనముక్త సమాజ సాధనకై ముందుకు సాగుతున్నది. ఈ 60 సంవత్సరాల సందర్భంగా విశ్వహిందూపరిషత్ ప్రతి ప్రఖండలో (లక్ష జనాభా) సంఘటిత, సమర్థ, హిందూ ధార్మిక నాయకత్వాన్ని నిలబెట్టడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. అందుకొరకు ప్రతి గ్రామంలో సమితి ఏర్పాటుచేసి సత్సంగం, బాలసంస్కార కేంద్రం, శక్తిసాధన కేంద్రం, బలోపాసన కేంద్రం నిర్వహించడానికి వేలాదిమంది వానప్రస్థులను, ధర్మరక్షకులను ప్రోత్సహిస్తుంది.

**– గుమ్మర్లి సత్యం, క్షేత్ర సంఘటన కార్యదర్శి**


# స్మరణీయులు.. సారథులు...



గురూజీ


స్వామి చిన్మయానంద


ఎస్ఎస్ ఆప్టే


అశోక్ సింఘల్



తూములూరి లక్ష్మీనారాయణ


కరెడ్ల సత్యనారాయణ


ప్రొ. బి. రామరాజు


కాశీ కృష్ణాచార్యులు


కేబీ సోమయాజులు


ప్రవీణ్ తొగాడియా


మంచెన గుండేరావు


చంపత్‌రాయ్


గుమ్మళ్ల సత్యం

# గోవులను రక్షించాం..

**1.** మా గ్రామం తిరుమలాయపాలెంలో సత్సంగం జరుగుతుంది. సభ్యుడు ఒకరు మా ఊరి ప్రక్కనున్న రిజర్వు ఫారెస్టులో వెదురు మొక్కలు నాటేందుకు కూలీగా వెళ్లేవాడు. అడవిలో మల్లిసాల గ్రామం ఉంది. అక్కడ కొందరు పట్టా ఇచ్చిన భూముల్లో గోవధశాల నడుపుతూ ఉండేవారు. విశ్వమంగళ గోగ్రామం యాత్ర జరుగుతున్న రోజుల్లో ఈ సభ్యుడు ఈ గోవధ శాల గురించి మా సత్సంగంలో చెప్తూ ఉండేవాడు. రోజుకు వందకు పైగా హతం అయిపోతున్నాయని ఆవేదన చెందేవాడు. దీనితో మేం మల్లిశాల వెళ్లి గోవధశాల వివరాలు సేకరించి, అక్కడి రైతులతో సమావేశం నిర్వహించాం. మేము పోరాడి అలసిపోయాం. మా మీద వాళ్లు అట్రాసిటీ కేసులు బనాయించాడు. వాడి వెనక అప్పటి పార్లమెంట్ సభ్యుడి హస్తం ఉన్నది. అంచేత మేము బాహాటంగా వ్యతిరేకించలేకపోయాం. అయితే మీరు గోవధను ఆపగలిగితే మేము ఆర్థికంగా ఎంతైనా ఖర్చు పెట్టగలమని కొందరు అన్నారు. అప్పుడు, కాకినాడ జిల్లా గోరక్షా ప్రముఖ్‌గా ఉన్న గోపాల్ వచ్చి ఈ గోవధ శాలపై హైకోర్టులో 24 రకాల కేసులు వెయ్యడం, వెంటనే లైసెన్స్ లేని గోవధశాలలు రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా మూసివేయమని హైకోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగిపోయాయి. పెద్దాపురం ఆర్.డి.ఓ వచ్చి మల్లిశాల, తిరుమలాయపాలెం గ్రామస్తుల సహకారంతో గోవధశాలను మూసివేశారు. మల్లిశాల రైతులు విశ్వహిందూ పరిషత్‌ను ఎంతగానో కొనియాడారు. ఇది సత్సంగం ప్రభావం.

**2.** మా గ్రామంలో అడవికి ఆనుకొని ఉన్న కొండ మీద దేవుడు ఉన్నాడని నమ్మకం. ఆ దేవుడు వరాహలక్ష్మీ నరసింహస్వామి. ఏటా మే నెలలో తిరునాళ్లు జరుపుతూ ఉండేవారు. మన సత్సంగ సభ్యులు ఆ తిరునాళ్లలో ఒక సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేసినారు. ఈ సంవత్సరం విశ్వహిందూ పరిషత్‌వారు చలివేంద్రం ఏర్పాటుచేశారు. వచ్చే సంవత్సరం ఈ కొండమీదకు మెట్లు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరుచున్నాం అన్నారు. తరువాత సత్సంగంలో ఒక ప్రకటన చేసాం. మెట్టుకు రూ.200లు ఖర్చు అవుతుందని, మీ పూర్వీకుల పేరున నిర్మాణము చేసుకొనవచ్చును అని, మొదట మన సత్సంగ సభ్యులే ఒక 20 మెట్లు పేర్లు రాసి చదవడం ప్రారంభించాం. అలా 320 మెట్లు నిర్మాణం పూర్తయింది. ఇప్పుడు దేవాలయం ప్రాణప్రతిష్ఠ జరిపించాం. ఇప్పుడు అత్యంత వైభవంగా నిత్య పూజలతో ఆలయం అలరారుచున్నది. మన సత్సంగ సభ్యులు ఊరిలో ఉన్న ప్రతి కుటుంబం/ నిత్యపూజ కోసం రూ. 500లు సమర్పించారు. అందులో గ్రామంలో ఉన్న అన్ని కులాలవారు ఉన్నారు. విధర్మీయులు కాని దళిత కుటుంబాల వారు కూడా ఉన్నారు.

**3.** మా గ్రామంలో ఈ సత్సంగ సభ్యుల ప్రయత్నంతో దళితవాడలో రామాలయం నిర్మించాం. ఈ ఆలయంలో జరిగే అన్ని కార్యక్రమాల్లో కల్యాణం, అన్న సమారాధనలో, మన సత్సంగ సభ్యులు కుటుంబాలతో సహ పాల్గొంటారు. దళితులు కూడా, భవానీమాల, అయ్యప్పమాల వేసుకుని, అగ్రవర్ణాలవారితో కలసిమెలసి ఉంటారు.

– చిక్కం సత్యనారాయణ, రాజమండ్రి విభాగ్ సంఘటనా కార్యదర్శి
విశ్వహిందూపరిషత్ తూర్పుగోదావరి జిల్లా, గోకవరం ప్రఖండ–
తిరుమలాయపాలెం



**పొరుగుదేశాల వ్యవహారశైలితో భారత్ ఎప్పటికప్పుడు ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటిగా మారింది. పాకిస్తాన్ మనకు శత్రుదేశం. ఇక నేపాల్, బాంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవుల వ్యవహారశైలి వాటిని నిండా ముంచడమే కాదు, మనకు ఇబ్బందులు సృష్టిస్తోంది. తాజాగా బాంగ్లాదేశ్ సంక్షోభం మనకు సంకటస్థితిని కల్పించింది. భారత్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన బాంగ్లా ప్రధాని హసీనా మనదేశం ఎప్పటికప్పుడు ముందస్తుగా ఇచ్చిన సూచనలను బేఖాతర్ చేసి దేశానికి, తనకు దుస్థితిని తెచ్చిపెట్టుకున్నారు. బాంగ్లాదేశ్‌లో తాజాగా చెలరేగిన కోటా వ్యతిరేక ఉద్యమం మాటున బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ, జమాతే ఇస్లామీలు రూపొందించిన ధ్వంసరచన ప్రకారం ఇస్లామిస్టులు, జిహాదీలు, ఉగ్రవాదులు యదేచ్ఛగా చెలరేగి విధ్వంస కాండ సృష్టించి దేశాన్ని అస్థిర ఊబిలోకి దించారు.**

# చిన్న దేశం

**19**71 బాంగ్లా విముక్తి ఉద్యమంలో పాల్గొన్న కుటుంబాల వారికి కల్పిస్తున్న 30 శాతం రిజర్వేషన్‌ను ఎత్తివేయాలని గత జూన్ 7వ తేదీన ధాకా యూనివర్సిటీలో 500 మంది విద్యార్థులు మొట్టమొదటిసారి ఆందోళన చేశారు. జూన్ 6వ తేదీన బాంగ్లా హైకోర్టు ఈ కోటా సక్రమమేనని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో విద్యార్థులు ఈ డిమాండ్‌ను లేవనెత్తారు. సున్నితమైన ఈ అంశంపై వ్యవహరించడంలో హసీనా ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. 'కోటా ఉద్యమం ముసుగులో, శ్రీలంకలో మాదిరి పరిస్థితినే సృష్టించి, ప్రభుత్వాన్ని కూలదోయాలని కొన్ని అరాచక శక్తులు పన్నాగం పన్నాయంటూ' గత జనవరి 31న ప్రకటించిన హసీనా ఈ అంశంలో ముందు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ఆమెకే తెలియాలి. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తిరిగి అప్పీల్ చేయడంతో పాటు, విద్యార్థులతో చర్చలు జరపడం వంటి పరిష్కార మార్గాలను ప్రభుత్వం అనుసరించలేదు సరికదా తన పార్టీ అనుబంధ విద్యార్థి విభాగాలను,




తిరగబడ్డ హిందువులు

# పెద్ద సంక్షోభం

ఆందోళనకారులకు వ్యతిరేకంగా రెచ్చగొట్టింది. ఫలితంగా పోలీసులు, ఆందోళనకార్లు, అవామీ లీగ్ అనుకూల విద్యార్థి విభాగాల మధ్య పరస్పర దాడులతో పరిస్థితి క్రమంగా చేయి దాటిపోయే పరిస్థితికి చేరుకుంది. జూన్ నుంచి ఇప్పటివరకు జరిగిన అల్లర్లలో మృతుల సంఖ్య 560 దాటినట్టు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి.

**ఆర్మీ చీఫ్ శకుని పాత్ర**

బాంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వాఖర్ ఉజ్ జమాన్, హసీనాకు దూరపు బంధువు. ఈయన్ను ఆర్మీచీఫ్‌గా నియమించాలన్న ఉద్దేశం హసీనాకు ఉన్నట్టు తెలుసుకొని, చైనా అనుకూలుడిగా ఉన్న ఈయన విషయంలో జాగ్రత్త వహించాలని మనదేశం హెచ్చరించింది. కానీ దీన్ని ఆమె పెడచెవిన పెట్టి నియామకాన్ని ఖరారు చేయడమే కాదు, ఆయన్ను పూర్తిగా విశ్వసించారు. కానీ ఆయన రిజర్వేషన్ కోటా సమస్యను అడ్డంపెట్టుకొని విధ్వంసాన్ని ప్రోత్సహించాడన్న వార్తలు వచ్చాయి. ప్రధాని అధికార నివాసాన్ని పెద్ద సంఖ్యలో ఆందోళనకారులు చుట్టుముట్టడం వెనుక జమాన్ హస్తం ఉన్నదన్న అనుమానాలు వ్యక్తమ య్యాయి. ఇక తాను చేయగలిగిందేమీ లేదని, తక్షణమే రాజీనామాచేసి, 45 నిమిషాల్లోగా దేశం విడిచి వెళ్లాలని ఆర్మీ చీఫ్ హెచ్చరించిన నేపథ్యంలో గత్యంతరం లేని స్థితిలో హసీనా తన పదవికి రాజీనామా చేసి, సోదరి సహా భారత్‌కు పారిపోయారు. భారత్ సలహాను పెడచెవిన పెట్టిన ఫలితంగా దేశం ఇప్పుడు ఛాందసవాదుల చేతుల్లోకి వెళ్లిపోతుండటమే కాదు ఆర్థికంగా నిలదొక్కుకున్న స్థితిలో ఉన్న బాంగ్లాదేశ్ పతనపథం ఖాయమని స్పష్టమైంది.



**అల్లర్లు జరిగిన తీరు**

ఆగస్టు 3వ తేదీన బాంగ్లాదేశ్‌లో తిరిగి ప్రారంభమైన అల్లర్లను విద్యార్థుల ఆందోళనగా పాశ్చాత్య మీడియా ప్రచారం చేసినప్పటికీ, వాస్తవానికి జిహాదిస్టులు, సుశిక్షితులైన ఉగ్రవాదులు మొత్తం పరిస్థితిని తమ నియంత్రణలోకి తీసుకున్నారనేది మాత్రం సుస్పష్టం. జర్నలిస్టులు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, హిందూ ఆలయాలు ప్రధాన లక్ష్యంగా వీరు దాడులు, విధ్వంసానికి పాల్పడ్డారు. అల్-ఖైదా, ఇస్లామిక్ స్టేట్, ఇతర రాడికల్ గ్రూపుల ప్రమేయం ఈ దాడుల్లో స్పష్టంగా కనిపించింది. ముఖ్యంగా విపక్ష మతఛాందస పార్టీలైన బి.ఎన్.పి, జమాతే ఇస్లామీలు క్రమంగా తమ నియంత్రణలోకి తీసుకోవడంతో దేశం రావణకాష్టమైంది.

**విధ్వంసకాండ ప్రారంభం**

ఆగస్ట్ 4న సిరాయజ్‌గంజ్ జిల్లాలోని ఎనైత్‌పూర్ పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసిన ఇస్లామిక్ ఉగ్రవాదులు 13మంది పోలీసులను దారుణంగా హతమార్చి, అక్కడి ఆయుధాలను, మందుగుండు సామగ్రిని లూటీ చేయడమే కాకుండా భవనానికి ఏకంగా నిప్పుపెట్టడంతో రెండో విడత విధ్వంసకాండ మొదలైంది. అదేవిధంగా నెట్రోకోనా జిల్లాలో ఉగ్రవాదులు పోలీసు వాహనంపై దాడిచేసి పది పిస్టల్స్, మందుగుండు సామగ్రి దోచుకెళ్లారు. ఈ సంఘటనలో పోలీసులపై పాశవికంగా దాడి చేయడమే కాకుండా వాహనాన్ని ధ్వంసం చేశారు. దేశవ్యాప్తంగా ముఖ్యంగా పోలీసులను లక్ష్యంగా చేసుకొని ఇదేమాదిరి దాడులు జరిగాయి. అప్పటికి వందకు పైగా మృతి చెందడంతో ప్రభుత్వం ఆగస్టు 4న, మెటా(ఫేస్‌బుక్), ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లతో పాటు ఇంటర్నెట్‌ను రద్దుచేసింది. జిహాదిస్టులు, తీవ్రవాదులు, ఇస్లామిస్టులు, అల్లరిమూకలు ఈ మూడు వేదికల ద్వారా తప్పుడు సమాచారాన్ని యథేచ్ఛగా ప్రచారం చేస్తుండటంతో అధికార్లు ఈ చర్యలు తీసుకున్నారు. అయితే అల్-ఖైదా వంటి ఉగ్రవాద గ్రూపులతో సంబంధమున్న బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), జమాతే ఇస్లామీ, జాతీయో పార్టీ (ఖదర్), హిజ్‌బుత్ తెహ్రీర్ వంటి పార్టీలు ఉగ్రవాద చర్యలకు పాల్పడుతున్న వారికి పాకెట్ రూటర్లను సరఫరా చేసి, వైఫై ద్వారా పుకార్లు, తప్పుడు సమాచారాన్ని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రచారం చేయడానికి సహాయం చేశాయి. ఢాకా యూనివర్సిటీలో ఇటువంటి పాకెట్ రూటర్ సహాయంతో ఫేస్‌బుక్ ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తిచేస్తున్నట్టు ఒక మీడియా సంస్థ గుర్తించింది. ఫేస్‌బుక్ పేజీలో 'ఉయ్ ఆర్ బాంగ్లాదేశ్' పేరుతో ఫేస్‌బుక్‌లో పుకార్లను వ్యాప్తిచేసినట్టు కనుగొన్నది. ఎనిమిదివేల గిగాబైట్ల డేటాను కొనుగోలు చేసినట్లు ఇదే పేజీలో వారు పేర్కొనడాన్ని ఆ సంస్థ తెలుసుకుంది. ఇంత డేటా కొనుగోలుకు 2460 యుఎస్ డాలర్లు ఖర్చవుతుంది. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), జమాతే ఇస్లామీ, జాతీయో పార్టీ (ఖదర్), హిజ్‌బుత్ తెహ్రీర్ మరియు విదేశీ ఉగ్రవాదులు కుమ్మక్కై ఇంత ఖర్చుచేసి మరీ దేశంలో అల్లకల్లోలం సృష్టించడానికి పూనుకున్నట్టు స్పష్టంకావడమే కాదు, దేశాన్ని నియో–తాలిబన్ల రాజ్యంగా, పూర్తి దివాలా దేశంగా మార్చేందు కు స్పష్టంగా ఒక బ్లూప్రింట్‌ను సిద్ధంచేసి అమలు చేసినట్టు తేటతెల్లమైంది.

**హిందువులపై దాడులు, అత్యాచారాలు**

హసీనా వ్యతిరేకులు దేశవ్యాప్తంగా లూటీలు, విచ్చలవిడి దహనకాండకు పాల్పడ్డారు. అవామీలీగ్ పార్టీకి చెందిన నాయకులు, మైనారిటీలు లక్ష్యంగా ఈ దాడులు కొనసాగాయి. హిందువుల ఇళ్లు,



హసీనా

దేవాలయాలపై దాడులు విచ్చలవిడిగా కొనసాగాయి. దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, మొబైల్ డేటాను బ్లాక్ చేసిన చోట్ల మసీదుల్లోని లౌడ్ స్పీకర్ల ద్వారా తప్పుడు సమాచారం విస్తృతంగా వ్యాప్తి చేయాలని ఉగ్రవాదులు పిలుపునిచ్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్ట్ 4వ తేదీనుంచి నిరవధిక కర్ఫ్యూ విధించింది. ఇదే సమయంలో ఢాకా నగరంలోని కాక్రైల్ ప్రాంతంలో విధ్వంసకారులు హైకోర్టు న్యాయమూర్తుల వాహనాలపై దాడిచేసి వాటిని ధ్వంసం చేశారు. స్థానిక మీడియా సమాచారం ప్రకారం అల్లరిమూకలు, హిందువుల ఇళ్లు, షాపులు, దేవాలయాలపై విచ్చలవిడిగా దాడులకు పాల్పడ్డారు. ఢాకా నగరంలోని లక్ష్మీ బజార్, శాఖరీ బజార్ దేశంలోని ఇతరప్రాం తాల్లో హిందువులు అధికంగా నివసించే ప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. ముఖ్యగా బీఎన్‌పీ, ఇస్లామిస్టులు, జిహాదిస్టు గ్రూపులు హిందువులను 'అవామీలీగ్ మద్దతుదార్లుగా' పేర్కొంటూ దాడులకు పాల్పడటంతో వీరు క్షణక్షణం గండంగా గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. హిందువులను దేశం నుంచి వెళ్లగొట్టాలంటూ ఈ గ్రూపులు పిలుపునిచ్చాయి. ఇదే సమయంలో సిరాజ్‌గంజ్, మగుర, నాయఖలీ జిల్లాలోల హిందూ బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరిగినట్టు అనధికార వార్తలు పేర్కొన్నాయి.

**హిందూ కౌన్సిలర్ల హత్య**

ఒక పథకం ప్రకారం జరిగిన ఈ విధ్వంస కాండలో అవామీలీగ్ పార్టీ నాయకులు, రంగ్‌పూర్ జిల్లాకు చెందిన కౌన్సిలర్లు హరధన్ రాయ్, కాజల్ రాయ్‌లను దుండగులు ఆగస్టు 4న దారుణంగా హత్యచేశారు. ఇదే సమయంలో హరధన్‌రాయ్ సమీప బంధువు ఒకరు అల్లరిమూకల చేతుల్లో హత్యకు గురైనట్టు సిఎన్ఎన్ న్యూస్-18 వెల్లడించింది. ఇస్కాన్, కాళిమాత దేవాలయాలపై



ఆర్మీ చీఫ్ వాఖర్

అల్లరిమూకలు దాడులు చేసి విగ్రహాలను ధ్వంసం చేశారు. నాయ్‌ఖలి జిల్లాలో అల్లరిగుంపులు హిందువుల ఇళ్లపై దాడులు చేశాయి. గతంలో కూడా మతఛాందసవాదులు హిందువులపై దాడులకు పాల్పడిన సంఘటనలు చాలా జరిగాయి. ముఖ్యంగా హిందువుల పండుగలు, ఊరేగింపులను వీరు లక్ష్యంగా చేసుకునేవారు. అయితే హసీనా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని మతఛాందసవాదులను అదుపు చేయడంతో హిందువులు ఊపిరి పీల్చుకో గలిగారు. కానీ ఇప్పుడు సైన్యం మద్దతుతో వీరు చెలరేగి పోవడం హిందువులకు ప్రాణ సంకటంగా మారింది.

**గణభవన్‌పై దాడి**

ఇస్లామిస్టులు, జిహాదిస్టులు, టెర్రరిస్టులు ఉమ్మడిగా ముందస్తు ప్రణాళిక రచించి ప్రధాని హసీనా అధికార నివాసంపై దాడికి దిగినట్టు తెలుస్తోంది. దాడికి ముందు 'గణభవన్'ను ముట్టడించాలని ఆందోళనకారులకు పిలుపునిస్తూ, విద్యార్థి ఉద్యమనేతల పేరుతో ఒక వీడియో వైరలైంది. ఈ నేపథ్యంలో హసీనా నిష్క్రమణ తర్వాత ఆందోళనకార్లు పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించి దొరికిన ప్రతి వస్తువును ఎత్తుకెళ్లిపోయారు. ఢాకా లోని ధన్‌మండి ప్రాంతంలోని హసీనా కుటుంబానికి చెందిన ఇల్లు 'సుధా సదన్'లోకి ప్రవేశించిన అల్లరిమూకలు కనిపించిన ఏ వస్తువును వదిలి పెట్టకుండా ధ్వంసం చేయడమో ఎత్తుకెళ్లిపోవడమో చేశారు. తర్వాత ఇంటికి నిప్పుపెట్టినట్టు 'ప్రాథమ్ అలో' దినపత్రిక వెల్లడించింది. ఇక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇంటిని కూడా అల్లరిమూకలు వదిలిపెట్టలేదు. పూర్తిగా ధ్వంసం చేశారు. ధన్‌మండి లోని బంగబంధు షేక్ ముజిబూర్ రహమాన్ మెమోరియల్ మ్యూజియంకు నిప్పుపెట్టారు.

**హసీనాను కాపాడిన భారత్**

ముఖ్యంగా జమాతే ఇస్లామీ పార్టీ ప్రణాళిక ప్రకారం హసీనాను చుట్టుముట్టి బంధించి, ఇరాక్‌లో సద్దాం హుస్సేన్, లెబనాన్ అధినేత కల్నల్ గడ్డాఫీల మాదిరిగానే హతం చేయాలన్న ఆలోచన చేశారని, ప్రధాని అధికార భవనాన్ని చుట్టుముట్టడం వెనుక ఉన్న నేపథ్యమిదేనన్న వాదనలు కూడా ఉన్నాయి. మూకదాడిలో హతమారిస్తే ఎవరి మీద కేసులుండవు. ఇందుకు అమెరికా మద్దతున్నది. ఈ పథకాన్ని గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెను ప్రాణాలతో రక్షించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బాంగ్లా దేశ్ సైన్యంలో హసీనా మద్దతుదార్ల సహాయంతో ఆమెను అక్కడినుంచి త్రిపురలోని అగర్తలాకు తరలించారు. అక్కడినుంచి మరో విమానంలో ఢిల్లీలోని హిండన్ విమానాశ్రయానికి తరలించారు. ప్రస్తుతం అమెరికా, ఇంగ్లండ్‌లు ఆమెకు వీసా ఇవ్వడానికి సుముఖంగా లేనట్టు వార్తలు వస్తున్నాయి. ఇవే తనకు ఆఖరి ఎన్నికలని గతంలో ప్రకటించారు కాబట్టి, ఇక ఆమె రాజకీయాల్లో ఉండే అవకాశం లేదు. కాకపోతే అవామీ లీగ్ పునరుజ్జీవనానికి ఆమె చాలా అవసరం. ఆశ్రయం కల్పించడం ద్వారా ఆమెకు తగిన విధంగా ఆలోచించుకునే అవకాశాన్ని భారత్ కల్పించిందని భావించవచ్చు.

**తాత్కాలిక ప్రధానిగా యూనస్**

నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్‌ను దేశ తాత్కాలిక ప్రధానిగా అధ్యక్షులు షహబుద్దీన్ నియమించారు. విద్యార్థి ఉద్యమ నాయకులతో చర్చలు జరిపిన తర్వాత ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. హసీనా దేశం విడిచి వెళ్లిన వెంటనే అధ్యక్షులు పార్లమెంట్‌ను రద్దుచేస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం 13మంది విద్యార్థి ఉద్యమ నాయకులు, దేశాధ్యక్షుడు, త్రివిధ దళాధి పతులతో చర్చలు జరిపిన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. యూనస్ మాజీ ప్రధాని హసీనాకు బద్ధ వ్యతిరేకి. దేశంలో సూక్ష్మ రుణవ్యవస్థను ప్రవేశ పెట్టి విజయవంతం చేసిన నేపథ్యంలో ఆయన 2006లో నోబెల్ బహుమతిని అందుకున్నారు. తర్వాతికాలంలో ఈ వ్యవస్థను గ్రామీణ బ్యాంక్‌గా



మార్చి దానికి మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగారు. బాంగ్లాదేశ్‌లో బ్యాంక్‌ల నిబంధనల ప్రకారం రిటైర్‌మెంట్ వయస్సు 60. కానీ అప్పటికే ఈయనకు 73ఏళ్లు. అధిక వడ్డీలు, బలవంతంగా దారుణమైన రీతిలో రుణాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. వీటికి తోడు ఆయన సొంతంగా రాజకీయ పార్టీ పెట్టాలనుకోవడం, విదేశీ ప్రతినిధులు ముఖ్యంగా అమెరికాతో నేరుగా సత్సంబంధాలు నెరపడం హసీనా ప్రభుత్వానికి మింగుడుపడలేదు. పై కారణాల నేపథ్యంలో ప్రభుత్వం ఆయన్ను గ్రామీణ బ్యాంక్ ఎం.డి. పదవినుంచి తొలగించింది. తర్వాత ఆయన ప్యారిస్ వెళ్లారు. ఆయన హసీనాకు బద్ధవిరోధిగా మారిన నేపథ్యమిదీ.

**పాక్‌లో ఆనందం**

హసీనా రాజీనామాతో పాకిస్తాన్ ఆనందిస్తోంది. కానీ దాని మద్దతున్న బి.ఎన్.పి/జమాతే ఇస్లామీ పార్టీలు అధికారంలోకి వచ్చినా వాటి ఏ మాత్రం సర్దుబాటు ధోరణిలేని వ్యవహారశైలి పాక్‌కు ఇబ్బంది కలిగించవచ్చు. అఫ్ఘానిస్తాన్‌లో తాలిబన్లతో జరిగిన అనుభవమే ఇక్కడ కూడా పునరావృత్తం కాకూడద నేం లేదు. బీఎన్‌పీ అధికారంలోకి వచ్చినా అది అమెరికా చెప్పుచేతల్లో ఉండక తప్పదు. ఇక యూనుస్ అమెరికా కనుసన్నల్లో మెలుగుతారు. అప్పుడు తాలిబన్లనుంచి ఎదురైన పరాభవమే పాక్‌కు పునరావృతం కావచ్చు.

**మమతా బెనర్జీ స్పందన**

బాంగ్లాదేశ్ సంక్షోభాన్ని ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం హ్యాండిల్ చేస్తున్న తీరు సమర్థనీయమని, తమ పార్టీ ఈవిషయంలో కేంద్రానికి పూర్తి మద్దతుగా నిలుస్తుందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. నిజానికి ఆమె వ్యవహారశైలి తెలిసినవారికి ఈ ప్రకటన ఆశ్చర్యం కలిగించే మాట వాస్తవం. ఎందుకంటే బాంగ్లాదేశ్ ప్రజలు ఈ సంక్షోభం నేపథ్యంలో తమ రాష్ట్రంలోకి వస్తే ఆశ్రయమిస్తామని ఒక దశలో ప్రకటించిన నేపథ్యం ఆమెది! అటువంటి మమతా బెనర్జీలో ఇంతటి మార్పు ఎట్లా వచ్చిందనే సందేహం కూడా వ్యక్తం కాకమానదు. కేంద్రం నుంచి గట్టి హెచ్చరిక వెళ్లి ఉండకపోతే తప్ప మామూలు హెచ్చరికలను ఖాతరుచేసే మనస్తత్వం కాదామెది! ఈ విషయంలో కేంద్రం ఆమెను తమదారికి తెచ్చుకోవడం దేశ భద్రత రీత్యా చాలా అవసరం కూడా!

**భారత్‌పై ప్రభావం అధికం**

బాంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న అనిశ్చితస్థితి, పొరుగుదేశాలు ముఖ్యంగా భారత్‌పై అత్యధిక ప్రభావం చూపనుంది. మౌలికవసతులు, వర్తకం, అనుసంధానత, భద్రత రంగాల్లో బాంగ్లాదేశ్‌లో భారత్ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టింది. అవామీ లీగ్‌తో భారత ప్రభుత్వం సన్నిహిత సంబంధాలు




ముజిబుర్ విగ్రహంపై దాడి


కలిగివుం డటంతో అంతర్జాతీయంగా ఏవిధమైన విమర్శలు వచ్చినా బాంగ్లా ప్రభుత్వానికి అండగా నిలిచింది. బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ), జమాతే ఇస్లా మీ (జెఐ) ఈ రెండు విపక్ష పార్టీలు పాక్‌కు అనుకూలంగా వ్యవహరిస్తుండటం వల్ల ఇవి అధికారంలోకి రావడం భారత్‌కు ఎంతమాత్రం ఇష్టంకాదు. చారిత్రకంగా బీఎన్‌పీ భారత్ వ్యతిరేక వైఖరి అనుసరిస్తోంది. గత జనవరి పార్లమెంట్ ఎన్నికల తర్వాత 'ఇండియా ఔట్' ప్రచారాన్ని ముందుకు తీసుకు వచ్చింది కూడా. ఒకవేళ బీఎన్‌పీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినా, తన భారత వ్యతిరేక అజెండాను పూర్తిగా అమలుచేయడం సాధ్యంకాదు. ముఖ్యంగా సుదీర్ఘమైన సరిహద్దు కలిగివుండి, బలీయమైన ఆర్థిక సంబంధాల నేపథ్యంలో, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా బాంగ్లాదేశ్ ప్రస్తుత విదేశాంగ విధానంలో మార్పులు చేయడానికి సాహసించే పరిస్థితి లేదు. భారత్ ఆర్థిక ప్రాధాన్యతను బాంగ్లాదేశ్ ఎట్టి పరిస్థితుల్లో తగ్గించడం సాధ్యంకాదు. ఎందుకంటే భారత్ వ్యూహాత్మక, నిర్మాణాత్మక పెట్టుబడులు అత్యధిక స్థాయిలో కొనసాగుతుండటమే కారణం. భారత్ మాదిరిగానే చైనా కూడా అవామీలీగ్‌తో అనుకూల వైఖరినే అనుసరించింది. ముఖ్యంగా ఈ పార్టీ అందిస్తున్న సుస్థిర నాయకత్వం, తమ దేశ పెట్టుబడులను కూడా అంగీకరించడం ఇందుకు కారణం. అవామీలీగ్‌తో చైనా కమ్యూనిస్టు పార్టీకి సైద్ధాంతికంగా పొసగ నప్పటికీ ఆర్థిక కారణాలు రెండు దేశాలను కలిపి వుంచాయి. హసీనా తర్వాత ఏర్పడే ప్రభుత్వంతో సత్సంబంధాలు నెలకొల్పుకోవడంలో చైనాకు పెద్దగా ఇబ్బంది లేకపోయినప్పటికీ, అవామీలీగ్ అనుస రిస్తున్న భారత్–చైనాల అను కూల వైఖరిని బీఎన్‌పీ తీవ్రంగా విమర్శించిన నేపథ్యం ఆ దేశాన్ని కొంత మేర సందిగ్ధానికి గురిచేస్తోంది. అయితే తనకు 'బానిస'గా వ్యవహరిస్తున్న పాక్ అనుకూల పార్టీ కనుక అంత కష్టపడాల్సిన అవసరం వుండదు.

**అమెరికా వ్యూహం**

ఇక అమెరికా విషయానికి వస్తే దక్షిణాసియా ప్రాంతంలో పరస్పర శత్రువులుగా వ్యవహరిస్తున్న భారత్–చైనా దిగ్గజాల మధ్య హసీనా ప్రభుత్వం సమర్థవంతమైన రీతిలో సమతుల్యతను పాటిస్తూ, దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లడంలో సాధించిందని అమెరికా భావిస్తోంది. అయితే గత పార్ల మెంట్ ఎన్నికలు అప్రజాస్వామిక రీతిలో జరిగాయని అభిప్రాయపడుతోంది. విపక్షాలు పూర్తిగా ఈ ఎన్నికలను బహిష్కరించిన నేపథ్యంలో జరిగిన ఎన్నికలను అమెరికా, బ్రిటన్ మానవహక్కుల సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. హసీనా ప్రభుత్వ హయాంలో మానవహక్కుల ఉల్లంఘన తీవ్రస్థాయిలో చోటు చేసుకున్నదని అమెరికా కూడా ఆరోపిస్తోంది. ఇదిలావుండగా బాంగ్లాదేశ్ సమీపంలోని సెయింట్ మార్టిన్ ద్వీపంలో ఒక నౌకాస్థావరాన్ని ఏర్పాటు చేయాలని అమెరికా తలపిస్తున్నది. ఇందుకోసం ఈ దీవిని తమకు లీజుకివ్వాలని బాంగ్లాదేశ్‌ను ఎప్పటినుంచో కోరుతోంది. దీనికి అంగీకరించని హసీనా ప్రభుత్వం ఎక్కువ కాలం కొనసాగడం అమెరికాకు సుతరామూ ఇష్టం లేదు. జో బైడెన్ ఈ ఉద్దేశాన్ని దాచుకోలేదు. పలుమార్లు వ్యక్తంచేశారు కూడా. ఈ నేపథ్యంలో బాంగ్లాదేశ్‌ను 'బాల్కనైజేషన్' (మతం ప్రాతిపదికన విడగొట్టడం)కు గురిచేయాలని అమెరికా కుట్రపన్నుతోందంటూ పరోక్షంగా హసీనా గతంలో ఆరోపించారు. మయన్మార్‌లోని కుకి–చిన్ ప్రాంతం, బాంగ్లాదేశ్‌లోని ఛత్తోగ్రామ్ పర్వత ప్రాంతాలు, భారత్‌లోని మిజోరంలోని కొంత భాగంతో కలిపి క్రైస్తవ మెజారిటీ దేశాన్ని ఏర్పాటు చేయాలన్నది అమెరికా ఉద్దేశం. ఆ విధంగా ఏర్పడిన ప్రాంతంలో తమ సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేయడం ద్వారా దక్షిణాసియా ప్రాంతంలో భారత్, చైనాలను నియంత్రించాలన్నది దాని లక్ష్యం. ఇందుకు అడ్డుగా ఉన్న హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టడానికి పావులు కదిపింది. అమెరికా దౌత్యవేత్త 'డోనాల్డ్లు' కీలక సూత్రధారి. ఇప్పుడు అమెరికా లక్ష్యం నెరవేరింది కనుక సెయింట్ మార్టిన్ ద్వీపం తను చేజిక్కించుకో గలుగుతుందా అన్నది ప్రశ్న. అదే జరిగితే దక్షిణాసియా భౌగోళిక రాజకీయాల్లో అమెరికా పెత్తనం ఖాయం!



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్




## 36 అజమహారాజు

ఇక్ష్వాకు వంశంలో జనించి, వంశఖ్యాతి నుద్దీపింపచేసిన రఘుమహారాజుకు బ్రహ్మ ముహూర్తంలో కుమారస్వామిని బోలిన కుమారుడు కలిగాడు. అజముహూర్తలలో జన్మించడంవల్ల తండ్రి ఆతనికి బ్రహ్మ పేరైన అజుడనే పేరుపెట్టాడు. ఆ బాలుడు పరాక్రమోపేతుడై దీపము నుంచి వెలిగించి వేరొక దీపంవలె తండ్రిని పోలి ఉన్నాడు. గురువుల వద్ద అన్ని శాస్త్రార్థాలను నేర్చి, యౌవనుడై యౌవ రాజ్యాధికారి అయ్యాడు. విదర్భాధిపతి భోజరాజు తన చెల్లెలు ఇందుమతీ స్వయంవరానికి అజుని రప్పించదలచి రఘుమహారాజు వద్దకు దూతను పంపాడు. సత్సంప్రదాయుడైన భోజునితోడి వియ్యం వాంఛనీయమని తలచినవాడై రఘువు, కుమారుడు అజుని తగిన పరివారంతో భోజుని ప్రధాన నగరికి పంపాడు. భోజుడు చేసిన సకల సదుపాయముల వలన అజునకు అరణ్యంలోనూ రాజయోగ్యంగానే అనిపించాయి. చాలా దూరం ప్రయాణించడం వలన అలసిన తన సైన్యాన్ని నర్మదానదీ తీరంలో నిలిపి వేశాడు. అక్కడ మతంగఋషి శాపకారణంగా గజ రూపంలో ఉన్న ప్రియదర్శనుడనే గంధర్వరాజు కుమారుని శాపంబాపి, ఆతని నుంచి సమ్మోహమనే అస్త్రం పొందాడు. తరువాత గంధర్వుడు కుబేరుని ఉద్యానానికి, అజమహారాజు విదర్భ దేశానికి తరలి వెళ్లారు. విదర్భరాజు సంతోషంతో ఉప్పొంగిన సముద్రుడిలా చంద్రునిబోలిన అజమహారాజుకు స్వాగతం పలికాడు. సకల మర్యాదలతో సువర్ణ మంగళకలశాలతో నిండి ఉన్న క్రొత్త విడిది ఇంటిలో ప్రవేశించాడు అజమహారాజు. ఇందుమతిని అపేక్షించి ఎందరో రాజులు ఆ రాజగృహ మంది రానికివచ్చి ఉండడంతో రూపవతి అయిన ఇందుమతి తనకు లభించునో! లేదో! అనే చింతతో అజ మహారాజుకు నిద్రదూరమైంది. వందిపుత్రుల మేల్కొలుపుతో తెల్లవారగలేచి ఆజమహారాజు కాల్య కరణీయములు తీర్చుకొని స్వయంపర యోగ్యమైన అలంకారంతో స్వయంవర స్థానానికి చేరుకున్నాడు. అక్కడ దేవతల విలాసంతో మనోహర అలంకారాలతో కూర్చున్న రాజులను చూచాడు. రతి ప్రార్థనపై ఈశ్వర ప్రసాదంతో తిరిగి పొందిన దేహం గల మన్మథునిలాంటి అజమహారాజును అక్కడి రాజులు గమనించి, తమ ఆశను వదులు కొన్నారు. రత్నఖచిత సింహాసనంపై ఆసీనుడైన అజ మహారాజు నెమలిని ఎక్కిన కుమారస్వామిని పోలి ఉన్నాడు. రాజుల కాంతులు మేఘాలలో అనేకాలుగా పుట్టి ఒకటిగా గన్నట్టు మెరుపు దండంలా మెరుస్తూ ఉన్నారు. వారిలో అజమహారాజు మిన్నగా చూపరుల ఆకట్టు కుంటున్నాడు. వందిమాగధుల స్తోత్ర పఠానంతరం మగని వరించేందుకు ఇందుమతీదేవి మేనాపై ఎక్కి రాజమార్గం ప్రవేశించింది. అతిలావణ్యవతి అయిన ఆమెపై రాజ కుమారులంతా ఏకాగ్రచిత్తులయ్యారు.

శృంగార చేష్టా విశేషాల ద్వారా వారు ఇందుమతి చూపును ఆకర్షింప ప్రయత్నించగా, ఆమె వారిని అవలక్షణులుగా తలచింది. వాక్పటిమ గల సునంద అనే ద్వారపాలకురాలు ఇందుమతిని ఒక్కొక్క రాజు వద్దకు తీసికొనిపోయి, వారి ఘనతను వర్ణింప సాగింది. మగధరాజగు పరంతపుని, అంగ దేశాధీశుని అవంతీక్ష్మాపాలుని, అనూపదేశాధిపతిని, మాహిష్మతీ రాజు ప్రతాపుని, శూరసేన దేశాధీశుని, కళింగాధిపతి హేమాంగదుని, నాగపురాధీశుని.. ఇలా క్రమంగా దాటుకుంటూ, ఇందుమతి అజమహారాజును సమీపించింది. ఆతని చక్కదనం చూడగానే ఇందుమతికి ఇతర రాజుల కడకు వెళ్లాలని ఇచ్ఛగించలేదు. సునంద ఇక్ష్వాకు వంశాన్ని, అజుని పరాక్రమాన్ని వర్ణించగా, ఆమె ప్రీతిపూర్వక మందస్మిత వదనంతో యిప్ప పూమాలు అజుని కంఠాన్ని అలంకరించింది. అన్ని గుణములతో అనురూపులగు ఇందుమతి అజ మహారాజుల దాంపత్యానికి పౌరులు సంతోషించి, 'అనురూపుడగు చంద్రుని గూడిన వెన్నెల సుమీ ఈమె' అని శ్లాఘించారు. ఆ మాటలు ఇతర రాజుల చెవులకు ములుకుల్లా సోకాయి .కుమార స్వామితో కూడిన దేవసేనలా అజునితో కూడి ఇందుమతి నగర ప్రవేశం చేసింది.

**– 'రమ'**

**జాగృతి 24.8.1962,సంచిక నుంచి**




## క్రమశిక్షణాయుతుడు వైశంపాయనుడు

ఆధ్యాత్మికం

వైశంపాయనుడు వ్యాస మహర్షి శిష్యులలో ఒకరు. వేదాలు ఏకీభూతమై ఉన్నప్పుడు గురువాజ్ఞ ప్రకారం చతుర్వేద సూత్రాలు రాశాడు. యజుర్వేదాన్ని అధ్యయనం చేసి గురువు ఆదేశానుసారం ఆ వేదాన్ని ఇరవై ఏడు శాఖలుగా విభజించి తన శిష్యులతో ముల్లోకాలకు వ్యాపించేలా చేశాడు. ఈయనను భాషాచార్యుడు అనీ వ్యవహరిస్తారు.

వైశంపాయనుడు క్రమశిక్షణ గల శిష్యుడిలానే, అవే లక్షణాలు గల గురువు కూడా. తాను ప్రదర్శించినట్లు గురుభక్తి, వినయ విధేయతలు గల వారినే శిష్యులుగా అంగీకరించే వాడు. యాజ్ఞవల్క్యుడిని చూసిన ఆయన, ఆతనిలో ఉత్తమ లక్షణాలు ఉన్నట్లు భావించి శిష్యుడిగా అంగీకరించాడు. యాజ్ఞవల్క్యుడు కూడా గురువు అంచనాలకు మించి వినయ విధేయతలు ప్రదర్శిస్తూ, యజుర్వేదం, వేద రహస్యాలు, పరమార్థ రహస్యాలు ఇతర శిష్యుల కంటే ముందే నేర్చుకున్నాడు. అయితే కాలక్రమంలో ఆతనిలో గర్వం కనపడిసాగింది. 'అహంకారం ఉండ కూడదు' అన్న గురువు వైశం పాయని మాటలు పెడచెవిన పెట్ట దంతో, తాను నేర్పిన వేదం అక్కడ కక్కేసి వెళ్లాలని బహిష్కరించాడు (అయితే అలా విసర్జితమైన విద్య అపూర్వమైనది కనుక దానిని వృథా పోనీయక మునులు తత్తరీ పక్షుల రూపంలో సంగ్రహించి వారు తమ శిష్యులకు బోధించారు).

# శ్రీకృష్ణుని వారసులుగా జీవిద్దాం

36

ద్వాపరయుగాంతంలో అంటే దాదాపు ఐదువేల ఏళ్లకు పూర్వం, శ్రీకృష్ణుడు దీపావళి ముందురోజున నరకాసురుడనే రాజును సంహ రించాడు. చారిత్రాత్మకమైన ఆ విజయాన్ని కొని దాని నుంచి స్ఫూర్తిని పొందడం కోసం ఆనాటి నుంచి దీపావళి జరుపుకొంటున్నాము. 'దీపావళి' అన్న పేరు కూడ బహుశా అప్పటి నుండే ప్రారంభమయి ఉండవచ్చు.

శ్రీకృష్ణునికి, నరకునికీ యుద్ధం రాత్రి పూట జరిగింది. అందువల్ల కొన్ని వందల దివిటీలు అవసరమై ఉంటాయి. అందువల్ల అది దీపావళి (దీపముల వరుస) అయ్యింది. మనం ప్రముఖుల జన్మదిన వేడుకలు జరుపుకొన్నప్పుడు వారికిష్టమైన పనులు చేస్తుంటాం. అలా చేయడం వల్ల వారి ఆదర్శాలను సదా మనం పాటించ డానికి సన్నద్ధులమై ఉంటామని సూచన ప్రాయంగా తెలియజేయడమే. అలాగే దుష్టశక్తులు నశించిన నరకచతుర్దశి, దీపావళి రోజులలో మన జాతీయ వీరుడైన శ్రీకృష్ణుణ్ణి స్మరించుకొనడం మాత్రమే గాక ఆయన వలెనే సమాజ వ్యతిరేకులనే చీకట్లను అంతం చేయడానికి ఆత్మవిశ్వాసం అనే దీపము వెలిగిస్తున్నాం. అయితే కేవలం దీపాలు వెలిగించిన ప్రదర్శి నంత మాత్రాన సమాజానికి హితం జరుగదు. ఎప్పటికప్పుడు కృషి అవసరం. చీకట్లను పారదోలడానికి సూర్యుడు ప్రతిరోజూ ప్రయత్నిస్తూనే ఉంటాడు. నరకాసురుని వారసులు ప్రతి సమయంలోను ఉంటారు. అందువల్ల శ్రీకృష్ణుల అవసరం ఎప్పుడూ ఉంది. అందువల్ల దీపావళి నాడు దీపములు వెలిగించినా, యుద్ధసన్నద్ధమునకు చిహ్నంగా బాణసంచారము (టపాకాయలు) పేల్చినా అవి లక్ష్యాలు. వాటివల్ల గత విజయాలను గుర్తుకు తెచ్చుకొని జాతీయ సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి స్ఫూర్తిని మాత్రమే మనం పొందుతాము. ఆ స్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే దీపావళిని, కానీ మరో పండుగను కానీ జరుపుకొనడంలో గల సామాజిక ప్రయోజనం సిద్ధిస్తుంది.

మన దేశంలో ధర్మం, సంస్కృతి, నాగరికత, సంప్రదాయాలు సామాజిక ప్రయోజనానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాయి. యజ్ఞాలు, దేవాలయ నిర్మాణాలు, రాజుల జైత్ర యాత్రలు...ఇవన్నీ వ్యక్తి స్వార్థానికి కాక సమాజ హితానికై నిర్దేశించారు మన పూర్వికులు. అయితే వీటిని వ్యక్తిగత స్వార్థానికి మాత్రమే ఉపయోగించుకోవాలనుకునే వారు లేకపోలేదు. నరకాసురుడు అటువంటి వాడే. తన స్వార్థం కోసం యజ్ఞంలో బలి ఇవ్వడానికోసం అనేక కన్యలను (పదహారు వేలమంది) తెచ్చి బంధించి ఉంచాడు. శ్రీకృష్ణుడు నరకాసురుని వధించడం ముఖ్యంగా అమాయకులైన ఆ అబలలను కాపాడడం కొరకే. నేడు మనలో కూడా అధికులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం పూజలు, యజ్ఞాలు, జపాలు, తపాలు చేస్తుంటారు, సమాజం సంగతివారికి పట్టదు.

దీపావళి రోజున మంచి భోజనం చేయడం




పరమావధి కాదు. చదువుకున్న వారిలోనే ఈ వేర్పాటుభావాలు ఎక్కువగా ఉన్నాయి. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇప్పటికీ దీపావళికి వారం పది రోజుల ముందు నుంచీ రాత్రిపూట పెద్ద దీపం వెలిగించుకొని పల్లెపల్లెకూ భజనలు చేస్తూ పర్యటిస్తారు. నరకాసురునితో జరిగిన యుద్ధంలో పడిపోయిన సత్యభామ కాలి అందెను వెదకడంకోసం అంత పెద్ద హంగామా చేస్తారు. ఇది తెలివి తక్కువతనం కాదు. వందలాదిమంది సామూహిక యాత్రలు జరపడం వల్ల వ్యక్తుల మధ్య సన్నిహిత తత్వం ఏర్పడు తుంది. పరస్పర అవగాహన పెరుగుతుంది. విద్యావంతులు దీపాలు పట్టుకొని తిరగనక్కర లేదు. దీపావళి లాంటి జాతీయ పండుగల సందర్భంలో సమావేశమై జాతీయ సామాజిక సమస్యలను చర్చించవచ్చు.

వ్యక్తిగత స్వార్థాలతో నరకాసురుని వారసులు కాకుండా, సామాజిక హితం కోరే శ్రీకృష్ణుని భావాల నుండి స్ఫూర్తి పొందినప్పుడే మనకు నిజమైన 'దీపావళి'.

– పర్జన్య

జాగృతి, దీపావళి ప్రత్యేక సంచిక 1983

---

గురువును వీడిని యాజ్ఞ వల్క్యుడు జ్ఞాన శూన్యుడై, పశ్చాత్తాపంతో సూర్యభగవానుడిని ప్రసన్నం చేసుకొని వేదభాగాన్ని కొంత అవగతం చేసుకున్నాడు. దానిని శుక్ల యజుర్వేదం అంటారు.

అత్యంత గురుభక్తి కలిగిన ప్రియశిష్యుడైనా సరే..! అహంకారాన్ని సహించరాదన్నది వైశం పాయనుడి తత్వం. తాను వ్యాసభగవానుడి ప్రియ శిష్యులలో ఒకడైనా, తాను ప్రయోజకుడైనా గురువువద్ద ఆధిక్యతను ప్రదర్శించలేదు. అందుకు యజుర్వేద ప్రచారం, జనమేజయుడికి మహాభారత గాథ వినిపించే బాధ్యతలు వినయంగా స్వీకరించ డాన్ని పెద్దలు ఉదాహరణగా చెబుతారు. పాండవ వంశాంకురం జనమేజయుడికి పురాణ గాథలు వినడం అంటే మక్కువ. ఒకసారి శిష్య సమేతంగా రాజమందిరానికి వెళ్లిన వ్యాసమహర్షికి మహారాజు గౌరవమర్యాదలతో స్వాగతం పలికి, తనకు కౌరవ పాండవులు గురించి వివరించాలని విన్నవిం చాడు. దాంతో తన రచన మహాభారత గాథను వినిపించే బాధ్యతను శిష్యుడు వైశంపాయనుడికి అప్ప గించగా, ఆయన గురువుకు నమస్కరించి, దానిని తన పూర్వ జన్మ సుకృతం' గా భావించాడు.

'జనమేజయుడు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ భారత గాథ వినిపించాడు. తన 'నీతి ప్రకాశిక'లో యుద్ధనీతిని వివరించాడు. మొత్తం ఎనిమిది సర్గలలో ప్రాచీన భారతీయ శస్త్రస్త్రాలు, సుమారు నూటముప్పయ్ ఆరు రకాల ఆయుధాలు, సైన్య సమీకరణ,సైనిక విన్యాసం, సేనానాయకుడి విధులు తదితర అంశాలు వర్ణితమయ్యాయి. అన్ని విద్యల్లో నిష్ణాతుడైన ఆయన వేదవ్యాప్తిలో పాలు పంచుకుని మార్గదర్శక రుషులలో ఒకరుగా నిలిచారు.

–రామచంద్ర రామానుజ

---

## వివేకానంద సూక్తిశతి


**Purity in thought, speech, and act is absolutely necessary for anyone to get religious.**

మనసునందు నీవు మరవకు సత్యమ్ము
మాటలందు గూడ మరచిపోకు
కర్మలందు చూపు కఠిన సత్యమైన
వినుడి స్వామి సద్వివేక వాణి!!





బండిరాజుల శంకర్



# జలనిధితో ఇరు ప్రాం

ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా కొన్ని జిల్లాల్లో నీటి వనరులు పూర్తిగా నీటితో నిండిపోగా రాయలసీమ రైతులను మాత్రం దురదృష్టం వెన్నాడుతోంది. కృష్ణానది భారీ వరదలతో శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల జలాశయాలు నిండాయి. రాయలసీమకు నీళ్లు వస్తున్నాయి. దాంతో సీమ రైతులు సాగు, తాగునీటికి ఇబ్బందులు ఉండవని సీమ రైతులు సంబరపడ్డారు. ఇంతలోనే తుంగభద్ర డ్యామ్ గేట్లు కొట్టుకుపోవడంతో బ్యారేజీలోని 65 టీఎంసీల నీటిని సముద్రంలోకి వదిలేయాల్సి వచ్చింది. ఇది కర్నూలు, అనంతపురం, కడప జిల్లా రైతులకు తాగు, సాగునీటి అవసరాలపై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది.

ఎగువ ప్రాంతాల్లోని వర్షాలతో కృష్ణానదిపై ఉన్న జలశయాలన్నీ నిండుకుండల్లా తొణికిసలాడు తున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజీ వరకు వరద నీరు భారీగా చేరింది. జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం ప్రాజెక్టుకు 4 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా సాగర్‌కు రోజూ 3 లక్షల క్యూసెక్కులకు పైగానే నీరు విడుదల చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ జలవిద్యుత్ ఉత్పత్తికి 26,826 క్యూసెక్కులు, తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తికి 38,528 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుండడంతో మొత్తం 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 585.30 అడుగులుగా, పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నిల్వ 298.30 టీఎంసీలుగా నమోదైంది. పులిచింతల జలాశయం పూర్తి నీటి నిల్వసామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34 టీఎంసీలుగా నమోదైంది.

**కర్నూలు, కడపకు కృష్ణానీరు**

కర్నూలు, కడప జిల్లాకు కృష్ణాజలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు పోతిరెడ్డిపాడు నీటి నియంత్రణ కేంద్రం నుంచి నీటిని విడుదల చేశారు. కర్నూలు జిల్లాలోని వెలుగోడు నుంచి కృష్ణా జలాలు తెలుగు గంగ అంతర్భాగ ప్రాజెక్టుల్లో ఒకటైన సబ్సిడరీ రిజర్వాయర్ (ఎస్ఆర్–1)కు చేరుకోగా అక్కడనుంచి ఎస్ఆర్–2కు విడుదల చేశారు. 17 టీఎంసీల సామర్థ్యంగల బ్రహ్మసాగర్ జలాశయానికి నీటిని విడుదల చేశారు. దీని పూర్తి నిల్వసామర్థ్యానికి అనుగుణంగా నీరు చేరాలంటే 60 రోజులు పడుతుంది. నెల తర్వాతనైనా ఆయకట్టు క్రింద సాగుకు అవకాశం ఏర్పడుతుందన్న ఆశల్లో రైతులు ఉన్నారు. జిల్లాలో 96 వేల ఎకరాల ఆయకట్టు తెలుగుగంగ కింద సాగవుతుంది. గాలేరు–నగరిలో అంతర్భాగంగా ఉన్న గండికోట రిజర్వాయర్‌ను 27 టీఎంసీల సామర్థ్యానికి పైగా ఉండేలా నిర్మించారు. ప్రస్తుత నీటిమట్టం 1.44 టీఎంసీలు మాత్రమే ఉంది. కర్నూలు జిల్లా అవుకు రిజర్వాయర్ నుంచి 11,500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రోజు ఒక టీఎంసీ నీరు చేరే పరిస్థితులు కనిపిస్తుండడంతో ఐదు వారాలకు అటు ఇటుగా గండికోట నిండే అవకాశం ఉంది. గండికోట నుంచి పైడిపాలెం, సీబీఆర్ లిఫ్టులకు, వామికొండ, సర్వారాయ సాగర్ రిజర్వాయర్‌లకు నీరు విడుదల చేసే అవకాశం ఉండడంతో పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం ప్రాంత రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుంది. ఈ ఏడాది జిల్లాలో వర్షాలు రాకపోయినా కృష్ణమ్మ కరుణించడంతో కడప జిల్లాలోని బద్వేలు, మైదుకూరు, నియోజవర్గాలకు తెలుగుగంగ ద్వారా, జమ్మలమడుగు, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలకు గండికోట ద్వారా, పొద్దుటూరు, కడప, మైదుకూరు నియోజకవర్గాలకు కడపకు కేసీ కెనాల్ ద్వారా ఆలస్యంగానైనా నీరు అందనుండడంతో రైతులు చాలావరకు గట్టెక్కే అవకాశం కనిపిస్తోంది.

**పెన్నానదిలో వరద ప్రవాహం**


పెన్నానదిలో జల ప్రవాహం క్రమేణా పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి విడుదలైన నీరు కుందూ నదిలోకి చేరుతోంది. పెద్దముడియం, రాజుపాళెం, దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలాల మీదుగా కుముద్వని పెన్నాలో కలుస్తోంది. కమలాపురం, వల్లూరు, చెన్నూరు, కడప, సిద్దవటం, ఒంటి మిట్ట మండలాల నుంచి దిగువ ప్రాంతంలోని సోమశిల జలాశయంలోకి పరుగులు తీస్తోంది. ఈ రెండు నదుల పరివాహక ప్రాంతాల్లో తాగు, సాగునీటి బెంగ తాత్కాలికంగా తీరినట్లే.

**ఏటా కడలిల పాలు**

ఈ ఆనందం కలిగించే అంశం నాణేనికి ఒకవైపే. రెండో వైపున ఆవేదన మిగులుతోంది. ఎగువ ప్రాంతం నుంచి ఎప్పుడు వరదలు వచ్చినా ప్రకాశం బ్యారేజీ నుంచి వందల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. ఈ ఏడాది ప్రకాశం బ్యారేజీకి వరదలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 86.14 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయింది. 2019లో 501 టీఎంసీలు, 2020లో 439.19 టీఎంసీలు, 2021లో 332 టీఎంసీల నీరు కడలిలో కలిసింది. పులిచింతల వద్ద గల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని ఆరంభించడమే దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజీ వరకు నీటి పొదుపు ఉన్నప్పటికీ దానికి దిగువన మాత్రం ఎలాంటి అదుపూ లేదు. నీరు ఇలా వృథా సముద్రంలోకి వెళ్తుండడంతో బ్యారేజీకి 20 కిలోమీటర్ల దిగువన చోడవరం వద్ద బెలూన్ బ్యారేజీని నిర్మించాలని నవ్యాంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం సంకల్పించింది. తరువాతి ప్రభుత్వం (వైసీపీ) చోడవరం వద్ద, దానికి దిగువున శ్రీకాకుళం వద్ద ఒక్కొక్కటి 4.05 టీఎంసీల సామర్థ్యంతో రెండు మినీ బ్యారేజీలు నిర్మించాలని నిర్ణయించింది. అయితే శ్రీకాకుళం వద్ద బ్యారేజీని తొలుత నిర్మించాలని భావించింది. శ్రీకాకుళం వద్ద సముద్రం ఆటుపోటుల సమయంలో నీరు సమీప గ్రామాల్లోకి చొచ్చుకు వస్తోంది. దీంతో ఇక్కడ భూగర్భ జలాల పరిస్థితి మరింత ప్రమాదకరంగా ఉన్నందున రెండో బ్యారేజీ నిర్మాణం చేపట్టాలని వైసీపీ ప్రభుత్వం భావించినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ప్రకాశం బ్యారేజీ ఎగువ ప్రాంతాన్ని మినహాయిస్తే దిగువన నదీ పరివాహక ప్రాంతంలో చుక్క నీరు కూడా ఉండడం లేదు.

**ఎక్కడ చూసినా ఉప్పు నీరే..**

కృష్ణానది పెనమలూరు మండలంలోని గ్రామాలను ఆనుకుని సముద్రం సరిహద్దు వరకు ప్రవహిస్తోంది. చోడవరం, ఆ చుట్టుపక్కల గ్రామాల




ప్రజలు బోర్లు వేసినప్పుడు వచ్చే జలాల్లో స్వచ్ఛత ఉండడం లేదు. మోపిదేవి, అవనిగడ్డ చుట్టుపక్కల ప్రాంతాల్లో పరిస్థితి మరోలా ఉంది. పోటు సమయంలో సముద్రపు నీరు నదిలోకి వచ్చి చేరుతుంది.

ఇక అల్పపీడనాల సమయంలోనూ సముద్రపు నీరు రోజుల తరబడి నదిలో ఉంటోంది. ఈ కారణంగా ఆ పరిసర ప్రాంతాల్లోని భూములు చౌడు బారిపోతున్నాయి. ప్రకాశం బ్యారేజీ – చోడవరం బ్యారేజీ – మోపిదేవి బ్యారేజీల మధ్య ఏడాది పొడవునా నీరు నిల్వ ఉండేలా చేస్తే ఈ పరిస్థితులు మారతాయని జలవనరుల శాఖ అధికా రులు భావిస్తున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మినీ బ్యారేజీలను ముందుకు తీసుకెళ్తుందా? కొత్తగా మార్పులు చేర్పులు చేస్తుందా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

తుంగభద్రపై ఆశలు వదులుకోవాల్సిందేనా తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ వరద నీటిలో కొట్టుకుపోవడంతో నీరు వృథాగా పోయి కర్ణాటక సహా తెలుగు రాష్ట్రాల ఖరీఫ్ సాగు ప్రశ్నార్థకంగా మారింది. గత రెండేళ్ల కాలంలో తుంగభద్ర ప్రాజెక్టుకు ఎన్నడూ లేనివిధంగా ఈసారి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. నిర్ణీత సమయాని కంటే ముందుగానే కాల్వలకు నీరు వదిలారు. ఎల్లెల్సీ (దిగువ కాల్వ) కింద కర్నూలు జిల్లా పరిధిలో ఖరీఫ్‌లో 45 వేల ఎకరాలు, రబీలో 1.08 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. అనధికారికంగా రెట్టింపులో ఆయకట్టు ఉంటుంది. ప్రస్తుతం సమృద్ధిగా నీరు ఉండటంతో చాలా ప్రాంతాల్లో రైతులు నాట్లు వేశారు. మరికొందరు రూ.వేలు వెచ్చించి పొలాలను సిద్ధం చేసుకున్నారు. ఈ క్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటు కొట్టుకుపోవడంతో అన్నదాతల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఆదోని, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజక వర్గాలతో పాటు వందలాది గ్రామాలకు ఎల్లెల్సీ ద్వారానే తాగునీరు అందుతుంది. గతేడాది దిగువకాల్వ 121 కి.మీ వద్ద కాల్వ స్తంభం కొట్టుకుపోవడంతో పొలాలకు నీరు అందలేదు. ఈ ఏడాది పుష్కలంగా నీరున్నా గేటు కొట్టుకుపోవడంతో అన్నదాతల పరిస్థితి దయనీయంగా మారింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పంటకైనా నీరందుతుందా? లేదా? అన్న సందిగ్ధంలో రైతులు ఉన్నారు.

తుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్ కొట్టుకు పోయిన అంశం అనంతపురం జిల్లాలోని హెచ్చెల్సీ ఆయకట్టు రైతాంగానికి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. తాగు, సాగుకు జీవనాధారంగా ఉన్న హెచ్చెల్సీపై దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. నిండుకుండలా ఉన్న టీబీ డ్యాంను చూసి రెండు రాష్ట్రాల ప్రజలు, రైతులు ఆనంద పడ్డారు. అంతలోనే ఓ గేట్ కొట్టుకు పోయిన నీరంతా వృథాగా పోతుండటంతో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. జిల్లాలోని కణేకల్లు, బొమ్మనహాళ్, విడపనకల్లు, ఉరవకొండలతో పాటు వివిధ ప్రాంతాల్లో పంటల సాగు చేయడానికి హెచ్చెల్సీ జలాలే జీవనాధారం. జలాశయం వద్ద నుంచి 105 కి.మీ. పొడవునా ప్రయాణించి ఆంధ్ర సరిహద్దులకు చేరడానికే కోట్లు ఖర్చు పెట్టి హెచ్చెల్సీని ఆధునికీకరించారు. సరిహద్దు నుంచి హెచ్ఎల్ఎంసీ, బీబీసీ ప్రాంతాల మీదుగా పీఏబీఆర్‌కు నీరు చేరి జిల్లాలోని అనంతపురం నగరంతో పాటు వివిధ ప్రాంతాలకు శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా తాగునీరు అందిస్తారు. ముఖ్యంగా హెచ్చెల్సీ ద్వారా 92 టీఎంసీలు వాటా రావాల్సి ఉండగా నీటి లభ్యతను బట్టి 26 టీఎంసీల దాకా నీరు ప్రతి ఏడాది అందుతున్నాయి. అందులో పది టీఎంసీల దాకా హెచ్చెల్సీ జలాలు తాగునీటికి వాడుకోవాల్సి ఉంటుంది. మిగిలిన జలాలను సాగు కోసం వినియోగించు కుంటారు. హెచ్చెల్సీ కాలువకు 15 రోజుల కిందట నీరు విడుదల చేశారు. ఇప్పటి వరకు రెండు టీఎంసీలు కూడా జిల్లాకు అందలేదు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా క్రస్టిగేట్ చైన్‌అంక్ తెగిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

తుంగభద్ర ఎగువ కాలువకు జలాశయం నుంచి 1500 క్యూసెక్కుల మేరకు సరిహద్దులో అందు తుండటంతో రైతులు ఆయకట్టులో వరినాట్లు సాగు చేయడంలో నిమగ్నమయ్యారు. చివరి ఆయకట్టులో ఇప్పుడిప్పుడే వరినారు వేస్తున్నారు. రాయదుర్గం, ఉరవకొండ లాంటి పట్టణాలకు తాగునీరు అందించేందుకు నిర్మించుకున్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపుకునే పనిలో భాగంగా కాలువ నుంచి నీటి పంపింగ్ ప్రక్రియ ప్రారంభించారు. వేసవిలో ఇబ్బంది లేకుండా ఉండటానికి తాగు నీటి అవసరాలకు పది టీఎంసీల మేరకు నీటిని కేటాయించారు. దీంతో ఓ వైపు పంపింగ్ ప్రక్రియ జరుగుతుండగా మరో వైపు వరినాట్లు సాగుతున్నాయి. ఈనేపథ్యంలో క్రస్ట్ గేట్ కొట్టుకుపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

**వర్షాలు కురిస్తేనే..**

సాధారణంగా జూలై నెలలో కురిసే వర్షాలతో జలాశయంలో నీరు మెండుగా చేరుకుని ఆగస్టు రెండో వారానికి జలాశయం పూర్తిగా నిండిపోతుంది. ఈ ఏడాది భారీ వర్షాలు కురవడం, ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరదనీరు చేరి తక్కువ సమయంలోనే జలాశయం నిండిపోయింది. వంద టీఎంసీలకు మించి నీటి నిల్వతో నిండుకుండలా ఉండేది. దీంతో క్రస్ట్ గేట్లను ఎత్తి 30 వేల క్యూసెక్కుల నీరు నదికి వదులుతూ ఉండేవారు. ఒక్కసారిగా క్రస్ట్ గేట్ తెగిపోవడంతో పరిస్థితులు తారుమారయ్యాయి.

ఎగువ నుంచి నీటి లభ్యత క్రమేపీ తగ్గుముఖం పట్టి ఇన్‌ఫ్లో 25 వేల క్యూసెక్కు లకు పడిపోయింది. అయితే గతంలో ఆగస్టు చివరిలో కూడా వర్షాలు కురిసి జలాశయానికి సమృద్ధిగా నీరు చేరిన అవ కాశం ఉండటంతో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బోర్డు అధికారులు భావిస్తున్నారు.

– టిఎన్. భూషణ్, సీనియర్ జర్నలిస్ట్

కథ

# దాసాని పూలు

"శీనమ్మా...టిఫిను దబ్బాలో అన్నం బెట్టినవా..?"

"ఆ ఆ.. పెడతా ఉండాను. ఆదివారం కూడా నాకు ఈ రంది తప్పదు" ఇసుక్కుంటా బానట్లో తిరగమాత వేసిన చింతపండు గుజ్జులో కల్లుప్పు, పసుపు వేసి, కుంకుడుగాయంత ఇంగువ పెళ్ల చేసి కలిబెడుతోంది శీనమ్మ కుంపటి ముందర గూర్చొని. రోజు పొద్దనే పిలకాయలకి అన్నం క్యారేజీలు కడుతుంది ఆమె. ఈ ఆదివారం ఆ పనిలేదులే రవంతసేపు నడువాల్చొచ్చనుకుంటే పొగడ దొరువు కండ్రిగకు పోయి వస్తానన్నాడు. శీనమ్మ ఇంటాయన సత్తెయ్య, కొళాయి గుంట దగ్గర నీళ్లు పట్టి బొక్కెనలో పోసి నాలుగు చెంబులు నీళ్లు పోసుకున్నాడు తిరుపాలు. ఒంటిమీద నీళ్లు జారినట్లే ఆలోచనలు వస్తా, జారిపోతా ఉండాయి. తుండుగుడ్డ మొలకు చుట్టుకోని, గోచి తీసి ఇనపకమ్మీ మీద ఆరేసి, దేవుడింట్లోకి పోయి పటాల ముందున్న లక్క దబ్బాలో నించి విబూది నాలుగేళ్లకు రాసుకొని నుదిటిమీద అడ్డపట్టీలు పెట్టుకున్నాడు. దేవుడి పటాలకి దణ్ణం పెట్టుకున్నాడు. పంచలోకి వచ్చి దండెమ్మీద ఆరేసి ఉన్న నాలుగు మూరల పంచె నడుముకి చుట్టుకుని, ఖద్దరు బనీను వేసుకున్నాడు. బనీను నిండా చిరుగులే. మరి కొత్త బనీను కుట్టించి ఐదిళ్ల పైనే అయింది. ముందరింట్లో చిలక్కొయ్యకు తగిలించి ఉండే బులుగుల గీరల తెల్ల చొక్కా తొడుక్కుంటుంటే. సంక దగ్గర సర్రుమని చిరిగింది. ఇవేమి తిరుపాలుకు పట్టలేదు. ఈ తూరికి తమ నొసటన ఏమి రాసినాడో ఆ భగవంతుడు. గాల్లో దీపం పెట్టకుండా ప్రయత్నం చేయడమే మనవంతు. ఫలితం భగవంతుడిచ్చేది. అయినా ఏదో ఒక మూలన ఆశ బతుకుమీద.

శీనమ్మ ఇచ్చిన కాఫీ నీళ్లు తాగాడు. 'ఇంకో తూరి ఆలోచించకూడదా నువ్వు. పోయిన తూరి అంత ఆశ పడ్డాం. ఏమైంది? పెట్టినదంతా బూడిద పాలు' యూరియా సంచిలో డబ్బా పెట్టి చేతికిచ్చిన శీనమ్మ కళ్లల్లోకి ఓతూరి చూసి, గమ్మున సంచి తీసుకుని బైటికి నడిచాడు. తిరుపాలు పొయ్యే తలికి బస్సు కదలబోతుండాది. కండక్టర్ సత్తార్ హారను కొడతా ఉండాడు. గబాల్న బస్సు ఎక్కినాడు తిరుపాలు. బస్సు ముందుకు పోతా ఉంటే.. వేడిగాలి మొకానికి తగలతా ఉండాది. చేలన్నీ ఎండపోయి బీళ్లు పడి ఉండాయి దారిపొడుగునా. ఆకుపచ్చటి చేలు కనుచూపుమేరలో అవపడటంలే..

బస్సు కిటికికి కర్రతుమ్మ చెట్టు కొమ్మలు రాసుకుంటా పోయినాయి. కర్రతుమ్మ పచ్చటి పువ్వు నుంచి పుప్పొడి కళ్లల్లో పడి కళ్లు మండిరాయి తిరుపాలుకి. అందుకోసరమో లేక మరెందుకోసరమో కానీ కళ్లల్లోనించి నీళ్లు కారతా ఉండాయి. ఏ దుఃఖం గుండెల్లో కాల్వలు కట్టింది ఏమో! చెంపల మీదికి జారుతున్న కన్నీటిని పైగుడ్డతో ఒత్తుకున్నాడు.

ఆలోచనలు ఒక తట్టుకి నిలవడంలే. శీనమ్మ చెప్పినట్టు కయ్యలు అమ్మేస్తే ఈ యాతనంతా ఉండదు కదా అనుకున్నాడు. నేలతల్లిని అమ్ము కోవడం అనే ఆలోచన రాగానే గుండెల్లో పట్టేసినట్లే అయింది తిరుపాలుకు.

సరిగ్గా ఐదేళ్ల క్రితం ఉండే రెండెకరాల్లో సన్నాలు, డెబ్బై రెండు, మూడు పిడికిళ్ల రకాల వరి ఓ ఎకరాలో పండిస్తే, మెట్ట తాపున మిరప, పెసలు పండేవి. మిరప నారుతో పాటే మధ్యమధ్యలో టమెటా, వంగ, బెండనారు, తోటాకు, పనగంటాకు, గోంగూర వేస్తే అటు తిండి గింజలకు, ఇటు కూరాక్కు దిగుల్లేకుండా బతుకు గడిచిపోయేది. అట్టా బతుకులు ఏళ్లదిస్తే బాగానే ఉండేది కాని, ఊర్లో ఏదో ముసలం పుట్టింది. ఆశల స్థానే అత్యాశ నిచ్చెన మెట్లు గబగబా ఎక్కింది. పచ్చటి నేల తల్లి గుండెల్లో గునపాలు గుచ్చారు. పాడినిచ్చే పశువుల్ని తెగనమ్ముకున్నారు. ఒకళ్లిద్దరు తప్ప ఊరు ఊరంతా పంట పొలాలను తవ్వి చేపల గుంటలుగా మార్చారు. చేపలు, రొయ్యల ఇత్తనాలు నీళ్ల గుంటల్లో వదిలేస్తే లక్షల్లో లాభాలు కళ్ల జూడవచ్చు అనుకున్నారు. ఇంట్లో ఉండే నగానట్రా తాకట్టు పెట్టి మరీ గుంటలు తవ్వించారు. మట్టినంతా ఎత్తి కయ్యల చుట్టూ పోసి ఎత్తుగా గట్లు కట్టించారు. తమ మట్టి బతుకులు బంగారంగా మారతాయనుకున్నారు. తమ గుడిసెలు భవంతు లవుతాయని కలలుగన్నారు. అందరితో పాటు తాను కూడా కలలు గన్నాడు. శీనమ్మ మెళ్లో పసుపుతాడేసు కుని, ఉన్న ఒక్క బంగారు సరుడు తాకట్టుకిచ్చింది అయిష్టంగానే. తొలితూరి గుంటలు నిండడానికి మోటారు పంపుసెట్లు వాడారు. గుంటలు నిండాయి.

నేలతల్లి మీద తూట్లు పొడిచినందుకు కోపమో ఏమో ఆ ఏడాది ఒక్క చినుకు కూడా నేల రాల్లేదు. పెట్టిన పెట్టుబడి వొచ్చింది అంతే. అది వడ్డీలు తీర్చేదానికి కూడా చాల్లేదు. గుడిసెలు భవంతులుగా మారలేదు. బతుకులు ఎలిగిపోలేదు. రెండో తూరి మోటార్లల్లో నీళ్లు రాలేదు. గుంటల్లో నీళ్లు ఇంకి పోతా ఉండాయి. నెల్లూరు నుంచి ట్యాంకర్లు తెప్పించినా, బీడు పడ్డ కయ్యలో మాదిరి నీటి చుక్కలు ఆవిరైపోతున్నాయి. స్తోమతున్నోళ్లు మళ్లా బోర్లు తవ్వించుకున్నారు. తాను ఏ ఆధారం లేనోడు. తన గుంటల్లో కూడా నీళ్లు ఇంకి పోయినాయి. చేపలు సరిగ్గా ఎదగలా. తీరా చేపలు, రొయ్యలు అమ్మకానికి వొచ్చే సమయంలో వరదలు వొచ్చి మొత్తం కొట్టుకుపోయినాయి. నెత్తిన గుడ్డ మిగిలింది. మార్కెట్లో నష్టం వొచ్చింది. ఇంక జన్మలో రొయ్యల గుంటలు వద్దు అనుకున్నాడు తను. పోనీ తవ్విన గుంటలు మళ్లీ కయ్యలు చేయాలంటే ఎంత యాతన.

కయ్యలు రొయ్యల గుంటలు చేసినాక ఇప్పటికి ఒక్క తూరి కూడా కప్పల బెకబెకలు ఇనింది లేదు. వానపాములు, ఎర్రలు, నత్తలు, వానకారు కోయిలలు అయిన నీళ్లపాములు, గాజలశెట్టి పురుగులు, కయ్యలను ఊతం చేసుకుని ఊంటూ, నేల సారాన్ని పెంచే జీవులన్నీ మాయమైపోయాయి. చేపల గుంటలు పాచి పట్టకుండా చేసిన సున్నం పొడి, రొయ్యల, చేపల దాణాలో ఉండే రసాయనాల వల్ల ఆ జీవులన్నీ నశించిపోయినాయి. నేల సారం మొత్తం కొట్టకపోయి చౌడు భూములైనాయి. పచ్చని పంట చేల మీదికి అప్పుడప్పుడూ వచ్చి పలకరించే జముడు కాకులు, పక్షుల జాడే లేదు. వానలు పదితే పంట



వెయ్యవచ్చు అని ఎదురు చూడడమే మిగిలింది. ఒక్క పదును వాన పడి ఎన్ని ఏళ్లయిందని, కయ్యల్లో చాడ పెట్టి, చెంగోవాలు కట్టి, మడుల్లో నాగాలి పత్రుతో దున్ని ఎన్నిదినాలయిందని..? పచ్చని పంట కళ్లచూసి ఎన్ని దినాలయిందని..?

బిడ్డలను సాకేదానికి నెల్లూరు సంతపేటలో ఓ చిల్లర అంగట్లో లెక్కలు రాసే గుమస్తా పనికి కుదురుకున్నాడు. ఇదిగో ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత తినీ, తినకా దాచిపెట్టిన డబ్బుతో కయ్యలో కొత్త బోరు చేయిద్దామని బయలుదేరాడు. అరిచేతుల్లో పీచు టెంకాయ పట్టుకుని, మెట్ట కయ్య అంతా తిరిగి పడమటి మూలన టెంకాయ నిట్టనిలువుగా లేచిందని, అక్కడ జలధార ఉందని, అక్కడ బోరు బిట్టు వేయించ మని, బోరు మిషన్ నరసయ్య పోయిన వారమే చెప్పినాడు. ఈ రోజు మళ్లీ ఓ తూరి మాట్లాడుకొని, మంచిరోజు చూసుకుని బోరువేయించాలని ఊరికి పోతావుడాడు. గట్టిగా బస్సు హారను కొట్టేతలికి ఉలిక్కిపడి ఇహంలోకి వొచ్చాడు తిరుపాలు, వరసగా మొత్తలు, దేవిస్ పేట, ముదివర్తిపాలెం బస్సులు ఆగి ఉండాయి. జనాలు గుంపులుగుంపులుగా ఉండారు. సోమరాశిపల్లి బస్సు స్టాప్ దగ్గర ఇద్దరు పోలిసోళ్లు గూడా ఉండారు. అందరితో పాటు బస్సు దిగాడు తిరుపాలు. అక్కడ నించి బస్సులను ముందుకు పోనికుండా ఆపేశారు. ఎందుకో తెలియక జనాలు తలా ఒక మాట అనుకుంటా ఉండారు. ఊర్లో కట్టావారి బీదులో సీమచింత చెట్టు కొమ్మకు ఉరిపోసుకున్నాడట సుబ్బానాయుడు. పోలిసోళ్లు చెప్పారు. శవాన్ని ఇంకా చెట్టు నుంచి దించలేదు. మొదులు నరికిన అరటిచెట్టు మాదిరి నేలమీద కూలబడిపోయాడు తిరుపాలు. పోయిన వారం తనకూడా కయ్యల్లో తిరిగాడు సుబ్బానాయుడు. పిల్లకు పెళ్లి కుదిరిందని చెప్పాడు. చేపల గుంటలు తవ్వి నష్టపోయిన వాళ్లల్లో ఒకడు. కట్నం డబ్బు సమయానికి ఈలేదని, కుదిరిన సంబంధాన్ని కాదనుకుని పోయారట మగపెళ్లివాళ్లు నిన్న. అందుకే ఉరేసుకున్నాడేమో. పోయిన ఏడాది బాకీలు తీర్చలేక నూనెగమండ్ల ఓబయ్య ఎండ్రిన్ తాగి తేలిపోయి నాడు. ఇంకెన్ని ఘోరాలు ఈ కళ్లతో చూడాలో, వొచ్చిన బస్సులోనే వెనక్కి తిరుక్కున్నాడు. తిరుపాలు నిస్సత్తువగా.

క్యాలండర్‌లో కాగితాలు రోజుకొకటి చినగతానే ఉండాయి. ఎవరెట్టా పోయినా నేను మాత్తరం ముందుకు పోతాను అంటుంది కాలం. మీ ముంగిట్లోకి వచ్చేస్తాను అంది తొలకర్ల కాలం, "రేపటి మింది ఆశ ఉంటేనే మనిషి బతుకుతాడు. లేకుంటే జీవచ్ఛవం అవుతాడు'' ఆలోచిస్తా ఉంటాడు తిరుపాలు. తొలకరి జల్లుల సమయం. అంతా బాగుంటే ఈపాటికి కయ్యల్లో చాడ పెట్టి, చెగోవాలు కట్టి, ఎడ్లతో పాటు తను కూడా మడుల్లో తిరిగితడు. పొలం అమ్మడం శీనమ్మకి కూడా ఇష్టం లేదు. కానీ వానలు పడక, పంటలు పండక, చేపల గుంటలు కూడా ఎండి పోయి, నాలుగేళ్ల నుంచి కయ్యలమీద దమ్మిడి ఆదాయం రాలేదు. పిలకాయల చదువులు గుర్తుకువచ్చినప్పుడు మాత్రం "కయ్యలు అమ్మయ మంటూ" జాతరలో పోతరాజు మాదిరిగా చిందులు తొక్కుతుంది.

"ఎందయ్యా..! యోచిస్తాఉండావా.." శీనమ్మ



మాటకి ఈ తూరి ఎట్టాగైనా కయ్యల్లో మసూరి రకం వరి పంట వేద్దాం మనం. భూమమ్మ గుండెల్లో గునపాలు గుచ్చి, గుంటలు చేశామని ఇన్నాళ్లు అమ్మకి మనమీద కోపమేమో. అయినా రొమ్ముపాలు తాగిన బిడ్డ కాలితో తంతుంటే ఏ తల్లి అయినా పసిబిడ్డను తోసేస్తుందా..? ప్రేమతో గుండెల్లోకి పొదువుకోదూ..! ఎవరు చూడొచ్చారు. ఈ తూరి వానలు పడొచ్చు. ఎండిన గుంటలు నిండొచ్చు. మళ్లీ పంట వేయవచ్చు. బాకీలు తీర్చేయవచ్చు.'' చెప్పుకుంటా పోతా ఉండాడు తిరుపాలు కలలో మాదిరిగా. ఆ దృశ్యాలన్ని కళ్ల ముందు కనపడు తున్నట్లు, గుండె నిండుగా ఉన్న ఆశలు, కళ్లల్లోకి వచ్చి శీనమ్మ కళ్లు మెరుపులినుతున్నాయి.

ఎప్పటి మాదిరి చిన్న యానాదితో చేయించి బంకమట్టి బొమ్మ కాకుండా, విగ్రహాలు చేసే స్థపతి వెంకటయ్యని మైపాడు నుంచి పిలిపించి మెట్ట కయ్య పడమటి మూలన ఉండే గెనెమకి ఆనుకోనుండే పెద్ద ఏపచెట్టు కింద వినాయకుడి బొమ్మ చేయించాడు. వినాయకుడి బొమ్మ రంగురంగులుగా మెరిసిపోతా ఉండాది. పొద్దునే కయ్యల కాడికి వొచ్చి, రెండు కట్టెల పొయ్యలమీద తంపటేసి రెండు పెద్ద గంపల నిండా కుడుములు చేసారు శీనమ్మ, తిరుపాళ్లు. వినాయకుడికి కుడుములు సోస్తన్నాం రమ్మని ఊర్లోవాళ్లని పిలవడానికి పోయినారు పిలకాయ లిద్దురు. కుడుములు, బెల్లమేసిన నానుబియ్యం, వడపప్పు, టెంకాయలు, సాంబ్రాణి కడ్డీలు, కర్పూరు అన్నీ సిద్ధం చేసుకునే తలికి సూరీడు నడినెత్తిమీద నుంచి పడమటితట్టుకు దిగినాడు. పొద్దున ఇంటి కాడినుంచి ఒండుకొచ్చిన నిమ్మకాయ పులుసన్నం తిని, కయ్యలోనే ఉండే చిన్న గుడిసింట్లో కాసేపు నడుం వాల్చారు. సాయంత్రానికి ఊర్లో పశువులు మేపే పిలకాయలు, పక్క పక్క కయ్యలోళ్లు వచ్చారు. కల్లు శాంతమ్మ ఇట్లో పూచిన ఎర్రటి ముద్ద దాసాని పూలు రెండు పెద్ద గంపల నిండా తెచ్చింది. కుమ్మరోళ్ల సూరయ్య తాత పచ్చ గన్నేరు పూలు తెచ్చాడు. పశువుల కాళ్లకి నాడాలు కొటే నన్నె సాయిబు తమలపాకులు తెచ్చాడు. నాగలి పర్రు తయారు చేసే సోమయ్య కూడా వినాయకుడి నైవేద్యానికని కుడుములు, ఉండ్రాళ్లు తెచ్చాడు. అందరికీ ఆశే. పని ప్రారంభించేముందు వినాయ కుడికి కుడుములు పోసి మొదులు పెడితే ఆ పని పూర్తవుతుందని నమ్మకం.. మన ప్రయత్నం మనం చేస్తే ఈశ్వరుడి దయ ఉంటుందన్న నమ్మకం. ఈ రోజు బాగాలేకున్నా రేపు మంచి జరుగుతుందని నమ్మకం.

అదేంచిత్రమో గాని ఈ మధ్యకాలంలో ఎప్పుడూ చూడని మెరుపులు తూరుపక్క అందరి మనసులను మురిపిస్తూ, చిన్న కండ్రిగ నుంచి సుబ్బయ్య శాస్త్రి వొచ్చాడు. దాసాని పూలతో, గన్నేరుపూలతో

పొద్దునంతా పని చేసి ఒళ్లు పులిసిపోయి ఉండాది ఇద్దరికి. అట్టా నడుం వాల్చాగానే నిద్దర పట్టేసింది. ఏకువ జాముున ఉరుముల శబ్దానికి మెలుకవ వచ్చింది తిరుపాలుకు. గుడిశకు కప్పిన తాటాకు చిల్లుల నుంచి టపటపా నిళ్లు తిరుపాలు ఒంటిమిది పడ్డాయి. దిగ్గున లేచి కూర్చున్నాడు. బైట కుండపోత వాన. చెక్క తలుపు గొళ్లెం తీశాడు బైటికి వద్దామని. విసురుగా లోపలి కొట్టింది వానజల్లు. తలుపు మూసేసి గొళ్లెం పెట్టిశాడు.




వినాయకుడిని అలంకరించారు. గంపల నిండా పూలు. ఎన్ని దేవుడి మీద వేసినా ఇంకా వస్తానే ఉండాయి ఎర్రెర్రని దాసాని పూలు గంపలోనించి. సుబ్బయ్య శాస్త్రి సంకల్పం చెప్పి, పసుపు గణపతి చేసి తమలపాకు మీద పెట్టి, కుంకుమ బొట్టు పెట్టి పూజ చేసాడు. తర్వాత వినాయకుడికి అష్టోత్తరం చదివాడు. శీనమ్మ, తిరుపాలు ఇద్దరూ టెంకాయలు కొట్టారు. కర్పూరం ఎలిగిచ్చి గంటలు కొట్టారు. కుడుములు వినాయకుడిమీద పోశారు. పిలకాయ లంతా కింద పడిన కుడుములను తీసుకుని తిన్నారు. తర్వాత పూజ కాడికి వొచ్చిన పెద్దలంతా గణపతికి కుడుములు పోశారు. రమణయ్య అందరికీ పానకం, వడపప్పు పెట్టాడు. తిరుపాలు పిలగాడు వెంకటేశు అందరికి నాను బియ్యం పెట్టాడు. కూతురు యశోద పట్టపోళ్ల పిలకాయలతో ఆడుకుంటోంది. ఆ సాయంత్రం అక్కడ అందరు ఎండిన తమ బతుకులు పండాలని వినాయకుడికి మొక్కుకున్నారు. కుడుములతో నోర్లు తీపి చేసుకొని, రేపటి వెలుగుకోసం కలలు కంటా ఆ సంది చికట్లో ఇంటిదారి పట్టారు. తిరుపాలు, శీనమ్మలు పిలకాయ లను తీసుకుని గుడిసెలోకొచ్చి పండు కున్నారు ఆ రాత్రి.

పొద్దునంతా పని చేసి ఒళ్లు పులిసిపోయి ఉండాది ఇద్దరికి. అట్టా నడుం వాల్చాగానే నిద్దర పట్టేసింది. ఏకువ జాముున ఉరుముల శబ్దానికి మెలుకువ వచ్చింది తిరుపాలుకు. గుడిశకు కప్పిన తాటాకు చిల్లుల నుంచి టపటపా నిళ్లు తిరుపాలు ఒంటిమిది పడ్డాయి. దిగ్గున లేచి కూర్చున్నాడు. బైట కుండపోత వాన. చెక్క తలుపు గొళ్లెం తీశాడు బైటికి వద్దామని. విసురుగా లోపలి కొట్టింది వానజల్లు. తలుపు మూసేసి గొళ్లెం పెట్టిశాడు.

పొద్దునకి రవంత తెరిపి ఇచ్చింది వాన, మోకాళ్లలోతు బురదలో పరిగెత్తాడు తిరుపాలు వినాయకుడి బొమ్మ కాడికి. ఏప చెట్టు కింద వినాయకుడి బొమ్మ అనవాలు కూడా లేదు. అయ్యో ఇలాగైంది ఏమిటి అని బాధపడుతూ కయ్య తట్టు చూశాడు, ఎర్రటి దాసానిపూలతో నిండి పెద్ద మడుగుని తలపిస్తోంది మెట్ట కయ్య. పూలతో పాటు తమలపాకులు కూడా తేలతా ఉండాయి నీళ్లల్లో. రెండు చేతులు ఎత్తి కయ్య తట్టు చూసి మొక్కుతా "వినాయక స్వామి..! నిన్న పూజ అంతా చేసి, చివర్ల నిమజ్జనం చేయలేదని నీకు నువ్వే నిమజ్జనం అయినవా స్వామి ఈ కయ్యలో" కళ్లు మూసుకున్నాడు భక్తిగా తిరుపాలు. అప్పటికే ఊరోళ్లంతా వచ్చే సుందారు కయ్యలకాడికి మూడు పదునుల పైనే వాన కురిసినట్లు ఉండాది. అందరి ముఖాల్లో ఆనందం. కయ్యలు నీళ్లతో నిడిపోయి ఉండాయి.

"పందుము తిన్నా పరగడుపే ఏదుము తిన్నా ఏకాశే" అన్నట్లు వారం దినాల్లో పడిన వాన అంటా ఆవిరైనట్లు నీళ్లు ఇంకిపోయినాయి.. మళ్లీ గుంటలు ఎండిపోసాగాయి. తిరుపాలు మెట్ట కయ్య, వినాయ కుడికి పూజ చేసిన కయ్య మాత్రం ఎండలేదు. పడమటి తట్టు భూమిలోనుంచి జలధారలు పైకి ఎగదన్నుకొస్తా ఉండాయి. ఆ కయ్య పెద్ద చెరువుని తలపిస్తోంది. నిళ్లు తగ్గలేదు. కయ్య నీళ్లతో నిండిపోయి, నీళ్లు గెనెమ గట్లపైకి పొర్లతా ఉండాయి, "ఈశ్వరా.. ఇన్ని దినాలకి మామీద దయచూపావా తండ్రి గంగమ్మ తల్లిని మెట్టు కయ్యలోకి పంపావా మహాదేవా". ఆ క్షణం తిరుపాలుకి ఓ ఆలోచన. ఇప్పుడు బోరు తవ్వించుకుంటే ఇక నీళ్లకి కరువుండదు. కాని బోరు తొవ్వుకుంటే తనకొక్కడికే లాభం. ఈ చిన్న మడుగులాంటి కయ్యని ఇంకా లోతుకి తవ్వించి, చుట్టూరా గట్లు కట్టించి, నీళ్లు నిల్వచేసుకుంటే తన చుట్టుపక్కల కయ్యలకి కూడా నీరు అందించవచ్చు, తనకు ఉండే ఒక మాగాణి కయ్యలో తన బతుకు గడచిపోతుంది. తను ఒక్కడే బాగుపడితే చాలదు. తనచుట్టూ ఉండేవాళ్లు కూడా బాగుండాలి. ఆ ఆలోచనతో తిరుపాలు ఊరందరికి బంధువు అయినాడు. అందరికోసం ఒక్కడు నిలిచి, ఒక్కడి కోసం అందరు కదిలి తిరుపాలు మెట్ట కయ్యని సాగునీళ్ల మడుగుగా మార్చుకున్నారు..

వచ్చేవారం కథ..
సీనియర్ సిటిజన్!
- జి.యస్.కె. సాయిబాబా





ఆగస్ట్ 19
రాఖీ పూర్ణిమ

# దీక్షా కంకణం రక్షాబంధనం

ఒకప్పుడు దుష్టశక్తులను పారదోలడానికి, చేపట్టిన కార్యాలు విజయవంతంగా ముగించడానికి ఉద్దేశించిన 'రక్షాబంధన్' అనంతర కాలంలో సోదరసోదరీ ప్రేమకు ప్రతీకగా, ఆడపడచుల రక్షణకు దీక్షా మారింది. మానవ సంబంధాలను, విలువలను ఈ పండుగ పరిపుష్టం చేస్తుంది. కుల మత వర్గ ధనిక పేద తారతమ్యం లేకుండా ఈ పండుగను జరుపుకుంటూ సోదర ప్రేమను చాటుకుంటారు.

సోదర సోదరీమణుల అపురూప బాంధవ్యానికి ప్రతీక రక్షాబంధన్. శ్రావణ పౌర్ణమి నాడు వచ్చే ఈ పండుగను రక్షా మంగళ్, రక్షాదివస్, రాఖీ పూనవ్, సలోని ఉత్సవ్‌గా దేశంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవహరిస్తారు. 'రాకా' అంటే నిండుదనం, సంపూర్ణత్వం. 'రాకా చంద్రుడు' అంటే పున్నమిచంద్రుడు. ఆ నాడు ధరించే రక్షను రాఖీగా వ్యవహరిస్తారు. దాని అసలు పేరు రక్షిక. రక్షాబంధన్‌కు వేసే మూడు ముడులు ఆరోగ్యం, సంపద, ఆయుష్షులకు సూచికలు. రక్షకట్టే మహిళలు, కట్టించుకునేవారు ఏకోదరులు కాకపోయినా 'నీకు రక్ష కడుతున్న నేను ఈ (మీ) కుటుంబానికి చెందిన వ్యక్తినే. నా రక్షణ బాధ్యత నీపై ఉంది' అనే సందేశం ఇమిడి ఉంది. 'నీకు నేను-నాకు నీవు రక్ష. మన ఐక్యత ధర్మానికి రక్ష' అని ఈ వేడుక ఇచ్చే సందేశం.

భవిష్యోత్తర, విష్ణు, కూర్మ పురాణాలు రక్షాబంధన్ గురించి చెబుతున్నాయి. యుద్ధవీరులకు పట్టుదల, ఆత్మ స్థైర్యం కలిగేందుకు రక్ష కట్టేవారు. అనంతర కాలంలో ప్రబలుతున్న పాలకుల దుర్నీతి, దాడులు-అరాచకాల బారిన పడుతున్న మహిళల రక్షణ కోసం రక్షాబంధన్ సంప్రదాయం వచ్చిందని చెబుతారు. ఛత్రపతి శివాజీ ఇదే రోజున తుల్జాభవానీ సమక్షంలో రక్షాబంధన్ ఉత్సవం నిర్వహించి, ధర్మరక్షణకు పునరంకితమవుతున్నట్టు ప్రతిజ్ఞ చేసేవాడని చరిత్ర. ఆ స్ఫూర్తితోనే మరాఠా ప్రాంతంలో నేటికీ ఈ రోజును 'ధర్మదివస్'గా పాటిస్తారు. భారత స్వాతంత్ర్య సమర సమయంలో యోధులకు కట్టిన రాఖీని 'వీరకంకణం'గా భావించి సమష్టిగా ఉద్యమించారు. బాలగంగాధర్ తిలక్ దీనిని 'స్వేచ్ఛా భారత్ రక్షాపర్వ్'గా, విశ్వకవి రవీంద్రనాథ్ ఈ పండుగను 'జాతీయసమైక్య వారధి'గా అభివర్ణించారు. బంధుభావనతో జరుపుకునే రక్షాబంధన్‌ను రాష్ట్రీయ స్వయంసేవక్ సామాజిక ఉత్సవంగా నిర్వహిస్తోంది.

రక్షాబంధన్ గురించి భవిష్యోత్తర పురాణంలో ప్రస్తావన ఉంది. శ్రీకృష్ణుడు ధర్మరాజుకు, ఇంద్రాణి ఇంద్రుడికి రక్షాబంధనం గురించి వివరించినట్లు ఉంది. పురాణగాథల ప్రకారం... హరిభక్తుడైన రాక్షసరాజు బలిచక్రవర్తి కోరిక మేరకు శ్రీహరి ఆయన రాజ్యానికి రక్షకుడిగా ఉంటాడు. పతిని (హరి) వైకుంఠానికి రప్పించుకోవాలనే ప్రయత్నంలో లక్ష్మీదేవి బ్రాహ్మణ స్త్రీ రూపంలో శ్రావణ పూర్ణిమ నాడు బలికి రక్ష కట్టి తన గురించి వెల్లడిస్తుంది. ఆమె మంచితనం, తెలివికి సంతసించిన అసురపతి విష్ణువును వైకుంఠానికి వెళ్లవలసిందిగా వేడుకుంటాడు. దానవులతో జరిగిన యుద్ధంలో ఓడిన ఇంద్రుడికి ఆయన పత్ని శచీదేవి ముంజేతికి రక్ష కట్టి ప్రోత్సహించడంతో విజయం సాధించాడట. ధ్రువుడు తపస్సుకు వెళుతున్నప్పుడు తల్లి సునీతి (సూనృత), కుమారుడు భరతుడికి శత్రుభయం ఉండకూడదని శకుంతల, సోదరుల విజయాన్ని కాంక్షిస్తూ ధర్మరాజు రక్ష కట్టారని గాథలు. సోదరీమణుల ప్రేమాభిమానాల బాంధవ్యంతో ముడిపడిన రాఖీధారణతో నరక భయం ఉండదని, యముడు తన సోదరి యమునకు చెప్పినట్లు మరో కథనం.

పరమేశ్వరుడు శ్రీమహాలక్ష్మికి శ్రావణ పౌర్ణమి నాడే ధనాధిపత్యాన్ని అనుగ్రహించినట్లు శివపురాణం, శ్రీవాణికి సమస్త విద్యా శక్తులు చేకూరిన రోజని శ్రీవిద్యాసూక్తం, దేవభాష సంస్కృతం ఈశ్వర సంకల్పంతో ఆవిర్భవించిన తిథి అని రుద్ర సంహిత పేర్కొంటున్నాయి. జ్ఞానప్రదాత, 'వాగీశ్వరుడు' హయగ్రీవుడు, విఖానస మహర్షి ఈ తిథినాడే అవతరించారు. మరాఠీయులు, కన్నడిగులు ఈ రోజున సాగర పూజ చేసి కొబ్బరికాయలు సమర్పిస్తారు. దీనిని నారికేళ పౌర్ణమి, నార్లీ పూర్ణిమ అంటారు. పంటలు బాగా పండాలని కోరుతూ ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్ వాసులు కజరీ(గోధుమ) పౌర్ణమిగా జరుపుకుంటారు.

**యజ్ఞోపవీతం పరమం పవిత్రం...**

శ్రావణ పూర్ణిమ నాడు ద్విజులు నూతన యజ్ఞోపవీతాన్ని ధరిస్తారు. జపహోమ ధ్యానాదుల నిమిత్తం దీక్షాసూచికగా నూతన యజ్ఞపవీతం ధరించాలని శాస్త్రవచనం. ఈ తిథికి ముందు ఉపనయనం అయినవారికి ఉపాకర్మను జరిపిస్తారు. ఉపాకర్మ వేదాధ్యయనానికి సంబంధించినది. దీనిని 'ఉపాకరణం' అని కూడా అంటారు. ఆనాటి నుంచి వేదాన్ని అధ్యయనం చేయడం ఉపాకరణం. 'సంస్కార పూర్వం గ్రహణం స్యా దుపాకరణం శ్రుతేః'... సంస్కారం అంటే ఉపనయం. ఉపనయనం వేళ యజ్ఞోపవీతంలో కట్టే 'మూంజి'ని ఈ రోజున తొలగించి నూతన యజ్ఞోపవీతాన్ని ధరింప చేస్తారు. 'ఓషధీనాం ప్రాదుర్భావే'..ఓషధులు మొలకెత్తిన తరువాత, శ్రవణ నక్షత్ర యుక్త శ్రావణ పూర్ణిమనాడు కాని, హస్త నక్షత్రం గల రోజున కానీ వేదాధ్యయనం ఆరంభించాలని ధర్మశాస్త్రకారులు పేర్కొన్నారు. యజ్ఞోపవీతం విశిష్టతను మననం చేసుకుంటే... దానికి ఉండే మూడు పోగులు దేవ, పితృ, రుషి రుణాలకు సూచికలని, పోగులకు ఉండే మూడు ముళ్లు ఆరోగ్యం, సంపద, తేజస్సుకు సంకేతాలని చెబుతారు. శ్రౌత కర్మానుష్ఠాన, మంత్రానుష్ఠాన యోగ్యత కోసం మొదటి పోగు, గృహస్థాశ్రమ ధర్మ నిర్వహణ కోసం రెండవది, వైదిక కర్మానుష్ఠాన యోగ్యత కోసం మూడవ పోగు ధరించాలన్నది నియమం. అయితే అత్యవసర వినియోగార్థం అయిదు పోగులు ధరించాలంటారు పెద్దలు. పాము కాటు లాంటి వాటికి అత్యవసర చికిత్సగా కట్టు కట్టేందుకు నాలుగవది, బ్రహ్మచారుల యజ్ఞోపవీతం జీర్ణమైనప్పుడు ఆపద్ధర్మంగా ధరింప (దానం) చేయడానికి ఐదవ పోగు ధరించాలని అంటారు.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్




తెలుసుకుందాం

# హనుమాన్ దేవాలయం - బీచుపల్లి



జోగులాంబ గద్వాల జిల్లా, ఇటిక్యాల మండలం, బీచుపల్లి గ్రామంలో కృష్ణానది ఒడ్డున హనుమాన్ ఆలయం కొలువుదీరింది. ఇక్కడి స్వామివారిని వ్యాసరాయలు ప్రతిష్ఠించారని ప్రతీతి. కొన్ని సంవత్సరాల క్రితం గద్వాల రాజులు గర్భగుడిలో దక్షిణం వైపుగా విశాలమైన మండపం నిర్మించారు. హనుమాన్ విగ్రహం తూర్పు ముఖంగా ఉంది. ప్రతీ సంవత్సరం మే నెలలో ఐదురోజుల పాటు దేవాలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతాయి.

కథ

# ఏనుగు-టైలర్



ఒక గ్రామంలో శ్రీకాంత్ అనే టైలర్ ఉండేవాడు. అదే ఊరిలో ఓ ఏనుగు ఉండేది.

ఏనుగు స్నానం కోసం ప్రతిరోజు చెరువుకు వెళ్తుంది. చెరువుకి వెళ్లే దారి మధ్యలోనే టైలర్ శ్రీకాంత్ ఇల్లు ఉంటుంది. ఏనుగు తన ఇంటివైపు రాగానే దానికి ప్రతి రోజు అరటి పండ్లు, చెరుకు తినిపించేవాడు.

ప్రతిరోజు ఆహార పదార్థాలు తిని పించడం చూసి ఆ ఏనుగు.. టైలర్ ఇంటి దగ్గర తినకుండా స్నానానికి వెళ్లేది కాదు.

ఒకరోజు అనుకోకుండా ఓ వ్యక్తితో టైలర్ గొడవ పడటంతో కోపంగా ఉంటాడు. తను ఈ రోజు కూడా ఆహారం ఇస్తాడనే ఆశతో ఏనుగు టైలర్ ఇంటి ముందుకి వచ్చి నిలబడింది.

ఏనుగుకి గొడవ గురించి తెలియక పోవడంతో ఆహారం కోసం అలానే ఎదురు చూస్తుంటుంది. కానీ టైలర్ దానికి

## పద్యము

పని తొడవులు వేరు బంగారమొక్కటి
పరగ ఘటలు వేరు ప్రాణమొక్కటి
అరయ తిండ్లు వేరు ఆకలి యొక్కటి
విశ్వదాభిరామ! వినుర వేమ!

**భావం :** వృత్తి కళాకారుని పనితనంలో రూపొందే ఆభరణాలు ఎన్నో రకాలు, కానీ దానికి వాడే మూల వస్తువు బంగారం ఒక్కటే. శరీరాలు వేరు వేరు కాని వాటిలో కదలాడే ప్రాణం ఒక్కటే. ఆహారాలు అనేకమైనా వాటిని కోరే ఆకలి మాత్రం ఒక్కటే అని అర్థం.

## శ్లోకము

న స్నాన మాచరే ద్భుక్త్వా
నాతురోన మహానిశి
నవాసోర్వి జనాజస్రం
నావిజ్ఞాతే జలాశయే

**భావం :** భోజనానంతరం, రోగగ్రస్తుడైనప్పుడు, అర్ధరాత్రి, ఎల్లప్పుడును వస్త్రం లేకుండగను, తాను ఎరుగని ప్రదేశాలలోని మడుగులలోను స్నానం చేయరాదు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| పీవీ సింధు | క్రికెట్ |
| అభినవ్ బింద్రా | బ్యాడ్మింటన్ |
| మీరాబాయి చాను | షూటింగ్ |
| సూర్యకుమార్ యాదవ్ | రెజ్లింగ్ |

**సమాధానాలు :** పీవీ సింధు–బ్యాడ్మింటన్; అభినవ్ బింద్రా–షూటింగ్; మీరాబాయి చాను–రెజ్లింగ్; సూర్యకుమార్ యాదవ్–క్రికెట్.

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### మాయండి భారతి



తమిళనాడుకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మాయండి భారతి 1917లో జన్మించారు. 14 సంవత్సరాల వయస్సులోనే ఉద్యమంలోకి దూకారు. స్వాతంత్ర్య పోరాటంలో చేరాడు. 1931లో బ్రిటిష్ వారు భగత్‌సింగ్‌ను ఉరి తీసినప్పుడు, మధురైలో జరిగిన ప్రజా ఊరేగింపులో చురుగ్గా పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నందుకు 1942 సంవత్సరంలోనూ, 1943, 1944 సంవత్సరాలలో మొత్తం 13 సార్లు జైలుకు వెళ్లారు.



ఆహారం ఏమీ తీసుకురాలేదు. దీంతో ఏనుగుకి బాగా ఆకలి వేసి గట్టిగా అరిచింది.

ఏనుగు అరుపునకు బెదిరిన టైలర్‌కి కోపం వచ్చింది. దీంతో కోపంతో తన చేతిలో ఉన్న కత్తెరను ఏనుగుపైకి వేగంగా విసిరాడు. ఏనుగుకి ఆ కత్తెర గుచ్చుకొని రక్తం రావడం మొదలవుతుంది. నొప్పిని భరించలేక బాధపడుకుంటూ గాయంతోనే ఏనుగు అక్కడ నుండి వెళ్లిపోతుంది.

మరుసటి రోజు నుంచి ఆ ఏనుగు టైలర్ ఇంటివైపునకి రావడం మానేసింది. ఇది గమనించిన టైలర్ వేరేవాళ్ల కోపం నోరు లేని జీవిపై చూపించి చాలా తప్పు చేశానని బాధపడతాడు. ఏనుగు దగ్గరకు వెళ్లి, నేను చేసిన తప్పు తెలుసుకున్నానని క్షమాపణలు చెప్తాడు.

★

## జనరల్ నాలెడ్జ్

1. బంగ్లాదేశ్ ప్రధాని పదవికి ఇటీవల ఎవరు రాజీనామా చేశారు?
2. పారిస్ ఒలింపిక్స్‌లో ఇండియాకు చెందిన ఏ రెజ్లర్‌పై అనర్హత వేటు పడింది?
3. పారిస్ ఒలింపిక్స్‌లో జావెలిన్ త్రోవర్ నీరజ్ చోప్రా ఏ పతకం గెలుచుకున్నాడు?

సమాధానాలు 1. షేక్ హసీనా, 2. వినేశ్ ఫోగాట్, 3. వెండి పతకం.

## మెదడుకు మేత


ఈకలు ఈరమ్మ,
ముళ్ల పేరమ్మ,
సంతకు వెళితే
అందరూ కొనేవారే

జవాబు : ఉల్లిపాయ


## మంచిమాట

**నేను అనే ఆత్మాభిమానం ఎంత ఎత్తుకు తీసుకువస్తుందో నేనే అనే అహంకారం అంత పాతాళానికి దిగజారుస్తుంది.**

## దారి కనుక్కోండి



## చుక్కలు కలపండి



పారిస్ ఒలింపిక్స్ పతకాల వేటలో భారత్‌ను దురదృష్టం వెంటాడింది. లక్ష్యాలకు, తుది ఫలితాలకు మధ్య పొంతనలేకుండా పోయింది. పతకాలు సాధించిన 84 దేశాలలో భారత్ 71వ స్థానంలో నిలిచింది. కనీసం ఒక్క బంగారు పతకమూ లేకుండా భారత బృందం స్వదేశానికి తిరిగి వచ్చింది.



# ఒలింపిక్స్ పతకాల వేటలో

ప్రపంచ క్రీడల పండుగ పారిస్ ఒలింపిక్స్ పలు సంచలనాలు, అనూహ్య ఫలితాలు, వివాదాలతో అట్టహాసంగా ముగిసింది. 205 దేశాలకు చెందిన 10 వేల 500 మంది అథ్లెట్లు రెండువారాల పాటు, 36 క్రీడాంశాలకు చెందిన 387 బంగారు పతకాల కోసం పోటీపడితే.. అత్యధిక పతకాలతో అమెరికా, చైనా, జపాన్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్ దేశాలు పతకాల పట్టిక మొదటి ఐదు స్థానాలలో నిలిచాయి. భారత ఉపఖండ దేశాలలో భారత్, పాకిస్థాన్ మాత్రమే పతకాల పట్టికలో చోటు సంపాదించ గలిగాయి.

### ప్రభుత్వం అండగా నిలిచినా...

పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన మొత్తం 117 మంది భారత అథ్లెట్లకు గతంలో ఎన్నడూలేని విధంగా భారత ప్రభుత్వం నిధులు అందచేసింది. అత్యాధునిక శిక్షణ సదుపాయాలతో పాటు విదేశీ శిక్షకులు, విదేశీ పర్యటనలు సైతం ఏర్పాటు చేసింది. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో ఓ స్వర్ణం సహా 7 పతకాలు సాధించడం ద్వారా పతకాల పట్టికలో 48వ స్థానంలో నిలిచింది. గత నాలుగు దశాబ్దాల కాలంలో భారత బృందం అత్యుత్తమ ప్రదర్శనగా రికార్డుల్లో చేరింది.

గత క్రీడల రికార్డును అధిగమించాలన్న పట్టుదల, 10కి పైగా పతకాలు సాధించాలన్న లక్ష్యంతో 2024 పారిస్ ఒలింపిక్స్‌కు అథ్లెట్లను అత్యుత్తమ శిక్షణతో బరిలో నిలిపింది. ట్రాక్ అండ్ ఫీల్డ్, విలువిద్య, బ్యాడ్మింటన్, బాక్సింగ్, ఈక్వెస్ట్రియన్, గోల్ఫ్, హాకీ, జూడో, రోయింగ్, షూటింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్ సహా మొత్తం 16 క్రీడాంశాలలో 69 పతకం అంశాల బరిలో భారత అథ్లెట్లు నిలిచారు.

### నాలుగు క్రీడల్లోనే పతకాలు....

భారత అథ్లెట్లు కేవలం నాలుగు క్రీడల్లోనే పతకాలు సాధించగలిగారు. పురుషుల జావలిన్ త్రోలో మరోసారి బంగారు పతకం ఖాయంగా అందివ్వగలడనుకొన్న బల్లెంవీరుడు నీరజ్ చోప్రా రజత పతకంతోనే సరిపెట్టుకొన్నాడు. షూటింగ్ పిస్టల్ విభాగంలో 22 సంవత్సరాల మను బాకర్ 2 పతకాలు, పురుషుల కుస్తీ 57 కిలోల విభాగంలో 21 సంవత్సరాల అమన్ సెహ్రావత్, పురుషుల రైఫిల్ షూటింగ్‌లో స్వప్నిల్ కుశాలే కాంస్య, ఎర్ పిస్టల్ మిక్సిడ్ టీమ్ విభాగంలో మనుబాకర్– సరబ్ జోత్ సింగ్ కాంస్య పతకాలు సాధిస్తే.. పురుషుల హాకీలో హర్మన్ ప్రీత్‌సింగ్ నాయకత్వంలో వరుసగా

## రూ.470 కోట్లు...117 మంది అథ్లెట్లు... 6 పతకాలు!



పారిస్ ఒలింపిక్స్‌లో భారత అథ్లెట్లు అత్యుత్తమంగా రాణించడం కోసం భారత క్రీడామంత్రిత్వశాఖ గతంలో ఎన్నడూలేని విధంగా ఖర్చు చేసింది. వివిధ రూపాలలో గత కొద్ది సంవత్సరాలుగా 470 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. పతకాలు సాధించే సత్తా కలిగిన అథ్లెట్లను ముందుగానే గుర్తించి..వారికి అత్యాధునిక శిక్షణ కల్పించడం కోసం టాప్స్ (టార్గెట్ ఒలింపిక్ పోడియం) పథకం ద్వారా రూ.17.90 కోట్లు అందచేసింది. 'టాప్స్' పథకం కింద ఎంపికైన ట్రాక్ అండ్ ఫీల్డ్ క్రీడాకారుల శిక్షణ కోసమే ప్రభుత్వం రూ. 6.25 కోట్లు, బ్యాడ్మింటన్ క్రీడాకారుల కోసం రూ.5.77 కోట్లు, షూటింగ్ క్రీడాకారుల కోసం రూ.3.83 కోట్లు, టెన్నిస్ ఆటగాళ్ల కోసం రూ.1.57 కోట్లు, పారా అథ్లెట్ల కోసం రూ.1.17 కోట్లు, కుస్తీ క్రీడాకారుల కోసం రూ.55 లక్షలు, వెయిట్ లిఫ్టర్ల కోసం రూ.43 లక్షలు, బాక్సర్ల కోసం రూ.36 లక్షలు, విలువిద్య క్రీడాకారుల కోసం రూ.20 లక్షలు, స్విమ్మర్ల కోసం రూ.15 లక్షలు వెచ్చించింది.

అయితే.. కేవలం నాలుగు రకాల క్రీడల్లోనే భారత్ కు ఆరు పతకాలు మాత్రమే దక్కాయి.విలువిద్య, బ్యాడ్మింటన్, బాక్సింగ్, అశ్వక్రీడలు, గోల్ఫ్, జూడో, రోయింగ్, సెయిలింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్ క్రీడల్లో భారత అథ్లెట్లు విఫలమయ్యారు. ఉత్తచేతులతో తిరిగి వచ్చారు. జావలిన్ త్రోలో కచ్చితంగా బంగారు పతకం సాధించే సత్తా కలిగిన వాడన్న ధీమాతో, గత ఒలింపిక్స్‌లో స్వర్ణ విజేత నీరజ్ చోప్రా శిక్షణ కోసం 'టాప్స్' కింద రూ.48.76 లక్షలు ఖర్చు చేయగా, రజత పతకం మాత్రమే దక్కింది.రియో ఒలింపిక్స్ రజత, టోక్యో ఒలింపిక్స్ కాంస్య పతకాల విజేత పీవీ సింధు విదేశాలలో రూ. 26.60 లక్షలతో శిక్షణ పొంది ఒలింపిక్స్‌లో దారుణంగా విఫలమైంది. టెన్నిస్ డబుల్స్‌లో భారత వెటరన్ ఆటగాడు రోహన్ బొపన్న శిక్షణ కోసం ప్రభుత్వం రూ.1.03 కోట్లు ఖర్చు చేసింది. ఆయన డబుల్స్ తొలిరౌండ్లోనే ఓటమి చవిచూడాల్సి వచ్చింది.టోక్యో ఒలింపిక్స్ మహిళల వెయిట్ లిఫ్టింగ్ రజత విజేత మీరా బాయి రూ.42.54 లక్షలతో అమెరికాలోని సెయింట్ లూయిస్ కేంద్రంగా రెండు నెలలపాటు శిక్షణ పొంది 4వ స్థానంతో సరిపెట్టుకొంది.



# పరాజయం

రెండోసారి కాంస్య పతకం సాధించగలిగింది.

**భారత్ పరువు నిలిపిన షూటింగ్..**

భారత్ సాధించిన మొత్తం ఆరు పతకాలలో కేవలం షూటింగ్ క్రీడలో సాధించినవే మూడు పతకాలున్నాయి. మహిళల ఏర్ పిస్టల్ 10 మీటర్ల వ్యక్తిగత, మిక్సిడ్ టీమ్ విభాగాలలో మను బాకర్ జంట పతకాలు సాధించడం ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన భారత తొలి అథ్లెట్‌గా రికార్డు నెలకొల్పింది. పురుష షూటర్లలో సరబ్ జోత్ సింగ్, స్వప్నీల్ కుశాలే కూడా కాంస్య విజేతలుగా నిలువగలిగారు. అమన్ సెహ్రావత్ చిరుప్రాయంలోనే ఒలింపిక్స్ పతకం సాధించడం ద్వారా సరికొత్త రికార్డు నెలకొల్పాడు.

ఇక.. జావలిన్ త్రో విభాగంలో వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన భారత తొలి, ఏకైక అథ్లెట్‌గా నీరజ్ చోప్రా రికార్డుల్లో చేరాడు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో స్వర్ణ, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకాలు సాధించడం ద్వారా నీరజ్ ఈ ఘనతను సొంతం చేసుకొన్నాడు.

**అంచనాలకు తగ్గట్టుగా రాణించిన హాకీజట్టు...**

పురుషుల హాకీలో ఆసియా క్రీడల స్వర్ణవిజేత భారత్..పారిస్ ఒలింపిక్స్‌లో సైతం కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. టోక్యో ఒలింపిక్స్‌లో సాధించిన కాంస్య పతకాన్ని ప్రస్తుత ఒలింపిక్స్‌లో సైతం నిలుపుకోగలిగింది. 1972 గేమ్స్ తరువాత భారత హాకీ జట్టు వరుసగా రెండు ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడం ఇదే మొదటిసారి.

బ్యాడ్మింటన్లో భారత క్రీడాకారులు కనీసం ఒక్క పతకమూ సాధించకుండా ఉత్తచేతులతో స్వదేశానికి తిరిగి రావడం ఇదే మొదటిసారి. 2016 రియో, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ రజత, కాంస్య పతకాలు సాధించిన పీవీసింధు క్వార్టర్ ఫైనల్స్ దశలోనే పరాజయం చవిచూసింది.

పురుషుల సింగిల్స్ సెమీస్ చేరిన భారత తొలి క్రీడాకారుడిగా చరిత్ర సృష్టించిన లక్ష్యసేన్ కాంస్య పతకం పోరులో ఆధిక్యంలో ఉండీ ఓటమి పాలయ్యాడు. వెయిట్ లిఫ్టింగ్ మహిళల విభాగంలో మీరాబాయి చాను 4వ స్థానానికే పరిమితమయ్యింది. మొత్తం ఆరు రకాల క్రీడాంశాలలో భారత క్రీడాకారులు వెంట్రుక వాసిలో కాంస్య పతకాలు కోల్పోయారు.

**నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ప్రశంసలు...**

ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారులకు సకల సదుపాయాలు కల్పించడం పట్ల నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రప్రభుత్వం, భారత ఒలింపిక్స్ సంఘం పై ప్రశంసల జల్లు కురుస్తోంది. వైఫల్యం అథ్లెట్లది కానీ భారత ప్రభుత్వానిది ఏ మాత్రం కాదని భారత బ్యాడ్మింటన్ దిగ్గజం ప్రకాశ్ పదుకోన్ కొనియాడారు. ప్రస్తుత తరం క్రీడాకారులకు ప్రపంచ ప్రమాణాలతో కూడిన శిక్షణ సదుపాయాలు కల్పించినా పతకం సాధించాలన్న పట్టుదల, అంకిత భావం కొరవడ్డాయని ప్రకాశ్ మండిపడ్డారు.

**పతక విజేతలకు భారీ నజరానా....**

పారిస్ ఒలింపిక్స్‌లో పతకాలు సాధించిన భారత అథ్లెట్ల కోసం ప్రభుత్వం రూ. 7 కోట్లు అందుబాటులో ఉంచింది. స్వర్ణ విజేతలకు రూ. 75 లక్షలు, రజత, కాంస్య పతక గ్రహీతలకు రూ. 50 లక్షలు, రూ.30 లక్షలు చొప్పున ఇవ్వాలని నిర్ణయించింది. భారత హాకీజట్టు కోసమే రూ.2 కోట్లు కేటాయించింది.

జావలిన్ త్రోలో రజతం సాధించిన నీరజ్ చోప్రా రూ.50 లక్షలు, మహిళల పిస్టల్ షూటింగ్ లో రెండు కాంస్యాలు సాధించిన మను బాకర్ రూ. 60 లక్షలు, కుస్తీలో కాంస్యం తెచ్చిన అమన్‌కు రూ.30 లక్షలు, మిక్సిడ్ టీమ్ షూటింగ్‌లో కాంస్యం సాధించిన సరబ్ జోత్ సింగ్, రైఫిల్ షూటర్ స్వప్నీల్ రూ.30 లక్షలు చొప్పున అందుకోనున్నారు.

హర్యానా ప్రభుత్వం పతకాలు తెచ్చిన తమ రాష్ట్ర అథ్లెట్లకు భారీ నజరానాలు ప్రకటించింది. స్వర్ణ పతకం సాధించినవారికి రూ.6 కోట్లు, రజత విజేతలకు రూ.4.50 కోట్లు, కాంస్య పతక గ్రహీతలకు రూ.2 కోట్లు ఇస్తామని ఒలింపిక్స్ ప్రారంభానికి ముందే ప్రకటించింది. అధిక బరువుతో కుస్తీ ఫైనల్లో పాల్గొనలేకపోయిన వినేశ్ పోగట్‌కు సైతం ముఖ్యమంత్రి రూ. 4 కోట్లు విశేషం.

గత ఒలింపిక్స్ పతకాల పట్టిక 48వ స్థానంలో నిలిచిన భారత్ ప్రస్తుత ఒలింపిక్స్ పతకాలపట్టిక 71వ స్థానంలో నిలవటం నిరాశ కలిగించినా.. మిశ్రమ ఫలితాలు రావటం కాస్త ఊరటకలిగించే అంశం. మరో నాలుగేళ్లలో అమెరికా వేదికగా జరిగే 2028 ఒలింపిక్స్‌లో భారత్ మెరుగైన ఫలితాలు సాధించగలదనడంలో ఏమాత్రం సందేహం లేదు.




కృష్ణారావు చొప్పరపు

సీనియర్ జర్నలిస్ట్, 84668 64969


## వినేశ్ అధిక బరువు పాపం! ఎవరిది?



ఒలింపిక్స్ మహిళల కుస్తీ 50 కిలోల విభాగం ఫైనల్స్ వరకూ వచ్చి.. 100 గ్రాముల అధికబరువుతో అనర్హత వేటుకు గురైన వినేశ్ పోగట్ వైఫల్యానికి కారణం ఎవరు? అంటూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చజరుగుతోంది. సంపూర్ణ అవగాహన లేకుండా పలువురు భారత ఒలింపిక్స్ సంఘాన్ని తప్పుపడుతున్నారు. అయితే.. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష మాత్రం తమపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతున్నారు. నిబంధనల ప్రకారం తగిన బరువు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత వినేశ్ పోగట్, ఆమె శిక్షకుల బృందానిది మాత్రమేనని.. తమ వైఫల్యాన్ని ఒలింపిక్స్ సమాఖ్యపై నెట్టటం, ఈ అంశాన్ని ప్రతిపక్షాలు రాజకీయం చేయటం, దురదృష్టకరమని అన్నారు.

గత మూడు ఒలింపిక్స్‌లో పాల్గొంటూ వస్తున్న వినేశ్ పోగట్‌కు నిబంధనలు, బరువు నియంత్రణ గురించి అవగాహన లేదని తాను భావించడం లేదని, ఆమెకు అవసరమైన అత్యాధునిక శిక్షణ సదుపాయాలు కల్పించడం, అడిగిన శిక్షకులను ఇవ్వటం, అవసరమైన నిధులు అందచేయటం వరకే తమ సంఘం బాధ్యతని తేల్చి చెప్పారు.కుస్తీ, వెయింట్ లిఫ్టింగ్, బాక్సింగ్, జూడో లాంటి క్రీడల్లో ఎంత బరువు ఉండాలో.. బరువును ఏమేరకు నియంత్రించుకోవాలి అన్న బాధ్యత ఆయా క్రీడాకారులదేనని భారత ఒలింపిక్స్ సంఘం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిన్షా పర్దీవాలా స్పష్టం చేశారు.

పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెట్లు స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయినా.. అత్యుత్తమ శిక్షణ, సదుపాయాలు, ఆర్థిక అండదండలు అందించిన భారత ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు.

# వారఫలాలు

19-25 ఆగస్ట్ 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054



**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ఆర్థిక వ్యవహారాలలో చిక్కులు తొలగుతాయి. ఆత్మీయుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి. వివాహ, ఉద్యోగయత్నాలు కలసి వస్తాయి. ప్రముఖుల సమావేశాలలో పాల్గొంటారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వాహనయోగం. వ్యాపారాలలో ఆశించిన లాభాలు తథ్యం. ఉద్యోగులకు నూతనోత్సాహం. రాజకీయవర్గాలు, క్రీడాకారులకు అవకాశాలు పెరుగుతాయి 23,24 తేదీల్లో కుటుంబంలో చికాకులు. గణేశాష్టకం పఠించండి.



**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

కొన్ని ఇబ్బందులు ఎదురైనా కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. ప్రతిభకు తగిన గుర్తింపు. వాహనాలు, గృహం కొనుగోలు యత్నాలు. విద్యార్థులకు అనుకూల సమాచారం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు లాభాలబాటలో సాగుతాయి. ఉద్యోగస్తులకు గతం నుంచి వేధిస్తున్న సమస్యలు తీరతాయి. 19,20 తేదీల్లో వ్యయప్రయాసలు. అనుకోని ఖర్చులు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి



**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

పనులు సకాలంలో పూర్తి. సమాజంలో పేరుప్రతిష్ఠలు. స్థిరాస్తులు కొనుగోలు చేసే వీలుంది. విద్యార్థుల ఆశలు ఫలిస్తాయి. నిరుద్యోగులకు శుభవార్తలు. ఇంటి నిర్మాణయత్నాలు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. రాజకీయవేత్తలు, క్రీడాకారులకు మరింత అనుకూల సమయం. 20,21 తేదీల్లో వ్యయప్రయాసలు. మానసిక అశాంతి. నవగ్రహస్తోత్రాలు పఠించండి.



**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

కొత్త కార్యక్రమాలకు శ్రీకారం. ఆశించిన రాబడి. సన్నిహితులు, మిత్రులతో ఆనందంగా గడుపుతారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. పలుకుబడి పెరుగుతుంది. విద్యార్థులకు అనుకూల ఫలితాలు. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు దక్కవచ్చు. వైద్యులు, కళాకారులకు ఊహించని అవకాశాలు. 22,23 తేదీల్లో మిత్రులతో విభేదాలు. ఆరోగ్యసమస్యలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.



**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆర్థిక వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. విద్యార్థులు, నిరుద్యోగులకు అనుకూల ఫలితాలు ఉంటాయి. చేపట్టిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు కీలక విషయాలు తెలుస్తాయి. రచయితలు, రాజకీయవర్గాలకు సన్మానాలు. 23,24 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. ధనవ్యయం. గాయత్రీ ధ్యానం చేయండి.



**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కార్యక్రమాలు చకచకా పూర్తి కాగలవు. ఆర్థిక విషయాలు సంతృప్తికరంగా ఉంటాయి. కుటుంబ సభ్యులతో మనస్పర్థలు తొలగుతాయి. విద్యార్థులు అనూహ్యమైన ఫలితాలు సాధిస్తారు. శుభకార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు వివాదాలు సర్దుకుంటాయి. వ్యవసాయదారులు, పారిశ్రామికవేత్తలకు కొన్ని వెసులుబాట్లు. 20,21 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. నృసింహస్తోత్రాలు పఠించండి.



**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ప్రముఖులను కలుసుకుని ముఖ్య విషయాలు చర్చిస్తారు. అనుకున్న కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేస్తారు. ధనలబ్ధి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు సంతోష కరమైన సమాచారం. వైద్యులు, సాంకేతిక నిపుణులకు ఉత్సాహవంతమైన కాలం. 22,23తేదీల్లో ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా. శ్రీరామస్తోత్రాలు పఠించండి.



**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. కొన్ని కీలక సమావేశాలలో పాల్గొంటారు. పాతమిత్రులను కలుసుకుంటారు. సన్నిహితుల నుంచి సహాయం అందుతుంది. విద్యార్థుల యత్నాలు సఫలం. వ్యాపార లావాదేవీలు ఆశాజనకంగా ఉం టాయి. ఉద్యోగులకు అనుకూల మార్పులు. క్రీడాకారులు, రాజకీయ వర్గాలకు విదేశీపర్యటనలు. 23,24 తేదీల్లో అనుకోని ఖర్చులు. అనారోగ్యం. దేవీస్తోత్రాలు పఠించండి.



**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

కార్యక్రమాలలో వేగం తగ్గి ముందుకు సాగవు. బంధువులతో అకారణంగా విభేదాలు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆత్మీయుల సలహాలు స్వీకరిస్తారు. విద్య, ఉద్యోగావకాశాలు కొంత నిరాశ కలిగిస్తాయి. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం. రచయితలు, కళాకారులకు ఒత్తిడులు పెరుగుతాయి. 22,23 తేదీల్లో శుభవార్తలు. ఆకస్మిక ధనలాభం. దేవీఖడ్గమాల పఠించండి.



**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

ఇంటాబయటా అనుకూల పరిస్థితి ఉంటుంది. సన్నిహితుల నుంచి అందిన సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. ఆలోచనలు కార్యరూపం. కోర్టు వ్యవహారాలలో విజయం. ఆదాయం ఆశాజనకం. వ్యాపారాలలో పెట్టుబడులు సమకూరతాయి. ఉద్యోగుల శ్రమ ఫలిస్తుంది.. వైద్యులు,పారిశ్రామికవర్గాలకు ఊహించని ఆహ్వానాలు రాగలవు. 24,25 తేదీలలో చికాకులు. ధనవ్యయం. ఆంజనేయ దండకం పఠించండి.



**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

పరపతి. ప్రముఖ వ్యక్తుల నుంచి ఆహ్వానాలు. వ్యవహారాలలో ఆటంకాలు తొలగుతాయి. విమర్శించిన వారే ప్రశం సిస్తారు. భూవివాదాలు కొలిక్కి వస్తాయి. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. ఉద్యోగులు విధుల్లో సమర్థతను చాటుకుంటారు. వైద్యులు, క్రీడాకారులకు ప్రయత్నాలు అనుకూలం. 19,20 తేదీల్లో అనారోగ్యం. వృథా ఖర్చులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.



**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ఆర్థికపరిస్థితి గతంతో పోలిస్తే మెరుగు. సన్నిహితుల సాయం. భూములు, వాహనాలు కొనుగోలు యత్నాలు. ఇంటిలో శుభకార్యాలప్రస్తావన. పరిచయాలు పెరుగుతాయి. వాక్చాతుర్యంతో అందర్నీ మెప్పిస్తారు. వ్యాపార లావాదేవీలు క్రమేపీ అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలు. వ్యవసాయదారులు, పారిశ్రామికవర్గాలకు ప్రభుత్వపరమైన సాయం అందుతుంది. 22,23 తేదీల్లో ఆరోగ్యపరమైన చికాకులు. శివాష్టకం పఠించండి.

# పదరసం-477

## ఆధారాలు

**అడ్డం**

1) అటూ ఇటూ అవడం (4)
4) మొదటి బేరం (2)
5) వెనక్కి మళ్ళడం (5)
6) ముక్కలు ముక్కలు (5)
8) అటునించి జ్వరం వచ్చినట్లు ఉండడం (4)
10) పాతకాలం ఆడపిల్లలు ఆడే ఆట (5)
11) మనవాళ్ళు దీనినిచూసి జ్వరనిర్ధారణ చేసేవారు (2)
12) ఇటీవల కాలంచేసిన ప్రముఖ నృత్యకళాకారిణి పేరులో మొదటి సగం (3)
14) వేణువు (5)
15) ఒడ్డు (2)
16) పొగరులాంటిది వాడుకభాషలో (అటునించి) (4)
17) తిరగబడ్డ భార్య (3)
19) చెక్కవస్తువులను కోసేది (2)
20) అందరూ దీనికి దాసోహమే (2)

**నిలువు**

1) స్తోమత (3)
2) ఒక వ్యక్తికి శాశ్వతంగా ఉన్న చెడ్డ పేరు (5)
3) గణితంలో విభజించుట (4)
4) గ్రామదేవతకు సమర్పించే ప్రసాదం (2)
5) శాస్త్రీయసంగీతానికి ప్రధానమైనవి సరిగాలేవు (5)
7) ముని చీకటి (3)
9) ఇది పఠించడమంటే జారుకోవడం (6)
10) సమయం తెలిపేది (4)
13) హారతి (4)
14) మిద్దెపై తక్కువ ఎత్తులో చుట్టూకట్టే గోడ (4)
15) నొప్పిని (సాధారణంగా వ్యంగంగా) ఇలా అంటారు (3)
18) పెళ్ళికాని పడుచు (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | | | 3 | | 4 | |
| | | | | 5 | | | | | |
| 6 | | | | | | | | | 7 |
| | | | | | | 8 | 9 | | |
| | 10 | | | | | | | | |
| 11 | | | | | | | | | |
| | 12 | | 13 | | 14 | | | | |
| 15 | | | | | | | | | |
| | | 16 | | | | | 17 | | 18 |
| 19 | | | | | 20 | | | | |

## పదరసం - 476 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ[1] | ము | క్త | మా[2] | ల్య | ద[3] | | అ[4] | శ్రు | లు |
| స | | | న | | వ[5] | దం | తి | | |
| క్తి[6] | ఉ[7] | | స[8] | ద | నం | | వ[9] | త్తా | సు[10] |
| | ప[11] | న | స | | | అ[12] | | | ని |
| ఆ[13] | శ | | రో[14] | క | టి | పో | టు | | శి |
| | ము | | వ | | | హ | | ఊ[15] | తం |
| అ[16] | నం | త[17] | రం | | య[18] | | సా[19] | దా | |
| ప | | ర | | తి[20] | వ | త్రా | చి | | చా[21] |
| వా | | గ[22] | ని | | ని | | వే[23] | కు | వ |
| దు[24] | ర్గ | తి | | ల[25] | క | లు | త | | డి |




# టైమ్ పాస్ మూవీ అండీ!

**గోదావరి జిల్లాల్లో ఎవరిని కదిపినా వారి నోటి వెంట వచ్చే మొదటి పదం 'ఆయ్'. ఎంతోమందికి అదో ఊతపదం. అదే పదాన్ని తమ సినిమాకు టైటిల్‌గా పెట్టేశారు చిత్ర సమర్పకులు అల్లు అరవింద్. గోదావరి నేపథ్యంలో తెరకెక్కిన సినిమా కావడంతో ఇదే దీనికి బెటర్ టైటిల్ అని ఆయన డిసైడ్ చేసినట్టు చిత్ర కథానాయకుడు నార్నే నితిన్ చెబుతున్నాడు. జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నితిన్ 'మ్యాడ్' మూవీతో హీరోగా పరిచయం అయ్యాడు. 'ఆయ్' అతని రెండో సినిమా. జీఏ-2 బ్యానర్‌లో బన్నీ వాసు, విద్యా కొప్పినీడి నిర్మించిన ఈ సినిమాతో అంజి కె మణిపుత్ర దర్శకుడిగా పరిచయం అయ్యాడు.**

'ఆయ్' గురించి చెప్పుకోవాలంటే చాలా సరళమైన కథ. చిన్న పాయింట్ తీసుకుని రెండు గంటల ఇరవై నిమిషాల సినిమాగా దర్శకుడు మణిపుత్ర దీనిని తీశాడు. సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేసే కార్తీక్ (నార్నే నితిన్) కరోనా కారణంగా వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వడంతో గోదావరి జిల్లాలోని సొంత ఊరికి వెళతాడు. అక్కడ తన చిన్నప్పటి స్నేహితులతో కలసి సరదాగా రోజులు గడుపుతున్న సమయంలో కాలేజీలో చదువుకునే పల్లవి (నయన్ సారిక)ని చూసి ప్రేమలో పడతాడు. కార్తీక్ అంటే పల్లవికి కూడా ఇష్టమే అయినా... కులం పట్టింపు ఉన్న తన తండ్రి కార్తీక్ వేరే కులంవాడు కావడంతో తమ ప్రేమను అంగీకరించడని భయపడుతుంది. తల్లిదండ్రుల అభీష్టానికి వ్యతిరేకంగా పెళ్లి చేసుకోవడం ఇష్టంలేక అతనికి నో చెబుతుంది. 'మీ నాన్నను ఒప్పిస్తాన'ని కార్తీక్ ఎంత చెప్పినా పల్లవి అంగీకరించదు. ఇంతలో ఆమెకు వేరే కుర్రాడితో పెళ్లి చేయడానికి ఇంట్లో వాళ్లు సిద్ధపడతారు. మరి కులాల హద్దులను చెరిపేసి... వీరిద్దరూ ఎలా ఒకటి అయ్యారు? ఊరిలో అందరికీ మేలు చేస్తూ సొంత కుటుంబాన్ని పట్టించుకోని కార్తీక్ తండ్రి తన కొడుకు పెళ్లి విషయంలో ఎలాంటి సాయం చేయగలిగాడు? అనేదే ఈ సినిమా.

కులాన్ని మించింది స్నేహం అనే సందేశంతో తెరకెక్కిన సినిమా 'ఆయ్'. కులాభిమానం ఉండొచ్చు కానీ దురభిమానం తగదనే విషయాన్ని తెలియచేసే ప్రయత్నం దర్శకుడు చేశాడు. కులాహంకారంతో పరువు హత్యలకు పాల్పడే సంఘటనలు సమాజంలో కొన్ని జరుగుతున్నాయి. వాటినే గ్లోరిఫై చేస్తూ కొందరు సినిమాలు తీస్తున్నారు. పెద్దలు మనసు మార్చుకుని పిల్లల ప్రేమను అంగీకరిస్తే బాగుంటుందనే విషయాన్ని చెప్పడానికి వారి మనసు అంగీకరిస్తున్నట్టు లేదు. కులాల మధ్య అంతరాలను తొలగించాల్సిందిపోయి.. వాటిని పెంచడానికే ప్రయత్నిస్తున్నారు.

ఈ నేపథ్యంలో వచ్చిన చిన్నపాటి సందేశాత్మక చిత్రం 'ఆయ్'. ఇందులో ఊహకందని మలుపులేమీ ఉండవు. ప్రేక్షకులను థ్రిల్‌కు గురిచేసే పోరాటాలూ లేవు. అయితే సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ అలా సాగిపోయింది. స్నేహితుడు ప్రేమించిన అమ్మాయినే హీరో ప్రేమించడం, వారి ప్రేమకు స్నేహితుడు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ప్రథమార్థం ముగిస్తే... ద్వితీయార్థంలో కులం అనే అడ్డంకి తెరమీదకు వస్తుంది. ఆ రకంగా అసలు కథలోకి దర్శకుడు చాలా ఆలస్యంగా వెళ్లాడనే చెప్పాలి. కాకపోతే... ఏదో ప్రళయం రాబోతోందనే భావనను ప్రేక్షకులలో కలగచేసి... తక్కువ చిన్నపాటి ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌తో కథకు శుభం కార్డు వేసేశాడు. కొన్ని ద్వంద్వార్థ సంభాషణలను, అడల్ట్ సన్నివేశాలను తొలగించి ఉంటే క్లీన్ మూవీ అయి ఉండేది. యువతను ఆకట్టుకోవాలనే తాపత్రయంతో వాటిని బలవంతంగా ఇరికించినట్టు తెలిసిపోతోంది.

నార్నే నితిన్ నటుడిగా ఇప్పుడిప్పుడే చిన్న చిన్న అడుగులు వేస్తున్నాడు. ఇలాంటి కంటెంట్ ప్రధానమైన చిత్రాలలో నటించడంతో పాస్ మార్కులు తెచ్చుకుంటున్నాడు. నయన్ సారిక తన పాత్రలో చక్కగానే ఒదిగిపోయింది. హీరో స్నేహితులుగా నటించిన రాజ్‌కుమార్ కసిరెడ్డి, అంకిత్ కొయ్య తమ భుజాల మీదకెత్తుకుని సినిమాను ముందుకు నడిపారు. ఇతర ప్రధాన పాత్రలను వినోద్ కుమార్, సురభి ప్రభావతి, మైమ్ గోపీ, కృష్ణచైతన్య, విటీవీ గణేశన్, వద్లమాని శ్రీనివాస్ తదితరులు పోషించారు. రామ్ మిర్యాల సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాకు అజయ్ అరసాడ కొన్ని ట్యూన్స్ ఇచ్చాడు. సమీర్ కళ్యాణి సినిమాటోగ్రఫీతో పాటు నేపథ్య సంగీతం బాగుంది. దర్శకుడు అంజి కె మణిపుత్ర రాసిన సంభాషణల్లో 'మనిషికి కాపలా పెట్టొచ్చు కానీ మనసుకు కాపలా పెట్టలేం' వంటివి బాగున్నాయి. స్వాతంత్ర్యదినోత్సవ కానుకగా వస్తున్న మరో రెండు మూడు మాస్ మసాలా సినిమాలతో 'ఆయ్' ఏ మేరకు పోటీ పడుతుందనేది వేచిచూడాలి.

**– అరుణ : సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్**



## భారతీయ సాహితీ ద్రష్ట
## భండారు సదాశివరావు స్మారక

# కథల పోటీ

**జాగృతి వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచిక కోసం
ప్రఖ్యాత సాహితీవేత్త భండారు సదాశివరావు స్మారక
'కథల పోటీ - 2024' నిర్వహిస్తున్నాం. రచయితలకు ఆహ్వానం..**

**ప్రథమ బహుమతి : రూ. 12000/-**
**ద్వితీయ బహుమతి : రూ. 7000/-**
**తృతీయ బహుమతి : రూ. 5000/-**

### నిబంధనలు :

1. సమకాలీనం, చారిత్రకం, సైన్స్ ఫిక్షన్ ఇతివృత్తంతో కూడిన కథలను పంపవచ్చు. భారతీయ సామాజిక జీవనమే నేపథ్యంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఆంగ్ల పదాలను పరిహరించండి.
2. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఎనిమిది కథలకు రూ.1,000 చొప్పున ప్రోత్సాహక బహుమతి, సాధారణ ప్రచురణకు స్వీకరించిన ప్రతి కథకు జాగృతి పారితోషికం ఉంటాయి.
3. కథ నిడివి 1500 పదాలకు మించరాదు. ఒక రచయిత 2 కథలకు మించి పంపరాదు.
4. కథ స్వంతమేనని, అనువాదం, అనుసరణ కాదని, బ్లాగుల్లోనూ, వెబ్ పత్రికల్లోనూ మరెక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదని; పరిశీలనలో లేదని విడిగా హామీపత్రం జతచేయాలి. హామీపత్రంలో రచయిత పేరు, చిరునామా, ఇ-మెయిల్ ఐడి, ఫోన్ నంబర్ తప్పక రాయండి. కథ రాసిన పుటలలో ఎక్కడా రచయిత పేరు గానీ, ఇతర వివరాలేవి ఉండరాదు.
5. కథలను తెలుగులో అను లేదా యూనికోడ్ ఫాంట్‌లో డిటిపి చేసి jagriticompetition@gmail.com కు మెయిల్ చేయాలి.
6. పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపాలనుకుంటే 'కథల పోటీ' జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, జాగృతి భవన్, కాచిగూడ, హైదరాబాద్-500027 కు పంపొచ్చు. జాగృతికి కథల్ని చేర్చే బాధ్యత రచయితలదే.
7. కథల ఎంపికలో ఉత్తర, ప్రత్యుత్తరాలకు తావులేదు. సంపాదకునిదే అంతిమ నిర్ణయం.
8. దీపావళి సంచిక నుంచి ఆరంభించి, వరుసగా ఈ కథలను ప్రచురిస్తాం.

**కథలు జాగృతికి చేరడానికి చివరి తేది : 31 ఆగస్ట్, 2024**

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 41

# G. PULLA REDDY
## DEGREE & P.G. COLLEGE

(Affiliated to Osmania University)

**MEHDIPATNAM,** HYDERABAD - 28

**Ph : 23513154**

**English Medium** **Estd 1994** **Co-Education**

**(A College Striving for Excellence in Quality Education)**

### COURSES OFFERED

**B.Sc** (M.S.Cs) (M.P.Cs) (M.E.Cs)

**B.B.A**

**B.Com** (Computers Applications) (General)

**M.Sc** (Mathematics) (Physics)

**WE HAVE :** ✦ Well Equipped Labs & Library ✦ Qualified & Experienced Faculty ✦ Well Furnished Classrooms ✦ Campus Placements

**For Details contact office between *10.00 A.M. & 5.00 P.M***

**PRINCIPAL**